


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

25-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 206, పేజీలు : 10+4 వెల : 6.50


ప్రతిపక్షాల నివాసాలపై సిబిఐ మెరుపు దాడులు

బీహార్ అసెంబ్లీ స్పీకర్ పదవికి రాజీనామా

5లో

తెలంగాణ పరిస్థితులపై

## కేంద్రానికి నివేదిక

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో తమిళిసై భేటీ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాతో తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలపై తమిళిసై కేంద్ర మంత్రి అమిత్‌షాకు వివరించారు. ఈ మేరకు ≫2

## షోకాజ్ నోటీసుకు సమాధానం ఇస్తా

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** బిజెపికి చెందిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ అధిష్టానం రాజాసింగ్‌ను సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో తన సస్పెన్షన్‌పై రాజాసింగ్ స్పందించారు. పార్టీ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు త్వరలోనే సమాధానం ఇవ్వనున్నట్లు తెలిపారు. నా వివరణతో పార్టీ సంతృప్తి చెందుతుందని భావిస్తున్నానన్నారు. పార్టీ నన్ను వదులుకోదనుకుంటున్నాను. రాష్ట్ర అధ్యక్షుడు బండి ≫2




## పత్తిపాక మోహన్‌కు కేంద్ర బాల సాహిత్య పురస్కారం

తెలంగాణ సాహితీ వేత్తకు అవార్డు రావడం హర్షణీయం: సిఎం కెసిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారం 2022 సంవత్సరానికిగాను డా.పత్తిపాక మోహన్ ఎంపికయ్యారు. గాంధీజీపై రాసిన బాలల తాత బాపూజీ బాల సాహిత్యానికి గాను ≫2



# పాతబస్తీలో... హైటెన్షన్

పలు ప్రాంతాల్లో ఉద్రిక్తత

రంగంలోకి దిగిన ఆర్ఎఎఫ్

రహదారులపై ఆంక్షలు.. రోడ్ల మూసివేత

**రాజాసింగ్ దిష్టిబొమ్మ దగ్ధం.. అతడి బెయిలుపై నాంపల్లి కోర్టులో సవాల్ చేసేందుకు పోలీసుల సిద్ధం**

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దరిమిలా రాజుకున్న అగ్గి కారణంగా పాతబస్తీలో వరుసగా రెండవ రోజు కూడా హై టెన్షన్ వాతావరణం నెలకొంది. బుధవారం పాతబస్తీలోని పలుచోట్ల ఒకవర్గం యువకులు నిరసనకు దిగడంతో పాటు ఎంఎల్ఎ రాజాసింగ్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా పాతబస్తీలోని సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్ర బలగాలైన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను రంగంలో దించి క వాతు చేయించారు. శుక్రవారం నాటి సామూహిక ప్రార్థనలను దృష్టిలో వుంచుకుని పాతబస్తీ అంతటా అదనపు బలగాలను మోహరించారు. మరోవైపు ఈ ≫2

శాంతిభద్రతలపై

# రాజీలేదు

అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు

సున్నితమైన అంశాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి

రాజాసింగ్ వ్యాఖ్యలు ముమ్మాటికీ అభ్యంతరకరమే

శాంతిభద్రతల పరిస్థితిపై సిఎం కెసిఆర్ సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** తెలంగాణలో శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా హైదరాబాద్‌లో శాంతిభద్రతలు, గత రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలపై సిఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష దాదాపు 5 గంటల పాటు సాగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర, మహేశ్ భగవత్, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ సమావేశమయ్యారు. నగరంలో నెలకొన్న పరిస్థితులను అధికారులు సిఎంకు వివరించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగాఉండాలని, ఎవరికీ ఎలాంటి ≫2



కరీంనగర్ నిరసన దీక్షలో బుధవారం మీడియాతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్‌లో అల్లర్లకు

# సిఎం కుట్ర

సిఎం డైరెక్షన్‌లోనే ప్రజాసంగ్రామ యాత్రకు బ్రేక్

27న బహిరంగ సభ జరుపుతాం

నిరసనదీక్షలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ డైరెక్షన్‌లో మరో రెండు రోజుల్లో హైదరాబాద్‌లో మత ఘర్షణలు లేవనెత్తడానికి కుట్ర జరుగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కుమార్ సంచలన వాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని ఆయన నివాసం వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టి మాట్లాడారు. లిక్కర్ స్కాంలో తన బిడ్డ పాత్రపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుండడంతో ఆచర్చను దారి మళ్లించేందుకు కెసిఆర్ కుట్రకు తెరదీశాడన్నారు. తన బిడ్డను కాపాడుకునేందుకే బిజెపి ప్రజా సంగ్రామ యాత్రపై దాడులు చేయించి అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఎన్ని దాడులు చేసినా.. రాళ్లు, రాడ్లు విసిరినా ప్రజాసంగ్రామ యాత్ర ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కల్వకుంట్ల కుటుంబ పాలనను బొంద పెట్టే వరకు పాదయాత్ర కొనసాగించి తీరుతామని ≫2

# పెట్రో భారం తగ్గించండి

కేంద్రాన్ని డిమాండ్ చేసిన మంత్రి కెటిఆర్

ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలి..



**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తమ అసమర్థ విధానాలు, పరిపాలనతో దేశ ప్రజలను దోపిడి చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా పెట్రో పన్ను భారం నుంచి భారతదేశం ప్రలజకు కాస్తాయినా విముక్తి కలిగించాలని తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారకరామారావు డిమాండ్ చేవారు. ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరలు వంద డాలర్ల కంటే దిగువకు భారీగా తగ్గుతున్నా ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఆ మేరకు పెట్రోనభారాన్ని ప్రజలపై తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మోడి నాయకత్వంలోని కేంద్రం, పెట్రో దరలు పెరుగుదలకు అంతర్జాతీయ ముడి చమురు ధరలు కారణమంటూ చేస్తున్న వాదనలతో డొల్లతనం ఇప్పుడు మరోసారి బయటపడుతుందన్నారు. మోడి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బ్యారెల్ ముడి చమురు ధర భారీగా తగ్గుతూనే వచ్చిందని, కానీ ఘనమైన మోడి పాలనలో, దేశంలో పెట్రోన రేట్లు మాత్రం పెరుగుతూ పోతున్నాయన్నారు. రేట్లు పెంచి ప్రతిసారి అంతర్జాతీయ ముడి చమురు ధరలను బూచిగా చూపడం అలవాటు మారిందన్నారు. అంతర్జాతీయంగా బ్యారెల్ ముడి చమురు ధర తగ్గితే ఆ ప్రయోజనం ఎక్కడ దేశ ప్రజలకు ఇవ్వాల్సి వస్తుందో ఏమో అన్న కుటిల ఆలోచలతో మోడి ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను, సెస్సులను భారీగా పెంచుతుందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు పెంచడమే తప్ప తగ్గించడం తెలియదన్నట్లుగా పెట్రో ధరలను మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పదుల సార్లు పెంచిందన్నారు. కార్పోరేట్ల పాదసేవ చేస్తూ జాతి సంపదను అప్పనంగా వారికి కట్టబెడుతూ దేశంలోని ఒక్కో వ్యవస్థను కబళిస్తూ మోడి సర్కారు జనాలను పీక్కుతింటుందన్నారు. ఇప్పటి వరకు పెట్రోన పన్నులు, సెస్సుల రూపంలో 26లక్షల కోట్ల రూపాయలను జనం జేబుల నుంచి దౌర్జన్యం దోచుకుందన్నారు. మరోవైపు బ్యాంకుల నుంచి కార్పోరేట్ బడాబాబులు తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు ఈ మొత్తాన్ని ఉపయోగిస్తుందన్నారు. మోడి ప్రేమ కార్పోరేట్ కంపెనీలపైననే కానీ కాయకష్టం చేసుకునే దిగ్దువ మద్యతరగతి వారిపై కాదన్నారు. 2014ఓ మోడి సర్కార్ ఏర్పాటు అయినప్పుడు బ్యారెల్ ముడిచమురు ధర 110 డాలర్లుగా ఉండేదని, 2015 జనవరి నాటికి 50 డాలర్లకు, 2016 జనవరి అయితే 27 డాలర్లకు పడిపోయిందన్నారు. 2020లో కరోనా లాక్‌డౌన్ అప్పుడు బ్యారెల్ ధర ఏకంగా 11 డాలర్లకు సైతం పడిపోయిందన్నారు. తొలి మూడేళ్ల 2014 మే నుంచి 2017 సెప్టెంబరు మద్యనే పెట్రోల్ ఎక్సైజ్ డ్యూటీ 54శాతం పెరిగితే, డీజిల్ మీద 154 శాతం పెరిగిందన్నారు.

పెట్రో రేట్లు పెరిగితే ఆటోమెటిక్‌గా రవాణా కర్చులు కూడా పెరుగుతున్నాయన్నారు. అడ్డూ అదుపు లేకుండా మోడి సర్కార్ పెంచిన పెట్రో రేట్లతో నిత్యావసరాల ధరలు పెరిగి దేశ చరిత్రలోనే అత్యధికంగా ద్రోవ్యల్భణం నమోదు అవుతుందన్నారు. పేదోడు దేన్ని కొనలేపోతున్నాడన్నారు. మద్యతరగతి బడ్జెట్ తలకిందులైందన్నారు. పేద మద్యతరగతి వర్గాల పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయాయని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## 'సంగ్రామ యాత్ర' సాగేనా?

బండి సంజయ్‌పై కేసుల వివరాలివ్వాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు.. హనుమకొండ సభకు నడ్డా రాక?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు24:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ ప్రజాసంగ్రామ యాత్రపై సస్పెన్స్ కొనసాగుతుంది. హైకోర్టు నిర్ణయంపై పాదయాత్ర భవితవ్యం ఆధారపడి ఉంది. సంజయ్ అరెస్ట్‌తో రెండు రోజులుగా నిలిచిపోయిన పాదయాత్ర మూడో రోజు సాగే పరిస్థితులు కనిపించడం లేదు. బిజెపి శ్రేణులు మాత్రం పాదయాత్ర ముగింపు సభ 27న హన్మకొండలో నిర్వహిస్తామని చెబుతున్నా అందుకు అనుకూలతకు సంబంధించి స్పష్టత రావడం లేదు. జనగామ జిల్లాలో జరిగిన పరిణామాల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర ≫2

కవిత పరువుకు నష్టం కలిగే

## వ్యాఖ్యలు చేయొద్దు

పర్వేశ్‌వర్మ, మజుందర్‌కు సిటీ సివిల్ కోర్టు నోటీసులు

ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు24:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఊరట లభించింది. లిక్కర్ స్కాంతో ఎమ్మెల్సీ కవితకు సంబంధం ఉన్నట్లు బిజెపి ఎంపీ పర్వేశవర్మ ఆరోపించిన నేపథ్యంలో ఆమె మంగళవారంనాడు సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. బుధవారంనాడు ఆమె పిటీషన్‌పై కోర్టు విచారణ జరపగా, కవిత తరఫు న్యాయవాది వాదనలు వినపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ విషయంలో ≫2



## విశ్వాస పరీక్షలో నెగ్గిన నితీష్

బిజెపి సభ్యులు వాకౌట్

**పాట్నా, ఆగస్టు24:** బీహార్‌లో బుధవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన సత్తా చాటారు. అయితే ఈ సమావేశం నుండి బిజెపి సభ్యులు వాకౌట్ చేశారు. అసెంబ్లీ మొత్తం సభ్యులు 243 మంది ఉండగా, 165 మంది నితీష్‌కుమార్‌వైపు ఉన్నారు. మరోవైపు జనతాదళ్ అధ్యక్షుడు, బీహార్ సిఎం నితీష్‌కుమార్ బిజెపిని కాదనుకున్నందుకు నిరసనగా ఆ పార్టీ శాసన సభ్యులు అసెంబ్లీ నుండి వాకౌట్ చేశారు. అంతేగాక అవిశ్వాస తీర్మానం ప్రారంభానికి ముందుగానే అసెంబ్లీ స్పీకర్ బిజెపికి చెందిన విజయ్ కుమార్ సిన్హా స్పీకర్ పదవికి రాజీనామా చేశారు. కొన్ని వారాల క్రితమే బిజెపి జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్‌డిఎ నుండి వైదొలగిన నితీష్ కుమార్ లాలూప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ ఆర్జెడీతో చేతులు కలిపి తిరిగి మహాఘట్ బంధన్‌తో అధికారంలోకి ≫2



**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.27 కోట్లు

మరణాలు-64.77 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 10,649

మరణాలు - 36

రాష్ట్రంలో కొత్తగా

**338 కేసులు**

మృతులు జీరో

2లో



## కాంగ్రెస్ బలోపేతంపై చర్చించాం

విభేదాలు వద్దు.. అందరూ కలిసి పనిచేయాలని ప్రియాంకగాంధీ సూచించారు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై అధిష్టానం దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు ఈ సారి ప్రియాంక గాంధీ రంగంలోకి దిగారు. ఇటీవల కాలంలో రాష్ట్ర నేతలతో ఆమె వరుస భేటీలు అవుతున్నారు. రాష్ట్రంలో పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నారు. నేతలను పిలిచి అన్ని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గత రెండు రోజుల క్రితం ప్రియాంకగాంధీతో రాష్ట్ర నేతల భేటి అయ్యారు. బుధవారం రాష్ట్ర ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో భేటి అయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 40 నిమిషాల పాటు పలు అంశాలను చర్చించినట్లు తెలిసింది. అనంతరం బయటకువచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేవలం రెండు మూడు అంశాలను మాత్రమే మాట్లాడి, ఈ భేటిలో ఏం జరిగిందనే అంశాలను చెప్పబోననంటూ వెళ్లిపోయారు. ప్రియాంకగాంధీతో 40 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించినట్లు, ఈ భేటి ఫల ప్రదంగా జరిగిందన్నారు. ఏం జరిగిందన్న విషయాలు అడగవద్దు, తాను చెప్పనన్నారు. ప్రియాంకగాంధీ విదేశాలకు వెళ్తున్నారని, వెళ్లి వచ్చిన తరువాత రాబోయే ఎన్నికలపై రూపొందించే యాక్షన్ ప్లాన్‌పై చర్చిద్దామని చెప్పినట్లు తెలిపారు. పార్టీలో ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తన దగ్గరకు వచ్చి చెప్పాలని ప్రియాంక సూచించినట్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పాల్గొనే అంశంతో పాటు తెలంగాణాకు సంబంధించి ఏ ఇతర అంశాలపై స్పందించేందుకు నిరాకరించారు. ≫2



బుధవారం ఫరీదాబాద్‌లో అమృత హాస్పిటల్‌ను ప్రారంభించిన సందర్భంగా మాతా అమృతానందమయిపై పూల వర్షం కురిపిస్తున్న ప్రధాని మోడీ

# శాంతిభద్రతలపై రాజీలేదు

సమస్యలు రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ఆదేశించినట్లు తెలిసింది. సున్నితమైన అంశాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేసినట్లు సమాచారం. సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకెళ్లాలని అధికారులను సిఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. మహమ్మద్ ప్రవక్తపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ముమ్మాటికీ అభ్యంతకరమైనవేనని సిఎం కెసిఆర్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రభుత్వం సహించే సమస్యేలేదని వెల్లడించినట్లు సమాచారం. రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దరిమిలా ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల కేసులు నమోదయ్యాయని అధికారులు సిఎంకు వివరించినట్లు సమాచారం. ఈ విషయంలో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సిఎం సూచించినట్లు సమాచారం. ప్రజలు వారి సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జీవించే హక్కు వుందని, వీటిని హరించే అధికారం ఎవరికీ లేదని, ప్రజల హక్కులను తమ సర్కారు ఎల్లవేళలా కాపాడుతుందని సిఎం స్పష్టం చేసినట్లు సమాచారం. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేవారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, ఈ విషయంలో రాజాసింగ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయడం జరిగిందని హోమ్‌మంత్రి మహమూద్ అలీ సిఎంకు వివరించారు. తెలంగాణలో అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ప్రశాంతంగా వున్న తరుణంలో ఎవరు అలజడి సృష్టించేందుకు యత్నించినా కఠినంగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు సమాచారం. ఈ సమయంలో ప్రజలు సంయమనంతో వుండాలని, ఎక్కడా చట్టాన్ని చేతులోకి తీసుకోవద్దని సిఎం కెసిఆర్ పిలుపునిచ్చనట్లు సమాచారం.

**మతపరమైన రాజకీయాలకు స్వస్తి పలకాలి: వినోద్‌కుమార్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై, టిఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ తోసిపుచ్చారు. మతపరమైన విభజన రాజకీయాలకు బిజెపి రాష్ట్ర నాయకులు స్వస్తి పలకాలని సూచించారు. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ మతపరమైన వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. బిజెపి కేంద్ర అధిష్ఠానం సూచనల ప్రకారమే రాష్ట్ర బిజెపి నాయకులు మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ దేశ ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రవర్తిస్తున్నారని స్పష్టమవుతోందన్నారు. మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ప్రజాస్వామ్యంలో మత విద్వేషాలకు తావు ఉండొద్దని, హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. సిఎం కెసిఆర్‌పై బిజెపి నాయకులు అవినీతి ఆరోపణలు చేయడం కొత్తేమీ కాదని, బిజెపి నాయకుల తీరు అక్షేపనీయమన్నారు. మతపరంగా విభజన రాజకీయాలను బిజెపి నాయకులు మానుకోవాలని వినోద్ హెచ్చరించారు.

## షోకాజ్ నోటీసుకు సమాధానం ఇస్తా

సంజయ్‌పై పూర్తి నమ్మకం ఉందన్నారు. నేను చేసిన వీడియోలో ఏ మతాన్ని కించపరలేదన్నారు. కోర్టు పరిమితుల దృష్ట్యా ఎక్కువ మాట్లాడలేను అన్నారు. మిగితా పోలీసు స్టేషన్‌లలో నమోదైన కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటానన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 338 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,32, 933పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడి చిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందిన ట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివ రకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వర కు చేరింది. ఒక్క రోజులో 24,113మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,72,52,392మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,26,269మంది కోలుకోగా (99.18 శాతం) బుధవారం 507మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2553కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 135కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# బాల సాహిత్య పురస్కారం

ఆయనను ఈ అవార్డు వరించింది. కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారం 2022కు డాక్టర్ పత్తిపాక మోహన్ ఎంపిక కావ డం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన రాసిన బాలల తాత బాపూజీ గేయ కథకు ఈ పురస్కారం దక్కడం గొప్ప విషయమని అన్నారు. గాంధీజీపై రాసిన బాల సాహిత్యానికి గాను తెలంగాణ సాహితీవేత్తకు ఈ అవార్డు దక్కడం, స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భానికి మరింత శోభనిచ్చిందన్నారు. దివంగత సి.నారాయణరెడ్డి శిష్యుడైన సిరిసిల్ల చేనేత కుటుంబానికి చెందిన పత్తిపాక మోహన్ సాహిత్య రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ సాహితీ రంగానికి మరిం వన్నె తేవాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో అల్లర్లకు సిఎం కుట్ర

పునరుద్ధాటించారు. అందులో భాగంగా హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో ఈ నెల 27న జరిగే మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రకు భారీ ఎత్తున తరలివచ్చి సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ సర్కార్ అక్రమ అరెస్టులు, అరాచక దాడులు, నిరంకుశ నిర్బంధాలపై నిరసన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ ఎంపి సోయం బాపూరావు మాట్లాడుతూ లిక్కర్ స్కామ్‌పై ఇప్పటివరకు కెసిఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోయినా.. కోర్టు ద్వారా పర్మిషన్ తీసుకుని ప్రజా సంగ్రామ యాత్ర జరిపి తీరుతామని స్పష్టం చేశారు. తెలంగానలో అన్ని వర్గాలను మోసం చేసిన చరిత్ర సీఎం కెసిఆర్‌దేనని విమర్శించారు. గంజాయి కేసు పెడతామని బెదిరిస్తేనే బాసర ట్రిబుల్ ఐటి విద్యార్థి సురేష్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఈ దీక్షలో పాదయాత్ర ప్రముఖ్ డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, సీనియర్ నేత దాసోజు ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు జె.సంగప్ప, రాణి రుద్రమదేవి, దరువు ఎల్లన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# 'సంగ్రామ యాత్ర' సాగేనా?

అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామయాత్రను నిలిపేయాలని పోలీసులు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు వర్ధన్నపేట ఏసీపీ నోటీసులు కూడా జారీ చేశారు. ఈ విషయంపై పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బిజెపి హైకోర్టులో లంచ్‌మోషన్ పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. బండి సంజయ్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయని... పాదయాత్ర కొనసాగిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల వాదనలు విన్న న్యాయస్థానం బండి సంజయ్‌పై ఉన్న కేసుల వివరాలు సమర్పించాలని ఆదేశిస్తూ కేసు విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. షరతుతో కూడిన అనుమతి లభిస్తుందని కమలనాథులు భావిస్తుండగా పోలీసులు మాత్రం పాదయాత్ర జరిగితే ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడి శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని కోర్టుకు విన్నవించే అవకాశాలు ఉన్నాయి. పాదయాత్ర నిలిచిపోయినా 27న భారీ బహిరంగసభ హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్ కాలేజీ మైదానంలో నిర్వహించాలని బిజెపి భావిస్తోంది. బండి సంజయ్ మాత్రం పార్టీ శ్రేణులతో సమావేశమై సభ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. 27న జరిగే బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతుండటంతో వారి సమక్షంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావుతో పాటు హుస్నాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బిజెపిలో చేరనున్నారు.

## కవిత పరువుకు నష్టం కలిగే వ్యాఖ్యలు చేయొద్దు

ఎమ్మెల్సీ కవితపై నిరాధార ఆరోపణలు చేశారని, ప్రజా జీవితంలో ఉన్న ఆమె పరువుకు భంగం కలిగించేలా నిరాధార ఆరోపణలతో ప్రకటనలు చేశారని న్యాయవాది పేర్కొన్నారు. ఆరోపణలు చేసిన వ్యక్తులు జాతీయ పార్టీ సభ్యులు కావడంతోనే మీడియాలో కథనాలు వచ్చాయని కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌లో కవిత ద్వారా రూ.4.5 కోట్లు మనీష్ సిసోడియాకు ఇచ్చినట్లు ఆరోపణలు చేశారని, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు నిరాధార ఆరోపణలు చేశారని వివరించారు. పలు మీడియాలో వచ్చిన వరుస కథనాలను కోర్టుకు సమర్పించారు. ప్రతివాదులు ఆమెకు బేషరతుగా క్షమాపణలు చెప్పేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోర్టును కోరారు. వాదనలు విన్న అనంతరం కోర్టు... లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితపై ఎవరు వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సభలు, సామాజిక మాధ్యమాల్లో, మీడియా ముందు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని పేర్కొంది. ఈ కేసులో కవితపై ఆరోపణలు చేసిన బిజెపి ఎంపీ పర్వేశవర్మ, మాజీ ఎమ్మెల్యే మజుందర్ సిర్సాలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణను సెప్టెంబర్ 13కు వాయిదా వేసింది.



ట్రాన్స్ జెండర్లకు సంపూర్ణ ఆరోగ్య ప్యాకేజీని బుధవారం ప్రారంభించిన కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ తదితరులు

# కాంగ్రెస్ బలోపేతంపై చర్చించాం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా ముందుకువెళ్లాలనే దానిపై సైతం చర్చించామన్నారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతపై పలు సలహాలు ఇచ్చినట్లు కోమటిరెడ్డి తెలిపారు.

కాగా ప్రియాంకగాంధీతో సమావేశం అయిన తరువాత కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎలా వ్యవహరిస్తారన్నది ప్రస్తుతం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఆయన మెత్తబడతారా? కాంగ్రెస్‌ను మళ్లీ ఇబ్బందులకు గురిచేస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ప్రియాంకగాంధీతో ఏం చర్చించారన్న విషయాలు బయటకు రాలేదు. విషయాలు బయటకు వస్తే తప్ప వాస్తవ పరిస్థితులు తెలుస్తాయని నేతలు అంటున్నారు. అయితే ప్రియాంక గాంధీ ఏమైనా స్పష్టమైన హామి ఇచ్చిందా అన్న వివరాలు తెలియాల్సి ఉంది. కాగా రాష్ట్ర వ్యవహారాల బాధ్యతలు ప్రియాంకగాంధీ చూసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రనేతలతో మమేకమవుతున్నారు. ఇప్పటికే నేతలతో పలు సార్లు సమావేశం అయ్యారు.

# తెలంగాణ పరిస్థితులపై కేంద్రానికి నివేదిక

తెలంగాణలో ఏర్పడిన పరిస్థితులపై కేంద్ర మంత్రికి తమిళిసై నివేదిక కూడా ఇచ్చారని సమాచారం. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వరంగల్ జిల్లాలో పాదయాత్ర శిబిరం వద్ద బస చేసిన చోటే దీక్షకు ప్రయత్నిస్తే పోలీసులు అరెస్ట్ చేశారు. వరంగల్ నుంచి కరీంనగర్ జిల్లాలోని తన ఇంటి వద్ద బండి సంజయ్‌ను పోలీసులు వదిలివెళ్లారు. బండి సంజయ్ పాదయాత్రను నిలిపివేయాలని కూడా వర్ధన్నపేట పోలీసులు బండి సంజయ్‌కు నోటీసులు అందించారు. ఈ విషయమై గవర్నర్ తమిళిసైతో బిజెపి నేతలు మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. పాదయాత్ర నుంచి బండి సంజయ్‌ను అరెస్ట్ చేసిన అంశాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం ఉదయమే తమిళిసై ఢిల్లీకి వెళ్లారు. ఇదే రోజు సాయంత్రం ఆమె అమిత్‌షాతో భేటీ అయ్యారు. మరోవైపు రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యాలతో కూడిన వీడియోను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో హైదరాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. శాంతి భద్రతలను నెలకొల్పేందుకు పోలీస్ యంత్రాంగం ఎలా పనిచేస్తుందనే విషయమై కూడా అమిత్‌షా ఆరా తీసినట్లు సమాచారం. రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందా? అనే విషయాలపై కూడా కేంద్ర మంత్రి ఆరా తీసినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

**25-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, వర్ష ఋతువు

త్రయోదశి ఉ.9-24; పుష్యమి సా.4-21

వర్జ్యం లేదు

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**వృషభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనులు వాయిదా.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంయమనం పాటించడం మంచిది.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కన్య:** వ్యాపారులకు మొండి బకాయిలు వసూలు. మిత్రులను కలుసుకుంటారు.

**తుల:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు పోటీ ఉంటుంది. ఉద్యోగంలో బాధ్యతలధికం.

**ధనుస్సు:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వాహన ప్రాప్తి.

**మకరం:** వివాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. స్థిరాస్తి కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు పూర్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నెగ్గిన నితీష్

వచ్చారు. విశ్వాసపరీక్షలో కుమార్‌కు 160 ఓట్లు లభించాయి. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత విశ్వాసపరీక్షలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంది. విశ్వాసపరీక్ష అనంతరం డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ మాట్లాడుతూ మా భాగస్వామ్యం ఒక చరిత్రాత్మక సంఘటన అని అన్నారు. ఇకపై ఎప్పటికీ ముగింపు ఉండదని, ఇన్నింగ్స్ చరిత్రకెక్కుతుందని అన్నారు. సుదీర్ఘకాలం మా భాగస్వామ్యం కొనసాగుతుందని, ఎవ్వరూ బైటకు వెళ్లబోరని తేజస్వి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా బిజెపి తారాకిశోర్‌ప్రసాద్‌మాట్లాడుతూ నితీష్‌కుమార్ రాజకీయ ప్రతిష్టను కోల్పోయారని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ రాజీనామా చేయడంతో డిప్యూటి స్పీకర్ మహేశ్వరి హాజారి విశ్వాసపరీక్ష ప్రక్రియను నిర్వహించారు. విశ్వాసపరీక్షకు కొన్ని గంటలముందే ఆర్‌జెడి నేతల ఇళ్లు ఆఫీసులు, ఇతర కీలకప్రాంతాలపై సిబిఐ దాడులునిర్వహించింది. ఉద్యోగానికి భూమి అన్న కుంభకోణం తెరపైకి తెచ్చిన ఉదంతంలో లాలూ యాదవ్ హయాంలో ఈ భారీ కుంభకోణంపై సునీల్‌సింగ్, సుభోధ్ రాయ్, డా.ఫైజ్ అహ్మద్, అష్ఫాక్ కరీమ్‌ల ఇళ్లపై సోదాలుజరిగాయి. ఈ సంఘటనపైనే తేజస్వి అసెంబ్లీలో బిజెపికి గట్టి కౌంటర్ ఇచ్చారు. దేశంలో ఉన్న స్థిరాస్తులన్నీ తేజస్వియాదవ్‌కు చెందినవిగానే భావిస్తున్నారా అని ప్రశ్నించారు. రైల్వేలను లాభదాయక స్థితికి తెచ్చిన మంత్రి ఇపుడు కేసులు ఎదుర్కొంటున్నారని, ఇపుడు ఎవరైతే రైల్వేలను అమ్మేస్తున్నారో వారికి ఏమీ కాదని అన్నారు.

# హై టెన్షన్

పరిణామాల నేపథ్యంలో పాతబస్తీలో రహదారులపై ఆంక్షలు విధించారు. పలుచోట్ల రహదారులను మూసివేసి, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇంకోవైపు రాజాసింగ్‌కు లభించిన బెయిలుపై నాంపల్లి కోర్టులో సవాల్ చేసేందుకు పోలీసులు నిర్ణయించారు. దీనిపై గురువారం నాడు పిటిషన్ దాఖలయ్యే వీలుంది. మహమ్మద్ ప్రవక్తపై ఎంఎల్ఎ రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యల దరిమిలా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చల్లార్చే పనిలో పో లీసులు నిమగ్నమయ్యారు. సోమవారం రాత్రి రాజాసింగ్ యూ ట్యూబ్‌లో చేసిన వ్యాఖ్యలు వెనువెంటనే ప్రసారం అవడం తెలిసిందే. దీని తరువాత పాతబస్తీలో ఒక్క సారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం విదితమే. మజ్లిస్ శ్రేణులు రోడ్లపై వచ్చి ధర్నాలకు దిగడంతో రాజాసింగ్‌పై మంగళవారం నగరంలోని పలు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేయడం, వెనువెంటనే ఆయనను అరెస్టు చేసిన పోలీసులు మంగళవారం సాయంత్రం నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచారు. రాజాసింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు కోరగా, దీనిపై డిఫెన్స్ న్యాయవాదులు విబేధించారు. రాజాసింగ్ ఎంఎల్ఎ అనే విషయాన్ని పోలీసులు మరచిపోయి ఆయనకు కనీసం సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు కూడా ఇవ్వలేదని, ఆయన ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకున్నా చేసినట్లుగా పోలీసులు చెబుతుండడం సరికాదని డిఫె న్స్ న్యాయవాదులు వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి రాజాసింగ్‌కు వెంటనే బెయిలు మంజూరు చేయడంతో ఆయన కోర్టు నుంచి నేరుగా మంగల్ హాట్‌లోని తన ఇంటికి వెళ్లిపోయారు. కాగా రాజాసింగ్‌కు బెయిలు రావడంపై మజ్లిస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయి. పాతబస్తీలో మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం ఆ పార్టీ నాయకులు మరోసారి ఆందోళనకు దిగడం, నిరసనలు చేబట్టడం, పలుచోట్ల రాజాసింగ్ దిష్టి బొమ్మలను దహనం చేయడం చేశారు. ఇదే సమయంలో పాతబస్తీతో పాటు పశ్చిమ మండల పరిధిలోని మరికొన్నిచోట్ల దుకాణాలు, వ్యాపార సంస్థలు వరుసగా రెండవ రోజు కూడా మూతపడగా ఆ ప్రాంతంలో బంద్ వాతా వరణం నెలకొంది. ఆందోళనకారులను మజ్లిస్ పార్టీ ఎంఎల్ఎలతో పాటు పోలీసు అధికారులు సముదాయించి వారు ఎక్కడా రెచ్చిపోకుండా వుండేలా చూడడంలో కృత కృత్యులయ్యారు. ఈ ఘటనల నేపథ్యంలో నగరంలోని పాతబస్తీతో పాటు పశ్చిమ మండలంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలలో ఆర్ఎఫ్ బలగాలను రంగంలో ది ంచారు. శుక్రవారం నాటి సామూహిక ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసేలా మత పెద్దలను పోలీసులు ఒప్పిస్తున్నారు. పోలీసుల వినతికి మత పెద్దలు సా నుకూలంగా స్పందించి గొడవలకు తావులేకుండా సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

**రాజాసింగ్ బెయిలుపై నాంపల్లి కోర్టులో సవాల్ చేయనున్న పోలీసులు**

మహమ్మద్ ప్రవక్తపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్ఎ రాజాసింగ్‌కు నాంపల్లి క్రిమినల్ కోర్టు బెయిలు ఇవ్వడంపై పోలీసులు నాంపల్లి కోర్టులోనే సవాల్ చేసేందుకు నిర్ణయించారు. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతకరంగా వున్నా ఆయనకు కోర్టు బెయిలు ఇవ్వడాన్ని పోలీసులు జీర్ణించుకోలే కపోతున్నారు. రాజాసింగ్‌ను జైలుకు పంపాలని తాము కోరినా సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు ఇవ్వలేదన్న కారణంతో బెయిలు ఇవ్వడంపై పోలీసులు నాంపల్లి కోర్టులో సవాల్ చేసేందుకు నిర్ణయించారు. దీనిపై గురువారం నాడు పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసే వీలుంది.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:24/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 427368
2nd Prize Rs.7000/- 42812
3rd Prize Rs.3500/-
36421 49762 51548 67435 72333
83171 84134 84475 97498 99744
4th Prize Rs.200/-
0839 1256 2636 3236 4112 4919 5136
5335 6661 7687
5th Prize Rs.100/-
0366 0633 1836 2042 2159 4257 6081
7352 7524 8878
6th Prize Rs.50/-
0032 1489 2861 4145 6196 7350 8969
0116 1567 2879 4159 6234 7400 8998
0165 1620 2892 4672 6308 7601 9099
0226 1651 3173 4787 6372 7643 9136
0303 1656 3384 4907 6453 7758 9203
0470 1684 3456 4910 6473 7845 9327
0481 1746 3540 4982 6547 7861 9411
0489 1943 3549 5371 6679 8252 9441
0537 2092 3557 5459 6696 8256 9583
0573 2122 3724 5480 6865 8287 9770
1028 2264 3749 5529 6989 8417
1244 2360 4011 5669 7026 8730
1321 2421 4042 5811 7144 8832
1371 2463 4056 5853 7276 8897
1478 2538 4115 6060 7286 8929

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 125652
2nd Prize Rs.7000/- 05229
3rd Prize Rs.3500/-
04251 16562 17437 49934 51672
63462 66383 75863 81289 90931
4th Prize Rs.200/-
0763 1812 2241 3553 5991 6329 7095
7589 7699 8472
5th Prize Rs.100/-
2920 5239 5418 6203 6961 7347 7376
7927 8294 9261
6th Prize Rs.50/-
0005 1217 3005 4720 6325 7268 8813
0103 1425 3020 4859 6381 7457 8815
0183 1476 3050 4868 6389 7595 8919
0230 1533 3079 5028 6391 7640 9148
0346 1624 3098 5224 6404 7825 9164
0622 1778 3137 5255 6453 7860 9312
0729 1875 3262 5290 6772 7887 9323
0802 2049 3568 5341 6779 7912 9353
0845 2088 3635 5471 6783 7961 9377
0881 2212 3767 5731 6857 8065 9468
1037 2245 3789 5792 6924 8203
1133 2270 3991 5820 6987 8287
1170 2524 4194 5829 7056 8621
1174 2559 4509 5933 7089 8654
1209 2566 4676 6227 7217 8664

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:24/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 539687
2nd Prize Rs.7000/- 18064
3rd Prize Rs.3500/-
09668 14343 15507 15997 31005
31667 38075 42671 49457 99197
4th Prize Rs.200/-
0624 0918 3641 4880 4968 5859 6021
7766 8056 8267
5th Prize Rs.100/-
2029 2924 4018 4341 4470 4822 5995
6285 6581 7752
6th Prize Rs.50/-
0228 1212 3091 4178 5771 7547 9109
0229 1561 3154 4490 5797 7678 9140
0235 1683 3194 4554 5914 7698 9440
0367 1805 3286 4619 6352 7704 9454
0469 1947 3357 4663 6418 7822 9503
0513 1970 3375 4800 6445 7845 9623
0523 1971 3518 4841 6607 8154 9675
0651 1976 3617 5024 6658 8236 9828
0692 2060 3622 5062 6729 8491 9842
0695 2287 3636 5082 6883 8917 9982
0882 2292 3659 5253 7144 9036
0890 2311 3671 5336 7176 9055
0962 2404 3912 5441 7247 9066
1034 2754 3955 5510 7282 9087
1140 3064 4036 5561 7474 9096

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 386724
2nd Prize Rs.7000/- 44896
3rd Prize Rs.3500/-
21660 23830 41976 43968 57863
61174 68979 77684 89410 94680
4th Prize Rs.200/-
0183 0324 1255 3545 3586 3898 5563
6257 6933 8255
5th Prize Rs.100/-
0642 1150 1439 1973 3331 5490 6606
7131 8198 8964
6th Prize Rs.50/-
0076 1464 2921 4284 6110 7669 8941
0087 1488 3059 4324 6138 7835 9050
0099 1633 3103 4429 6209 7853 9084
0475 1637 3134 4722 6380 7882 9090
0587 1750 3175 4861 6647 8001 9097
0745 2002 3215 5279 6687 8165 9126
0762 2010 3337 5433 6726 8221 9272
0785 2443 3367 5543 6813 8312 9411
0856 2475 3410 5666 6855 8315 9921
0903 2673 3469 5726 6868 8342 9952
1073 2767 3519 5773 6893 8521
1105 2831 3562 5956 6901 8647
1204 2856 3576 5962 7086 8727
1261 2869 3619 5983 7154 8848
1281 2903 4125 5989 7234 8890

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:24/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 621486
2nd Prize Rs.7000/- 87355
3rd Prize Rs.3500/-
12966 19623 40288 55431 64173
83174 86424 88585 92520 99389
4th Prize Rs.200/-
0024 1806 2080 2088 2202 2879 4648
5281 7719 8885
5th Prize Rs.100/-
1964 1968 2371 2476 3135 4858 6883
8264 8384 8653
6th Prize Rs.50/-
0175 1850 3645 4951 5722 7680 8945
0536 1919 3772 5038 5742 7722 9035
0699 1960 3878 5192 5804 7847 9069
0921 2186 3965 5207 5831 7894 9211
0994 2610 4204 5215 5862 8091 9347
1019 2614 4231 5288 6200 8117 9371
1174 2770 4261 5298 6648 8168 9439
1323 2980 4349 5442 6669 8201 9445
1327 2997 4354 5465 6874 8273 9545
1333 3011 4442 5470 6887 8327 9588
1365 3083 4508 5483 6907 8414
1432 3368 4534 5499 7014 8473
1671 3467 4599 5506 7077 8613
1755 3631 4661 5609 7161 8685
1772 3635 4845 5615 7332 8844

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 445973
2nd Prize Rs.7000/- 17518
3rd Prize Rs.3500/-
12190 17046 24828 33305 34373
44928 65275 86043 86853 87356
4th Prize Rs.200/-
2540 3193 6495 7440 7671 8478 8503
9022 9406 9565
5th Prize Rs.100/-
1748 2652 3499 5981 8739 9056 9106
9291 9490 9714
6th Prize Rs.50/-
0055 1675 2768 4645 6268 7926 9284
0058 1739 2953 4863 6476 7996 9285
0113 1781 2955 5122 6479 8015 9358
0244 1803 2980 5180 6691 8122 9424
0277 1836 3269 5238 6711 8274 9454
0373 2200 3276 5243 6735 8290 9475
0703 2261 3352 5364 7014 8348 9709
0897 2272 3418 5386 7192 8356 9864
0922 2365 3434 5397 7390 8420 9899
1063 2374 3650 5606 7394 8458 9980
1164 2514 3891 5780 7486 8765
1188 2605 4545 5820 7539 8772
1426 2616 4548 5906 7583 8800
1632 2624 4549 6080 7663 8874
1673 2722 4616 6222 7889 8940

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:24/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 153190
2nd Prize Rs.7000/- 92524
3rd Prize Rs.3500/-
15951 25044 44682 49103 53908
55158 60808 71444 78603 80032
4th Prize Rs.200/-
0683 2860 3521 4268 4655 5337 7676
8502 8608 9366
5th Prize Rs.100/-
0432 0963 0992 3818 3927 4275 4941
6033 8727 9045
6th Prize Rs.50/-
0020 1371 2753 4390 5644 7360 8580
0026 1738 2826 4453 5974 7383 8630
0047 1768 2877 4499 6030 7399 8666
0277 1769 2928 4814 6048 7438 8722
0452 1822 3491 4816 6074 7500 8829
0497 1924 3642 4906 6175 7532 8852
0541 1958 3714 4980 6299 7549 8895
0642 2026 3734 5016 6449 7561 9114
0677 2066 4074 5046 6723 7589 9273
0689 2082 4104 5157 6739 7746 9736
0746 2121 4146 5254 6947 7919
0968 2159 4155 5277 6948 8024
1166 2224 4243 5433 7000 8191
1233 2519 4270 5488 7097 8193
1364 2576 4297 5499 7145 8320

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 413374
2nd Prize Rs.7000/- 77522
3rd Prize Rs.3500/-
01133 13062 24336 26719 26892
27883 33087 37765 72573 91131
4th Prize Rs.200/-
0450 0495 1664 2003 3874 4733 7431
7874 8677 8699
5th Prize Rs.100/-
1616 1853 2286 3540 4339 4702 5004
6021 8415 8708
6th Prize Rs.50/-
0188 1935 2984 4346 5667 6855 8794
0322 1991 3012 4683 5905 7012 8981
0329 2197 3090 4711 5912 7019 9018
0347 2225 3262 4753 5957 7203 9085
0381 2226 3312 4974 5999 7214 9213
0420 2297 3340 5028 6056 7279 9216
0536 2451 3344 5044 6065 7492 9661
0734 2508 3385 5126 6107 7671 9813
0739 2603 3453 5153 6342 7923 9864
0992 2727 3697 5232 6536 8308 9873
1200 2743 3712 5281 6554 8421
1386 2762 3723 5302 6601 8506
1625 2822 3940 5491 6654 8539
1651 2893 3955 5584 6683 8604
1912 2936 4194 5662 6819 8789

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:24/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 647361
2nd Prize Rs.7000/- 33768
3rd Prize Rs.3500/-
01931 03873 43694 58353 59345
66613 66919 68226 76695 77399
4th Prize Rs.200/-
1046 2443 2940 4706 6096 6996 7149
7801 8203 8743
5th Prize Rs.100/-
1390 1783 2594 3550 3854 5705 5968
6700 7433 7839
6th Prize Rs.50/-
0074 1888 3425 4960 5738 7268 8848
0088 1940 3439 5005 5768 7294 8862
0124 2027 3462 5012 6000 7327 8889
0149 2154 3604 5097 6023 7513 9058
0796 2164 3752 5160 6035 7553 9073
1236 2299 4094 5163 6116 7560 9339
1293 2320 4157 5168 6315 7609 9465
1323 2357 4213 5386 6494 7695 9470
1396 2501 4468 5421 6514 7859 9577
1468 2544 4522 5450 6553 8122 9881
1548 2641 4634 5491 6736 8161
1607 3095 4739 5581 6832 8330
1635 3276 4784 5595 6881 8481
1638 3342 4789 5617 6937 8580
1808 3379 4855 5693 7153 8730

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 842294
2nd Prize Rs.7000/- 63993
3rd Prize Rs.3500/-
03377 14301 45578 51807 53390
57743 74432 79048 81973 91814
4th Prize Rs.200/-
0749 0934 1830 2602 3635 4550 6731
7272 9400 9615
5th Prize Rs.100/-
0918 2342 2680 3843 5025 6221 6661
8152 8631 9825
6th Prize Rs.50/-
0005 0992 2669 4115 5977 8103 9183
0180 1050 2732 4218 6115 8183 9233
0184 1068 2791 4376 6139 8251 9307
0253 1341 2798 4589 6577 8305 9419
0357 1671 2873 4702 6656 8366 9427
0402 1794 2953 4753 6962 8391 9517
0409 1798 3021 4757 7025 8463 9573
0503 1910 3029 5001 7197 8501 9686
0519 1995 3324 5159 7270 8925 9697
0521 2105 3403 5186 7309 9053 9741
0538 2323 3478 5270 7336 9060
0738 2477 4018 5440 7428 9091
0742 2542 4033 5541 7568 9153
0884 2583 4065 5550 7638 9168
0987 2608 4095 5666 7804 9180

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:24/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 241850
2nd Prize Rs.7000/- 85372
3rd Prize Rs.3500/-
17477 28359 28759 39161 41565
52845 63911 74449 85500 96175
4th Prize Rs.200/-
0986 1760 2115 3352 5912 6004 6445
8178 8669 8893
5th Prize Rs.100/-
0140 0357 2453 4416 6267 7040 7807
7869 8044 9870
6th Prize Rs.50/-
0018 1871 2941 4754 6398 7448 9287
0034 1896 3120 4757 6434 7701 9322
0105 2028 3215 4770 6463 7705 9564
0148 2051 3364 4979 6466 7900 9667
0272 2074 3436 5075 6476 7952 9690
0561 2277 3778 5097 6623 8048 9698
0597 2290 3874 5140 6667 8079 9734
0630 2321 3920 5204 6780 8674 9749
0675 2336 4015 5207 6854 8840 9851
0711 2540 4032 5545 7034 8903 9939
0824 2550 4131 5612 7086 8910
0841 2696 4213 5697 7094 9024
1078 2703 4415 6102 7330 9247
1153 2708 4578 6240 7402 9269
1295 2811 4657 6292 7413 9283

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 527757
2nd Prize Rs.7000/- 62366
3rd Prize Rs.3500/-
16179 27556 38357 49624 51473
62720 73255 73862 84590 95924
4th Prize Rs.200/-
1318 1853 2540 2668 3743 4374 7442
7864 9473 9653
5th Prize Rs.100/-
0062 1562 3195 3832 4439 4676 5319
7534 8458 8916
6th Prize Rs.50/-
0072 2973 4275 5324 6717 8257 8969
0411 3182 4332 5339 6784 8328 9110
0662 3299 4464 5382 6897 8366 9121
0724 3376 4560 5441 6939 8456 9229
0782 3643 4572 5549 6975 8492 9299
1048 3645 4663 5659 7217 8495 9313
1067 3887 4670 5751 7776 8501 9430
1164 4065 4780 5898 7792 8523 9499
1571 4073 4827 6289 7891 8582 9617
1705 4086 4837 6308 7989 8600 9976
2365 4165 4844 6349 8000 8608
2524 4179 5021 6361 8095 8648
2663 4204 5105 6417 8129 8651
2722 4220 5208 6620 8201 8716
2798 4245 5216 6622 8246 8825

# వెనుకబడిన వర్గాల మార్గదర్శకుడు బిపి మండల్

### రాష్ట్రంలో 310 బిసి గురుకులాలు

### బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రెండో జాతీయ బీసీ కమిషన్ అధ్యక్షులు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ వెనుకబడిన వర్గాలకు స్ఫూర్తి ప్రదాత అని తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మండల్ జయంతి ఆగస్టు 25 సందర్భంగా మండల్‌ను ఘనంగా స్మరించుకుని జయంతికి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. బీహార్‌లో యాదవ వర్గంలో జన్మించి సోషిత్ దళ్ అనే పార్టీని దళిత వర్గాల కోసం స్థాపించి బీహార్‌లో తొలి కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పిన మహనీయుడు బీపీ మండల్ అని కొనియాడారు. సమాజంలో బీసీలు ఎదుర్కొంటున్న వివక్షతల్ని ప్రశ్నించి ముఖ్యమంత్రి పీఠాన్ని సైతం వదులుకున్న వెనుకబడిన వర్గాల పక్షపాతి అన్నారు. లోక్‌సభ సభ్యుడిగా జనతా ప్రభుత్వ హయాంలో 1978లో రెండవ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా, బీసీల స్థితిగతులపై విస్తృత అధ్యయనం చేసి 1980లో డిసెంబర్‌లో తన నివేదికను సమర్పించారని అన్నారు. ఓబీసీ రిజర్వేషన్లు 27 శాతం సాధించారని ఇంకా అనేక ముఖ్య సిఫార్సులను నేటికీ కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దారుణమని మంత్రి గంగుల ఆవేదన వ్యక్తం చేశారు. నేటికి 55 శాతానికిపైగా బీసీల్లో 3743 కులాలు ఉన్నాయని సాధికారికంగా చెప్పారని గుర్తు చేశారు. బీపీ మండల్ సిఫారసు చేసిన 40 అంశాలలో ముఖ్యమైన జనగణనలో బీసీ కులాల గణన నేటి బీసీ వ్యక్తి ప్రధానిగా చెప్పుకుంటున్న ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ మంత్రిత్వ శాఖ సైతం ఏర్పాటు చేయాలని అప్పుడే బీపీ మండల్ వంటి మహనీయునికి సరైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వర్యంలో బీపీ మండల్ స్ఫూర్తితో అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందుకు కేవలం 19 బీసీ గురుకులాలు ఉంటే.. వాటిని 262కి పెంచడమే కాకుండా ఈ ఏడాది మరో మరో 48 గురుకులాల ఏర్పాటుతో 310కి పెంచామని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు బీసీల ఆత్మగౌరవం ఇనుమడించేలా వేలకోట్ల విలువైన భూముల్ని హైదరాబాద్ నడిబొడ్డున కేటాయించి నిర్మాణం చేస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

# ఈటల రాజేందర్ తండ్రి మృతికి మంత్రి కెటిఆర్ సంతాపం

### కృతజ్ఞతలు చెప్పిన ఎమ్మెల్యే ఈటల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** బిజెపి నేత,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య (104) కన్ను మూశారు. బుధవారం మధ్యాహ్నం మల్లయ్య అంత్యక్రియలు కమలాపూర్‌లో జరిగాయి. కాగా, పితృవియోగంతో దుఃఖంలో ఉన్న రాజేందర్‌కు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంతాపాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఈటల రాజేందర్‌కు ఫోన్ చేసి మంత్రి పరామర్శించారు. ఈటల మల్లయ్య మృతి బాధాకరమన్న కెటిఆర్... ఈటల రాజేందర్‌కు,ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి అంటూ ట్వీట్ చేశారు. మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కెటిఆర్ కోరారు. ఈ విషయం కెటిఆర్ ట్వీట్ చేసిన వెంటనే కెటిఆర్‌కు థాంక్స్ చెబుతూ రాజేందర్ రీట్వీట్ చేశారు. మల్లయ్యకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. రాజేందర్ రెండో కుమారుడు.

# ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత



పట్టుబడిన బంగారం

**శంషాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారుల తనిఖీలు రెండు వేరు వేరు కేసులో 554 గ్రాముల అక్రమ బంగారం పట్టివేత దుబాయ్ నుండి,బెంగళూరు నుండి వేరు వేరు విమానాల్లో హైదరాబాద్-శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ప్రయాణికుల వద్ద 554 గ్రాముల అక్రమ బంగారం గుర్తింపు,దుబాయ్ నుండి వచ్చిన ప్రయాణికుడి వద్ద 90 గ్రాములు,బెంగళూరు నుండి వచ్చిన ప్రయాణికుడి వద్ద 464 గ్రాములు పట్టివేత ఇద్దరి వద్ద మొత్తం బంగారం 554 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 30లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.అధికారులు 24.49 లక్షల విలువ చేసే 464 గ్రాముల బంగారాన్ని సీజ్ చేసిన కస్టమ్స్ అధికారులు బెంగళూరు నుండి హైదరాబాద్ చేరుకున్న ఓ ప్రయాణికుడి వద్ద అక్రమ బంగారం గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు పేర్కొన్నారు.

# దళితులకు మూడెకరాల భూమి ఎక్కడ?

### ఒక ప్రాంతానికే పరిమితమైన దళితబంధు

### ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అసంతృప్తి!

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:**తెలంగాణలో ఎస్సీ, ఎస్టీలకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా అవి అమలు చేయడంలో ముందుకు వెళ్లడం లేదని ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు దళిత పథకాలతోపాటు, ఆయా వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుపై ఛైర్మన్ ప్రొఫెసర్ కిరీట్ ప్రేమ్‌జి బాయ్ సోలంకి నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించారు. ఈ పర్యటన అనంతరం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమైయ్యారు. ఇందులో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలు అమలు చేస్తున్న పథకాలు, కార్యాక్రమాలను గూర్చి సమీక్షించారు. ఈ సందర్భంగా దళితులకు మూడు ఎకరాల భూమి అమలు కాలేదని కమిటీ సభ్యులు తప్పుపట్టినట్లు తెలియవచ్చింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకం కూడా ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైందని వ్యాఖ్యానించారు. దీనిపై రాష్ట్ర అధికారులు వివరణ ఇస్తూ రాష్ట్రంలో భూముల ధరలు బాగా పెరగడం, వాటి సేకరణకు సంబంధించి భూములు తగ్గడం వంటి సమస్యలతో మూడు ఎకరాల భూమి పంపిణీ కార్యక్రమం అమల్లో ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపారు. అలాగే దళిత బంధు పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. దళితుల అభివృద్ధికి ప్రభుత్వం బడ్జెట్‌లో 17 వేల కోట్ల రూపాయలను కేటాయించిందని చెప్పారు. కాగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు సంబంధించిన కేసుల పురోగతిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చర్చించింది. ఈ సమావేశంలో పార్లమెంటరీ సబ్ కమిటీ సభ్యులు గిరీష్ చంద్ర, గుమాన్ సింగ్ దామోర్, అనిల్ ఫిరోజియా, సంతోష్ సింఘ్ చౌదరి, తాపిర్ గావ్, రత్తన్ లాల్ కతారియా, మాధవి, ప్రతిమ మౌండల్, జగన్నాథ శంకర్, అశోక్ మహదేవ్, సంధ్యారాయ్, విన్సెస్ట్ హేచ్ పాల్, చెంది పాశ్వాన్, ఉపేందర్ సింఘ్ రావత్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి శివదాస్, అంతియుర్ పి సెల్వరను, బిర్ రంజన్ బిస్వాన్, నీరజ్ దంగల్, కర్దాన్, రామ్ షకల్, సమీర్ ఒరాన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు యోగితారాణా, కరుణాకర్, సర్వేశ్వరరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొన్న అక్బరుద్దీన్.. నిన్న నూపుర్.. నేడు రాజాసింగ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మత విద్వేషాలు రెచ్చగొడుతున్న నేతలను కట్టడిచేసే వారు లేకపోవడం, వీరు ఇష్టానుసారం మాట్లాడుతున్న విషయాలను యూట్యూబ్ ఛానళ్లు యథాతథంగా ప్రసారం చేస్తుండడం వల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లో కొంతకాలంగా తరచూ మత ఉద్రిక్తలు చోటుచేసుకుంటున్నాయి. ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ తొమ్మిదేళ్ల క్రితం ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఎన్నికల సభలో ఓ వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సంచలనం రేపగా ఈ కేసులో ఆయనపై దేశద్రోహం కింద కేసు నమోదు కావడం, ఆయన అరెస్టయి 40 రోజులపాటు జైల్లో కూడా ఉన్నారు. చివరకు నాంపల్లి కోర్టు సరైన ఆధారాలు లేవని ఈ కేసు కొట్టి వేయడంతోపాటు అక్బరుద్దీన్‌ను మందలిస్తూ భవిష్యత్తులో ఎవరిపైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించింది. ఆ తరువాత బిజెపి అధికార ప్రతినిధిగా ఢిల్లీలో పార్టీ ప్రసార కార్యకలాపాల బాధ్యతలు చూసే నూపుర్‌శర్మ రెండు నెలల క్రితం ఒక ఛానల్‌లో లైవ్‌లో మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ వ్యాప్తంగా దుమారం రేగింది. దీని కారణంగా రాజస్థాన్‌లో ఒక అమాయకుడిని అన్యాయంగా ఉగ్రవాదుల మద్దతు వున్న దుండగులు హత్య చేశారు. ఈ వివాదం ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్న తరుణంలో గోషామహాల్ ఎంఎల్ఎ రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ కలకలం రేపింది. రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేసినా సరైన పద్దతిలో అరెస్టు చేయలేదని కోర్టు ఎంఎల్ఎకు బెయిలు మంజూరు చేసింది. భిన్నత్వంలో ఏకత్వం అది భారతీయ సంప్రదాయం, సంస్కృతిలో అతిగొప్పదని ప్రపంచంలోని అన్ని దేశాలు తరచూ చెబుతున్న మాటలు. అంతర్జాతీయంగా అనేక దేశాలు అనేక అంశాల్లో నిత్యం రగిలిపోతున్నా భారత్ మాత్రం ప్రపంచంలో అగ్రస్థాయికి చేరుకుంటున్నందుకు ఈ అంశమే ప్రధానమన్నది కాదనలేని వాస్తవం. అయితే కొందరు నేతలు తమకు తోచినట్లుగా మరో వర్గం వారిపై, వారు ఆరాధ్యులపై విషం చిమ్మడం ఇటీవల తరచూ జరుగుతుండడంతో దేశవ్యాప్తంగా అనవసర గొడవలు చెలరేగుతున్నాయి. అక్బరుద్దీన్ తొమ్మిదేళ్ల క్రితం నిర్మల్‌లో ఎన్నికల ప్రసంగంలో ఒక వర్గం వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం రేపింది. ఇక ఆ తరువాత బిజెపి అధికార ప్రతినిధిగా ఉన్న నూపుర్ శర్మ రెండు నెలల క్రితం ఒక టీవీ ఛానల్‌లో లైవ్ ఇంటర్వ్యూ ఇస్తూ మహమ్మద్ ప్రవక్తపై ఇష్టానుసారం మాట్లాడింది. దేశ వ్యాప్తంగా దుమారం రేపగా దీని తరువాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఆమెను చంపేందుకు పాకిస్తాన్ నుంచి ఉగ్రవాదులు భారత్‌కు వచ్చి దొరికి పోయారు. రాజస్థాన్‌లో ఒక టైలర్‌ను ఉగ్రవాదుల మద్దతు వున్న దుండగులు హత్య చేయడం మరింత కలకలం రేపింది. ఆమెను పార్టీ నుంచి బిజెపి తొలగించింది. నూపుర్ శర్మ రాద్దాంతం ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్న తరుణంలో బిజెపికి చెందిన వివాదాస్పద ఎంఎల్ఎ రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఓ వర్గం వారు ఆందోళన చేసేందుకు దారితీసింది. మునావర్ ఫారుఖీ హైదరాబాద్‌లో నిర్వహించిన కామెడీ షోను రద్దు చేయాలని రాజాసింగ్ కోరగా అందుకు పోలీసులు నిరాకరించడంతో మొదలైన వివాదం చివరకు రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై ఇష్టా నుసారంగా మాట్లాడేవరకు వెళ్లడం నిజంగా అనుచితమనే చెప్పాలి.

## మత విద్వేషాలు రెచ్చగొట్టే నేతలను కట్టడి చేసేవారు ఎవరు?

## అడ్డగోలు ప్రసారాలు చేస్తున్న యూట్యూబ్ ఛానళ్లపైనా కొరవడిన నిఘా

**యూట్యూబ్ ఛానళ్లపై నియంత్రణ ఏదీ?**

ఇక మతవిద్వేష ప్రచారాలు చేస్తున్న నాయకుల ప్రసంగాలను యూట్యూబ్ ఛానళ్లు ఇష్టానుసారంగా ప్రసారం చేయడాన్ని కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల్లోని సర్కారీ విభాగాలు నియంత్రించలేకపోవడం కూడా దేశవ్యాప్తంగా ఉద్రిక్తలు పెరిగేందుకు దోహదం చేస్తుందదనేది అందరికి తెలిసిందే. యూట్యూబ్ ఛానళ్లపై కేంద్రంతోపాటు రాష్ట్రాల విభాగాలు నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా వుంది. మతపరమైన వ్యాఖ్యలు చేసేప్పుడు నాయకులు కొన్నిసార్లు సంయమనం కోల్పోతుండడం, వారి వ్యాఖ్యలు ఛానళ్ల వీటిని యధాతథంగా ప్రసారం చేస్తుండం ఘోరమని నిపుణు చెబుతున్నారు. వీటి ప్రసారాల విషయంలో యూట్యూబ్ ఛానళ్ల నిర్వాహకులు బాధ్యతగా మెలగాలని సిటీ సైబర్‌క్రైం ఎసిపి కెవిఎం ప్రసాద్ తెలిపారు.

# మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తున్న తెలంగాణ బిసి కమిషన్

- నాలుగు రోజులపాటు కొనసాగనున్న పర్యటన
- బిసి రిజర్వేషన్ల అమలుపై అధ్యయనం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం అధ్యయనం చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోంది. బుధవారం ప్రారంభమైన పర్యటన 4 రోజులపాటు కొనసాగనుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ, ఇతర అంశాలను అధ్యయనం చేయనున్నట్టు బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు తెలిపారు. మధ్యప్రదేశ్ పర్యటనలో బీసీ కమిషన్ సభ్యులు కె కిషోర్ గౌడ్, సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద పాటిల్ పాల్గొంటున్నారు. సుప్రీం కోర్టు తీర్పు దరిమిలా ట్రిపుల్ టెస్ట్‌ను సంతృప్తి పరుస్తూ మధ్యప్రదేశ్ ఓబీసీ కమిషన్ ఇటీవల ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎంపీలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయగలిగారు. దీంతో అక్కడి స్థానిక సంస్థల ఎన్నికలను మధ్యప్రదేశ్ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని.. ఈ నేపథ్యంలో అక్కడి స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసిందని వకుళాభరణం తెలిపారు. మధ్యప్రదేశ్ కమిషన్ నివేదిక రూపకల్పనకుగానూ, చేసిన సిఫారసులను, అవలంభించిన పద్ధతులు, మెథడాలజీ, మార్గదర్శకాలపై అధ్యయనం చేయనున్నట్టు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రత్యేకంగా ఈ పని నిమిత్తం నియమింపబడిన కమిషన్ శాస్త్రీయ పద్ధతిలో సేకరించిన గణాంకాలు, పరిమాణాత్మక సమాచారం(క్వాంటిఫయబుల్ డాటా)కలిగి ఉన్న రాష్ట్రాలు మాత్రమే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేసుకునే వీలుంటుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఎంపీ కమిషన్ ఛైర్మన్ గౌరీ శంకర్ బిసేన్‌తోపాటు కమిషన్ సభ్యులతో సమావేశమైనట్టు కృష్ణమోహన్‌రావు తెలిపారు. ఎంపీ ఓబీసీ సంక్షేమ కమిషన్ అందుకు అనుగుణంగా దేశంలోనే తొలిసారిగా నివేదికను సమర్పించి సఫలీకృతం అయిందన్నారు. అయితే ఈ కమిషన్ ఇచ్చిన తొలి నివేదిక ఉన్నత న్యాయస్థానంలో వీగిపోయిందని గుర్తు చేశారు.



తరువాత మే 12, 2022న సమర్పించిన రెండవ నివేదికతో సుప్రీంకోర్టు అనుమతి లభించిందన్నారు. తద్వారా మధ్యప్రదేశ్‌లో గత జులై మాసంలో 27 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ అక్కడి ప్రభుత్వం ఎన్నికలను పూర్తి చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మధ్యప్రదేశ్‌లో అధ్యయనం చేయడానికి వచ్చినట్టు వకుళాభరణం తెలిపారు. మరో 3 రోజులపాటు తెలంగాణ బీసీ కమిషన్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనుందని స్పష్టం చేశారు.

# పెరిగిన తెలంగాణ వృద్ధి రేటు

- 19.37 శాతం వృద్ధితో మూడో స్థానం
- రూ.2,75,443తో తలసరి ఆదాయంలో రెండో స్థానం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రస్తుత ధరల ప్రకారం తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 19.37 శాతం వృద్ధి రేటు నమోదైంది. దీంతో జీఎస్‌డీపీలో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. అలాగే తలసరి ఆదాయంలో 19.19 శాతం వృద్ధి రేటుతో దేశంలోనే రాష్ట్రం రెండో స్థానంలో నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు వీటికి సంబంధించి కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్‌పీఐ) అధికారులు బుధవారం వీటి వివరాలను విడుదల చేశారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశంలోని 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం సవరించిన అంచనాలను ప్రస్తుత, స్థిర ధరల ఆధారంగా కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ రూపొందించిన ఈ నివేదిక వివరాల ప్రకారం అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో కరోనా మహమ్మారి వైరస్ నేపథ్యంలో తక్కువ వృద్ధి రేటు నమోదు కాగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ వృద్ధి రేటులో పెరుగుదల చోటు చేసుకుంది. ప్రపస్తుత ధరలను అనుసరించి 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ ధర 11,48,115 కోట్ల రూపాయలు కాగా, తలసరి ఆదాయం 2,75,443 రూపాయలుగా తేలింది. కాగా జీఎస్‌డీపీ ప్రస్తుత ధరల్లో ఒడిశా 20.55 శాతం వృద్ధి రేటుతో మొదటి స్థానంలో నిలవగా, 19.74 శాతంతో మధ్యప్రదేశ్, 19.37 శాతం వృద్ధి రేటుతో తెలంగాణ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. తర్వాత స్థానాల్లో వరుసగా త్రిపుర, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు ఉన్నాయి. అలాగే జీఎస్‌డీపీ స్థిర ధరల్లో 11.43 శాతం వృద్ధి రేటుతో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, 11.04 శాతంతో రాజస్థాన్ రెండో స్థానంలోను, తర్వాత స్థానాల్లో బీహార్, తెలంగాణ, ఒడిశా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. కాగా తలసరి ఆదాయం ప్రస్తుత ధరల్లో ఒడిశా 22.82 శాతం వృద్ధి రేటుతో దేశంలోనే ముందుంది. 19.19 శాతం వృద్ధి రేటుతో తెలంగాణ రెండో స్థానంలో నిలవగా, తర్వాత స్థానాల్లో మధ్యప్రదేశ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలు ఉన్నాయి. ప్రస్తుత ధరల్లో తలసరి ఆదాయం సిక్కింలో 4,72,543 రూపాయలు, కర్నాటకలో 2,78,786 రూపాయలు, తెలంగాణలో 2,75,443 రూపాయలుగా నమోదైంది. తర్వాత స్థానాల్లో హరియాణా, ఢిల్లీ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇక తలసరి ఆదాయం స్థిర ధరల్లో ఢిల్లీ 2,63,477 రూపాయలతో మొదటి స్థానంలో ఉండగా, 2,56,507 రూపాయలతో సిక్కిం రెండో స్థానంలోను, తర్వాత స్థానాల్లో వరుసగా 1,79,267 రూపాయలతో హరియాణా, 1,68,050 రూపాయలతో కర్నాటక, 1,58,561 రూపాయలతో తెలంగాణ, 1,54,427 రూపాయలతో తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి.

# గోపాలమిత్ర పోస్టులకు ఆమోదం

### రూ.8,500 వేతనానికి ఆర్థిక శాఖ గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న గోపాల మిత్ర పోస్టులకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. వీరికి గౌరవ వేతనాన్ని ఖరారు చేస్తూ నిర్ణయించింది. పశు సంవర్ధక శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 1,530 మంది గోపాల మిత్రలు పనిచేస్తున్నారు. వీరికి 8,500 రూపాయల చొప్పున్న గౌరవ వేతనం ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. ఈ గౌరవ వేతనంతో పాటు, గర్భాధారణ డోస్ ఇస్తే 50 రూపాయలు, ఆవులు, గేదెలు గర్భం దాలిస్తే ఒక్కొంటికి 150 రూపాయల చొప్పున ప్రోత్సాహకాలను మంజూరు చేయనుంది. అంతేకాకుండా లక్ష రూపాయలకు గ్రూప్ మెడిక్లయిమ్, గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలను అమలు చేయనున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. కాగా కృత్రిమ గర్భాధారణను ప్రోత్సహించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 సంవత్సరంలో గోపాలమిత్రలను నియమించింది. అయితే రాష్ట్ర విభజన తదుపరి వీరంతా తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ పరిధి కింద పనిచేస్తున్నారు. అయితే ఈ గోపాల మిత్రలను ఆర్థిక శాఖ గుర్తించక పోవడంతో ప్రభుత్వ రికార్డుల్లో గోపాల మిత్ర పోస్టులనేవి ఎక్కడా పేర్కొన లేదు. దీంత సంబంధిత ఉన్నతాధికారులు దీనిపై ప్రతిపాదనలు పంపించగా ఆమోదిస్తూ ఆర్థికశాఖ అంగీకారం తెలిపింది.

# పదవిలో ఉన్నవాళ్లు నిజాయితీ నిరూపించుకోవాలి

- జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పదవిలో ఉన్న వాళ్లు నిజాయితీ నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితతో పాటు ప్రముఖులు ఉన్నట్లుగా ఆధారాలతో సహా వార్తలు వస్తున్నాయన్నారు. కుంభకోణం జరిగింది అని చెప్పిన తరువాత వివరాలు బహిర్గతం చేయాల్సిన బాధ్యత మోడి ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మీరే చర్యలు తీసుకోవడం లేదు కదా అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కవిత ఇంటికి వెళ్లారని బలం ఏంటో చూపిస్తామంటున్నాన్నారు. ఆరోపలు వచ్చినప్పుడు నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మునుగోడు బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారని చెప్పారు. మీరు ఎందుకు విచారణ జరిపించలేదని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు వచ్చినప్పుడు చట్ట సభల్లోనే రాజీనామా చేసేవారన్నారు. విలువలు గల కాంగ్రెస్ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని, కవిత అధునాతన బతుకమ్మ అయిపోయిందన్నారు. మీ మాటలను ఉపసంహరించుకోవాలన్నారు. కవితను బతుకమ్మతో పోల్చడం తెలంగాణ మహిళలు ఉపేక్షించరన్నారు.

# నటీమణులకే వ్యక్తిగత సిబ్బంది వేతనం

### ఆర్టిస్టు మేనేజర్లు, ప్రొడ్యూసర్స్ గిల్డ్ చర్చలు సఫలం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సినిమా షూటింగ్‌లు తదితర సమయాల్లో నటీమణుల వ్యక్తిగత సిబ్బంది వేతనాన్ని ఇక నుండి వారే భరించుకోనున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్‌లో సినిమా ఆర్టిస్టు మేనేజర్లు, ప్రొడ్యూసర్స్ గిల్డ్ మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. దీంతో నిర్మాతలు ప్రతిపాదించిన అంశాలకు ఆర్టిస్టుల మేనేజర్లు అందరూ తమ అంగీకారం తెలిపినట్లు సమాచారం. ఇరు వర్గాల మధ్య కొత్తగా జరిగిన ప్రాతిపాదనల ప్రకారం నటీమణులు, క్యారెక్టర్ నటుల వేతనాలను తగ్గించడం లేదు. అయితే వారి వ్యక్తిగత సిబ్బందికి వేతనం ఎంత ఇవ్వాలి తదితర అంశాలపై సంబంధిత నటీమణులు, క్యారెక్టర్ నటులే నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. వాళ్ల ఇతర ఖర్చులను కూడా వారే భరించుకునేలా ఒప్పందం అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని నటీమణుల వేతనంతో పాటు, వారి వ్యక్తిగత సిబ్బంది వేతనాలను కూడా కలుపుకొని మొత్తం ఖర్చును వారే నిర్ణయించుకుని ఆ మేరకు నిర్మాతలను అడగనున్నారు. దీంతో సదరు నిర్మాతలు నటీమణులు ప్రతిపాదించిన వేతనాన్ని మొత్తం సింగిల్ చెక్ రూపంలో ఇవ్వనున్నారు. సినిమా షూటింగ్‌లకు వచ్చే సమయంలో ఎంత మంది వ్యక్తిగత సిబ్బందిని తెచ్చుకుంటారు, వారిని ఏయే పనుల్లో వినియోగించుకుంటారు, వారికి ఎంత ఇచ్చుకుంటారు, ఇతర ఖర్చులను ఎంతెంత పెట్టుకోవాలనే వాటిని నటీమణులు లేక వారి మేనేజర్లు నిర్ణయం తీసుకుంటారు. ఈ విధంగా సింగిల్ చెక్ ఇవ్వడం వల్ల తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒక క్రమశిక్షణ అనేది అలవడుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది చాలా ముఖ్యమని పలువురు నిర్మాతలు భావిస్తున్నారు. ఇక లీడ్ యాక్టర్ల వేతనాలు గూర్చి ఏం చేయాలి, వేతనానికి సంబంధించి ఏ విధమైన నిర్ణయం తీసుకోవాలనేదానిపై ప్రొడ్యూసర్స్ గిల్డ్ చర్చించాల్సి ఉంది.

# తెలంగాణను నాశనం చేస్తున్న బిజెపి, టిఆర్ఎస్

### దళిత కాంగ్రెస్ ఛైర్మన్ ప్రీతం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని బిజెపి, టిఆర్ఎస్‌లు నాశనం చేస్తున్నాయని దళిత కాంగ్రెస్ ఛైర్మన్ ప్రీతం అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. టిఆర్ఎస్ తెలంగాణ రౌడి సమితిగా మారిందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ అంతర్గత మిత్రుత్వం అన్నారు. కెసిఆర్ నాలుగు గోడల మధ్య అమిత్ షా కాల్లు పట్టుకుంటే ఈడి, సిబిఐ దాడులు జరగవనుకుంటన్నాడన్నారు. తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి జరుగుతుందన్నారు. లిక్కర్ స్కాంలో కవితను బయటపడేసేందుకు చూస్తున్నారన్నారు. కేబినెట్ సమావేశాల మాదిరి మాంత్రులు కవిత ఇంటికి తోడుంటూ అని వెళ్లడం సిగ్గులేని తనం అన్నారు. తెలంగాణ ఆడపడుచులకు గుజరాత్ నుంచి నాసిరకం బతుకమ్మ చీరలు తెచ్చిన్న స్కాం ఏమైందన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంకా పరిహారం ఇవ్వలేదన్నారు. శ్రీలంకలో అధ్యక్షుడికి పట్టిన గతి తెలంగాణలో కెసిఆర్‌కు పడుతుందన్నారు. కవితపై వస్తున్న ఆరోపణలుకు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలన్నారు. మరే ఈడి, సిబిఐకి లేఖ రాసి విచారణ చేయాలని నిరూపించుకోవాలన్నారు. బండి సంజయ్ పాదయాత్ర అడ్డుకోవడం ఒక డ్రా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరిని దోషులుగా నిలబెడతామన్నారు.

# బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థులపై అక్రమ కేసులు

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ ఐటిలో తమ హక్కుల కోసం పోరాడిన విద్యార్థులపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి వేధిస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అక్కడ జరుగుతున్న దారుణాలను కప్పిపెడుతూ నిజాన్ని వెలుగులోకి తేవడానికి వెళ్తే నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా...ఈ యువతే మీ పతానికి సైనికులై కదలుతారు ఖబడ్దార్ అంటూ ట్వీట్ చేశారు.

# ప్రేక్షకులు మెచ్చేలా చిత్రం

### ఐక్యూ చిత్రం నిర్మాణం విజయవంతం

**తిరుమల,ఆగస్టు 24ప్రభాతవార్తప్రతినిధి:** సమాజ పరిస్థితులను బేరీజువేసుకుంటూ సామాన్య ప్రేక్షకులు మెచ్చేలా ఐక్యూచిత్రం నిర్మాణం జరిగిందని నిర్మాత కాయగూరల లక్ష్మీపతి తెలిపారు. ఐక్యూచిత్రం పూర్తికావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదర్శనానికి బుధవారం ఉదయం చిత్రం యూనిట్ నటుడు సాయిచరణ్, నటి పల్లవి, కథ రచయిత పోలూరు ఘటికాచలం, దర్శకుడు జిఎల్‌బి శ్రీనివాస్, కాయగూరల శ్రీనివాసులు, రాయల్‌మురళీమోహన్, ప్రొడక్షన్ మేనేజర్ శీలం శ్రీనివాస్ తదితరులు తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ చిత్రం స్వామివారి ఆశీస్సులతో విజయ వంతంగా నిర్మాణం పూర్తిచేసుకుందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇంజనీర్ -ఇన్-చీఫ్ (R&B) స్టేట్‌రోడ్స్ & CRN ప్రకారం నల్గొండ సర్కిల్‌లో నాన్ ప్లాన్ 2022-23 క్రింద 1 రోడ్ పనికి ఇ-ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. నిట్ నం. 1606/NLG/DCE(R)/EE-R/DEE-7/AEE/2022-23, Dt: 23.08.2022. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు వివరాలకు tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 02.09.2022 సా.4.00గం.వరకు.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరఫున, స్టేట్‌రోడ్స్ &CRN
DIPR.No.1380-DP/CL/Advt/1/2022-23 తేదీ: 24.08.2022

భారతీయ ఆహార సంస్థ | ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
16-20, బారాఖంబా లేన్, న్యూఢిల్లీ-110001
Azadi Ka Amrit Mahotsav
నియామక ప్రకటన
దేశం యొక్క ఆహార భద్రతకు భరోసాను ఇస్తున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) దేశవ్యాప్తంగా విస్తరించియున్న అన్ని డిపోలు మరియు కార్యాలయాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్దేశపరచబడిన అర్హతలు, వయస్సు, అనుభవం మొ॥లగు వానిని సంతృప్తిపరచు అభ్యర్థుల నుండి **మేనేజ్‌మెంట్ ట్రైనీలు/మేనేజర్లుగా** నియామకం కోసం **ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను** ఆహ్వానించుచున్నది.
1. FCI వెబ్‌సైటు యొక్క ప్రధాన పేజీ క్రింద గల "కరెంట్ రిక్రూట్‌మెంట్"లో దరఖాస్తు చేయవలెను. ఇందుకోసం FCI వెబ్‌సైటు **https://fci.gov.in** కి వెళ్లవలెను.
2. అర్హతా నియమావళి, రిజర్వేషను, వయస్సు మొ॥లగు వాటి కొరకు అభ్యర్థులు తేది 03.09.2022 నాటి 'ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్‌లో ప్రచురించబడిన సవివర ప్రకటనను లేదా FCI వెబ్‌సైటు **https://fci.gov.in** ను చూడవచ్చును.
3. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారం సమర్పణ **27.08.2022న ఉ.10.00 గం.ల** నుండి ప్రారంభమవుతుంది. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ **26.09.2022న 16.00 గం.లుగా** ఉంటుంది.
దేశపు ఆహార భద్రతా ప్రహరీ

వార్త

గొప్ప సంపద కంటే మంచిపేరు నయం.

-కార్లయల్

## ప్రాణాలను తోడేస్తున్న కాలుష్యం!

కాలుష్యనియంత్రణపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజు రోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. ముఖ్యంగా చలికాలం ఆరంభం అవుతుందంటే నగరాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యప్రమాదఘంటికలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈకాలుష్యం కారణంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. కొందరు మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. మరొకపక్క గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడమనే సమస్య మరింతగా పెరిగిపోతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నంచేస్తున్నా మరొకపక్క రెట్టింపు స్థాయిలో కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. దేశంలో గతంలో జరిపిన సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, ముంబయి, బెంగళూరు తదితర నగరాల్లో పర్యావరణం నీటి, గాలి, నాణ్యతను వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ, తదితర అంశాలపై జరిపిన సర్వేలో నగరజీవి ఊపిరితిత్తులకు కాలుష్యభూతం తూట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రరూపంలో ఉన్నట్టు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగంవల్ల పీల్చే గాలిలో ధూళికలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. వాహన కాలుష్యం పరిమితులు దాటిపోయింది. నగరాల శివార్లలోని పరిశ్రమలు గాలిలోకి వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. ఇప్పటికే నగరాల ప్రాంతాల్లో ఉన్న నదుల్లో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు, సాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్యకాసారాలుగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాలవారికి తీవ్ర ఇబ్బం దులు కలిగిస్తూ రోగాల బారిన పడవేస్తున్నాయి. ఇక వాహన కాలుష్యాన్ని నివారించేందుకు దేశవ్యాప్తంగా చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా వాహన కాలుష్యాన్ని నివారించలేకపోతున్నారు. వాతా వరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ముధూళి పెరిగిపోతున్నది. దీనికితోడు డీజిల్, పెట్రోలులో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింతగా పెంచిపోషిస్తున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. ఇక నీటి కాలుష్యం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదేమో. నగరాల్లో అనేక ప్రాంతాల్లో మురికినీరు, మంచినీరు కలసిపోవడంతో ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. వరదనీరు వెళ్లే కాలువకు కొన్ని ప్రాంతాల్లో మురికినీరు వెళ్లే కనెక్షన్ ఇవ్వడంతో నీరు పట్టక రోడ్లపైకి పొంగిపొర్లుతున్నాయి. అవి మంచినీటిలో కలిసే అవకాశం ఏర్పడుతున్నది. పర్యావరణానికి మానవుడు చేస్తున్న తప్పిదాలతో అనేక విపత్తులకు కూడా దారితీస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒక్కసారిగా కుంభవృష్టి కురవడం, విద్యుత్ ఉత్పత్తికి నిర్మించిన ప్రాజెక్టుల నుండి కట్టలు తెంచుకొని నీరు బయట పడడంతో పరిస్థితి గందరగోళంగా తయారవుతున్నది. పదుల సంఖ్యలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఎదగాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆశయం మంచిదే. కానీ పర్యావరణం విధ్వంసమే ప్రాణాంతకంగా మారుతున్నదనే వాస్తవాన్ని ఆ రాష్ట్ర పాలకులు విస్మరిస్తున్నారేమోన నిపిస్తున్నది. అర్కిటిక్‌లో అత్యంతవేగంగా కరిగిపోతున్న మంచు భూతాపం కారణంగా ముంచుకొస్తున్న పెనుముప్పుకు సంకేతాలని, ఎన్నోఏళ్లుగా పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికలు చేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇలా ప్రకృతిపై మానవుడు చేస్తున్న దాడికి ప్రతీకారంగా ప్రకృతిచేస్తున్న విన్యాసాలకు, సృష్టిస్తున్న బీభత్సాలకు వారూవీరు అనకుండా అందరూ విలవిల్లాడక తప్పడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త మార్గదర్శకాల ప్రకారం యావత్ భారతదేశం కాలుష్య ముప్పును ఎదుర్కొంటున్నది. గాలిలో పెరుగుతున్న ధూళికణాలు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో సగటున తొమ్మిదేళ్లకుపైగా మానవ ఆయుర్దాన్ని తగ్గించి వేస్తున్నది. ఊపిరితిత్తులను నిర్వీర్యం చేసే ఈ ధూళికణాలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది బలికొంటున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వాయుకాలుష్యం వల్ల దేశంలో గర్భస్రావాలు, ఆకస్మిక మరణాలు పెరిగిపోతున్నాయి. మరికొంత మంది మెదడు తీరు దెబ్బతింటున్నది, మూత్రపిండాలకు వ్యాధులు సంక్రమిస్తున్నాయి. నీటికాలుష్యంతో దేశంలో యేటా రెండు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు సాక్షాత్తు 'నీతిఆయోగ్' రికార్డులు వెల్లడిస్తున్నాయి. కాలుష్యభూతాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని పర్యావరణ శాస్త్రజ్ఞుల హెచ్చరికలు పరిగణనలోకి తీసుకోవాలి. సమావేశాలు, సమీక్షలతో కాకుండా పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేసి, అవసరమైతే చట్టానికి కూడా మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీమూల్యం చెల్లించక తప్పదు.

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.



గురునానక్

## ప్రజావాక్కు

### పరీక్షల పేరుతో దోపిడీ

గత నెల రోజులుగా యే ఇంట చూసినా పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జ్వరపీడితులు వైద్యం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలవైపు పరుగులుపెడుతున్నారు. రూ.400నుంచి రూ.600 వరకు ఫీజు చెల్లించి ఏ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లినా వైద్యులు ముందుగా రక్తపరీక్షలు చేయించుకోవాల్సిందే అంటున్నారు. ఆస్పత్రులకు అనుబంధంగా లేని ల్యాబ్‌లలో కొంత తక్కువ మొత్తం వసూలు చేస్తుండగా ఆస్పత్రికి అనుబంధంగా ల్యాబ్‌లలో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారు. విధి లేని పరిస్థితులలో అడిగినంత చెల్లించి అక్కడే పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రులలో అవసరం లేని రక్తపరీక్షలు కూడా చేస్తున్నారు. దీంతో వైద్య ఖర్చులు భరించలేక అప్పులు చేయాల్సి వస్తుంది. వైద్యాధికారులు తనిఖీలు చేసి అధిక ఫీజులను నియంత్రించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం

మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాలు 10,11 స్థానాలలో నిలబడ్డాయన్న జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నివేదిక పాలకులకు కనువిప్పుకావాలి. వీరి ఆరోగ్యపరిరక్షణ కోసం రెండు రాష్ట్రాలు పథకాల ద్వారా గణనీయమైన ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలురావడం లేదని సదరు సర్వే అభిప్రాయపడింది.రెండు సంవత్సరాలలోపు చిన్నారులలో కేవలం9 శాతం మాత్రం పౌష్టికాహారం పొందగలుగుతుండగా 70శాతం మంది సగటున రక్తహీనతతో బాధపడుతున్నారు. పౌష్టికాహార లోపం కారణంగా అత్యధిక మరణాలు తెలుగు రాష్ట్రాలలోనే సంభవిస్తున్నాయన్నగణాంకాల పట్లప్రభుత్వాలు తక్షణంస్పందించాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### కేసుల పురోగతి ఏది?

రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. దిశ చట్టం తెచ్చాం, నిందితులకు 21రోజుల్లో విచారణ పూర్తిచేసి శిక్షలు విధిస్తాంఅని ముఖ్యమంత్రిగారు చట్టసభలో చెప్పినా ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారు. అసలు దిశచట్టమే కాలేదు. కేసుల పురోగతిలేదు.అత్యాచార నేరాలకుపాల్పడిన వారికి అసలు శిక్షపడిన దాఖలాలు లేవు.రాష్ట్రంలో మహిళా కమిషన్, మహిళ హోంమంత్రిగాఉన్నా, మహిళలకు న్యాయం జరగడం లేదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

పేదలకులబ్ధిచేకూర్చే సంక్షేమపథకాలు అనేకంవైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున దొడ్డుబియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్నబియ్యం ఇస్తున్నారు.రకరకాల కారణాలతో ఈ బియ్యాన్ని ప్రజలు వంట చేసుకోవడం లేదు. వీటిని నల్లబజారులో కిలోకు పది నుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికి నచ్చిన ఖరీదైన బియ్యం కొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనం ఏమిటి? ప్రజల జీవన ప్రమాణంచాలా వరకు పెరి గింది. దానికనుగుణంగా నేడు సంక్షేమపథకాలను మార్పు చేయవలసిన అవసరంఉంది. నల్లబజారులో కొనుగోలు చేసిన విక్రయదారులు వాటిని ఇతర రాష్ట్రాలకు దొంగ రవాణా చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టాలి. వంట చేసుకొని తినడానికి ఉద్దేశించిన ఉచిత బియ్యం పథకం పక్కదారి పట్టడం దురదృష్టకరం. దీనిని అరికట్టాలంటే బియ్యం సరఫరాను రద్దు చేసి ఈ పథకం స్థానంలో మరో పేదల పథకాన్ని ప్రవేశపెట్టాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### బాధ్యత ఎవరిది?

రాష్ట్ర ప్రభుత్వం చట్టవిరుద్ధంగా, రూల్స్‌కు వ్యతిరేకంగా తీసుకుంటున్న పలు నిర్ణయాలకు న్యాయం కోసం ప్రజలు న్యాయస్థానాలఆశ్రయించడం ఒక రివాజుగా మారిపోయింది. తాజాగా మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వం రూల్స్‌కు విరుద్ధంగా ఆయుర్వేద వైద్యులకు అవకాశం లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం,బాధితులు కోర్టును ఆశ్రయించడం, కోర్టు వారికి అనుకూలంగా తీర్పుఇవ్వడం జరిగింది. మరలకథ మొదలకు వచ్చింది. అసలే వైద్యుల కొరత, ఆపై వివాదాస్పద నిర్ణయాలతో పుణ్యకాలం గడిచిపోతుంది.దుందుడుకు, ఏకపక్ష నిర్ణయాలతోపాలనఅంతా కోర్టులచుట్టూ తిరగడంతో సరిపోతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మినీఫిష్ అవుట్‌లెట్ పథకం ఏది?

రాష్ట్ర ప్రభుత్వం మినీఫిష్ అవుట్‌లెట్ పథకంకింద మత్స్యకారులు అందరికీ ఆర్థికసహాయం కోసం వివిధ రూపాలలో సహాయం చేస్తామని గతంలో ప్రకటించారు. అయితే ప్రస్తుతం ఈ విధానం ఇంకనూ అమలు పరచడం లేదు. దీని వలన ఎందరో మత్స్యకార్మికులు రోడ్డున పడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకుని మత్స్యకారులు అందరికీఆర్థిక సహాయం అందించాలి.

-గొడుగు నాగరాజు, ధర్మవరం, సత్యసాయిజిల్లా

## విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత!

**విద్యారంగంలో నాణ్యత సమస్యల ద్వారా ఉన్నత విద్యను అభ్యసించిన అభ్యర్థులు 80 శాతం మందికిపైగా నిరుద్యోగులుగా మిగిలిపో తున్నారు. ఇందుకు విద్యార్థుల్లో సరిపడా నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణం. విశ్వవిద్యాలయ ఉపకులపతులు, ఉన్నత విద్యా అధికారులు యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపడితే విశ్వవిద్యాలయాలు మనుగడ ఉంటుంది. లేకపోతే నైపుణ్యం లేని విద్యను భావితరాలకు అందచేసిన వారమవుతాం.**

డా.యం.సురేష్‌బాబు

రెండు తెలుగు రాష్ట్రాల్లోని యూనివర్సిటీలను అధ్యాపకుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఉన్నత విద్య ప్రమాణాలతో అత్యుత్తమ విద్యాబోధన కొనసాగించాల్సిన యూనివర్సిటీలు ఫ్యాకల్టీ లేమితో సతమతమవుతున్నాయి. అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో యూనివర్సిటీలలో విద్యాప్రమాణాలు దిగజారిపోయాయి. ఎంతో ఘనకీర్తి కలిగిన విశ్వవిద్యాలయాలు ఇప్పుడు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కమిటీకి అక్రిడేషన్ కోసం వెళ్లడంలేదు. చాలా విశ్వవిద్యాలయాలు తగినంత ఫ్యాకల్టీ లేని కారణంగా విభాగాలు మూతపడిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉండే విశ్వవిద్యాలయాలలో 68 శాతం ఖాళీలు తెలంగాణలో, 61 శాతం ఖాళీలు ఆంధ్రాలో ఉన్నట్లు తెలుస్తున్నది. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఆంధ్రలో వంద శాతం ఖాళీలు తెలంగాణాలో 56 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండు రాష్ట్రాలలో విశ్వవిద్యాలయాల్లో ఏడువేల కంటే ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే డిగ్రీ, పిజి కళాశాలలో అనుబంధ కళాశాలల్లో మరో నాలుగువేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎనిమిది సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు ఒక్కనోటిఫికేషన్ ఇవ్వని తెలంగాణ ప్రభుత్వం, మూడు సంవత్సరాలు పూర్తి అయినా ఒక్క అధ్యాపక పోస్టు భర్తీ చేయని ఆంధ్రప్రభుత్వంతో నేనేమి తక్కువ కాదని కేంద్రప్రభుత్వం ఉదాసీనంగా ఉంది. గత పాతిక, ముప్పై యేళ్లుగా విశ్వవిద్యాలయాల పరిస్థితిని సమీక్షించుకుంటే అశాంతికి, అలజడులకు, సుదీర్ఘపోరాటాలకు ప్రధాన కారణం బోధనసిబ్బంది నియామకాలే అని గ్రహించగలం. వీసీలపై ముందు దశలో వివిధ వర్గాల ఒత్తిడి, నియామకాల అనంతరం రానివాళ్ల ఆగ్రహప్రదర్శనలతోనే సరిపోతుంది. ఎప్పుడూ ఆశావహుల్లో, అర్హతగల అభ్యర్థుల్లో పదింట ఒకరికి ఉద్యోగం లభించడం సహజమే. తక్కువ బాధ్యతలు, ఎక్కువ జీతాలు కూడా ఈ పరిస్థితిపై ఆసక్తి పెంచి రెండవదశలో సంక్షోభ సృష్టికి కారణమవుతున్నాయి. బోధన, పరిశోధన, క్రమశిక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే అధ్యాపకులను నియమించాల్సిందే. విశ్వవిద్యాలయాలకు అద్భుతాలు సృష్టించే శక్తి ఉంది. విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ఉపకులపతులు గ్రహించాలి. విద్యార్థులపై తరగతి బోధనా విధానం తీవ్రప్రభావం చూపుతుంది. అధ్యాపకులు సైతం విద్యార్థులను ప్రభావితం చేసే విధంగా బోధన విధానాలు, సామర్థ్యాలు ఉన్నతీకరించుకోవాలి. విశ్వవిద్యాలయం పరీక్షల్లో అనేక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. అలాగే వివిధ వర్సిటీల్లో అమలులో ఉన్న పరీక్షల విధానంపై సమగ్ర అధ్యయనం చేసి విద్యార్థులకు లాభం చేకూర్చే పద్ధతిని అవలంబించుకోవాలి. విద్యావిధానంలో నాణ్యత తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రధానంగా పాలన, ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతి, ఎపిఐ స్కోర్, పర్ఫామెన్స్ బేస్ట్ అకడమిక్ స్కోర్ వంటి కీలకాంశాలు విద్యారంగంపై తీవ్రప్రభావం చూపుతాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో నేడు స్మశాన ప్రశాంతత నెలకొని ఉంది. ఉన్నత విద్యాధికారులు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తూ వీటిలో సీట్లు భర్తీ అయిన తర్వాత మొక్కుబడిగా అడ్మిషన్లు చేపడుతున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో సీట్ల భర్తీ జూన్ నెలలో ముగుస్తుంది. ఇక్కడ



సెప్టెంబర్ అయినా అడ్మిషన్ ప్రక్రియ మొదలవదు. పరిస్థితి ఇలాగే ఉంటే 2030నాటికి దేశంలో 80శాతం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఏర్పడతాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇంజనీరింగ్ కళాశాలలు కనీసం ముప్పై శాతం సీట్లు భర్తీకాక మూసివేశారు. డిప్లొమా విద్యలో ఇంకా దారుణంగా కేవలం 35 శాతం అడ్మిషన్లు అయినవి. అంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయాలకు మరింత స్వేచ్ఛను అందించినప్పుడే ఉన్నత విద్య పరిశోధన రంగంలో నాణ్యత మెరుగుపడుతుంది. అలాగే దేశీయ విశ్వవిద్యాలయాల్లో విద్య పరిశోధన రంగంలో అంతర్జాతీయ విద్యాసంస్థలతో పోటీపడాలంటే రీసెర్చ్ గ్రాంట్లు, మైనర్, మేజర్ ప్రాజెక్టులు రూపకల్పన చేయాలి. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ పొటెన్షియల్ ఎక్సెలెన్స్ ఉన్న విభాగాలు ఒక్కటీ లేదు. దేశంలో ఉన్నత విద్యా రంగానికి కేటాయిస్తున్న నిధులు ఇతర అన్నిరంగాల కంటే అత్యల్పంగా ఉంది. దేశ స్థూలజాతీయ ఉత్పత్తిలో ఉన్న విద్యారంగానికి కేటాయించే నిధులను పెంచడంతోపాటు వివిధ మార్పులకు అవకాశం కల్పించాలి. విశ్వవిద్యాలయాలు గుర్తింపులు ఇవ్వడాన్ని రద్దు చేసి, పరీక్షా విధానంలో సమూల మార్పులు తీసుకువచ్చినప్పుడే విద్యారంగంలో నాణ్యతతో కూడిన ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యారంగానికి దశాబ్దంక్రితం వరకు ఎంతో ప్రాధాన్యం ఉండేది. విశ్వవిద్యాలయాలు సమాజఉన్నతికి దోహదపడే విధంగా ఉండాలి. పాఠ్యప్రణాళిక రూపకల్పన, సిలబస్ నిర్ణయించడంలో, అమలులోకి తీసుకొని రావడంలో అధ్యాపకుడి పాత్ర ప్రధానంగా ఉండి, జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని విలువలను పెంచేదిగా విద్యాప్రణాళిక ఉండాలి. ఇప్పుడు పరిస్థితి పూర్తిభిన్నంగా ఉంది. అధ్యాపకులు లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించడానికి ప్రైవేట్ కన్సల్టెన్సీలు ఉన్నాయి. లోపం ఎక్కడుందో గ్రహించకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. విద్యార్థిని కేంద్రీకృతం చేసుకొనే పద్ధతి నేడు అవసరం. ఓపన్‌బేస్ ఎడ్యుకేషన్ విధానాన్ని విస్తృతపరిస్తే విద్యార్థి విజ్ఞాన స్థాయి మెరుగుపడుతుంది. సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అలాగే కోర్ ఇంజినీరింగ్ బ్రాంచీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొత్తగా ప్రవేశపెడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లార్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ అంశాలు అధ్యాపకులు బోధించడానికి అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు. అధ్యాపకులకు వీటిపై నైపుణ్యత పెంపొందించుకొని బోధిస్తే ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చు. పరిశోధన ప్రాజెక్టులు కొన్ని మధ్యలోనే ఆగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాటికి కారణం నిధులు నిలిపివేయడం లేదా తగ్గించడం జరుగుతున్నది. కాబట్టి ప్రాజెక్టు హక్కులను పరిరక్షించుకొని వీలైతే లైసెంగ్ విధానాన్ని ప్రకటించాలి. విద్యార్థులకు సానుకూల దృక్పథం, లక్ష్యసాధన, పర్సనాలిటీ డెవలప్మెంట్, భావప్రకటన నైపుణ్యాలు మెరుగుపడటానికి అలాగే పరిశోధన పత్రాలు ప్రచురించడానికి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేసి లాంగ్వేజ్ ల్యాబ్‌ని పునరుద్ధరించాలి. స్కిల్ డెవలప్మెంట్, అకడమిక్ డెవలప్మెంట్, పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చే స్టడీసర్కిల్స్ పునరుద్ధరించాలి. విద్యారంగంలో నాణ్యత సమస్యల ద్వారా ఉన్నత విద్యను అభ్యసించిన అభ్యర్థులు 80 శాతం మందికిపైగా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇందుకు విద్యార్థుల్లో సరిపడా నైపుణ్యం లేకపోవడమే ప్రధాన కారణం. విశ్వవిద్యాలయ ఉపకులపతులు, ఉన్నత విద్యా అధికారులు యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపడితే విశ్వవిద్యాలయాలు మనుగడ ఉంటుంది. లేకపోతే నైపుణ్యం లేని విద్యను భావి తరాలకు అందచేసిన వారమవుతాం. ●

## మరో ఐదేళ్లలో 'అందరికి విద్య' సాధ్యమేనా?

ఐ.పి.రావు

భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నాం. 76వ సంవత్సరంలో అడుగుపెడుతూ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలి అని ప్రణాళికలు వేసుకుంటూ ముందుకు సాగుతున్నవేళ, కనీసం వచ్చే ఐదుసంవత్సరాలకైనా (అనగా 80వ స్వాతంత్య్ర సంవత్సరం) దేశంలో ఉన్న జనాభా అందరికీ విద్య,వైద్యం వాటర్ అందించాలనే లక్ష్యంతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలి. ముఖ్యంగా మానవాభివృద్ధి సూచికల్లో (హెచ్‌డిఐ) భారత్ బహుదూరంగా ఉండుటకు కారణాలు ఇకనైనా ప్రభుత్వాలుగ్రహించాలి.అంతేకాకుండా దేశంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తమ ఆదాయంలో ఎక్కువ శాతంపై మూడు కనీస సౌకర్యాలపై ఖర్చుపెడుతూ, కడు పేదలుగా మారుతున్నారు అనే వాస్తవాన్ని గ్రహించి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. తద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరుగుదలతోపాటు, దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు అని గ్రహించాలి. ప్రస్తుత మనదేశం విద్యావ్యవస్థ పరిశీలిస్తే ప్రాథమిక విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకూ నిధులు లేమితో సతమతమవుతున్న పరిస్థితి. 1966లో కొఠారి కమిషన్ చెప్పిన విద్యకు జాతీయ ఆదాయంలో కనీసం ఆరుశాతం నిధులు మంజూరు చేయాలని తెలిపిన సూచన నేటికీ నెరవేరలేదు. అసర్ వంటి సర్వే,ప్రాథమిక విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేవుఅని తెలుపుట జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయపోస్టులు ఖాళీగా ఉండుట. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి నేటివరకూ గ్రామీణ ప్రాంతంనుంచి పట్టణ ప్రాంతాల వరకు వెంటాడుతున్న అతి ప్రధానమైన సమస్య 'రక్షిత మంచినీరు'. నేటికీ అందరికీ అందుబాటులో లేదు.జలశక్తి వంటి పథకాలు ప్రారంభించినా నేటికీ దేశంలో 52 శాతం జనాభాకు మాత్రమే మంచినీటి సరఫరా అందుబాటులో ఉంది.చాలామంది తమ ఆదాయాన్ని వెచ్చించి ప్రైవేట్ సంస్థల ద్వారా మంచినీరు కొనుక్కుని తాగడం జరుగుతుంది. అయినప్పటికీ మంచినీరు దొరక్క, కలుషిత నీరు తాగడంవలన అనేకమంది అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. 2018 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 600మిలియన్ల మంది మంచినీరు దొరక్క సమస్యలు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. 70శాతం భూగర్భ జలం కలుషితమైంది. ప్రపంచంలో 2.45 శాతం వేల కలిగి నాలుగుశాతం మంచినీరు రిసోర్సెస్ ఉన్నా మనదేశంలో హైడ్రాలజీ మేనేజ్మెంట్ సరిగ్గా లేకపోవడంవల్ల తాగునీటి సమస్యలతో సతమతమవుతున్నాము. రాబోయే ఐదేళ్లలో మంచినీరు అందించే సామర్థ్యం పెంపొందించుకోవాలి. నదుల అనుసంధానంపై దృష్టి కేంద్రీకరించాలి. నీటికాలుష్యంపై అవగాహన కల్పించాలి. ఇక వైద్యరంగం పరిస్థితి ఈ కోవిడ్ కాలంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మన భారతదేశంలో వైద్యవిధానం ముఖ్యంగా ప్రభుత్వం వైద్యరంగంలో ఎన్ని సమస్యలు ఉన్నాయో తెలియవచ్చింది. కరోనా సమయంలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రజలు చేరి తమ ఆదాయాన్ని, కొన్ని సందర్భాల్లో అప్పులు చేసి, ఆస్తులు అమ్మి ప్రాణాలు నిలబెట్టుకోవడం కోసం ఎంత ప్రయాసపడుతున్నారో మన కళ్లముందే కదలాడుతూ ఉన్న సజీవసాక్ష్యాలు. ఆయుష్మాన్ భవ వంటి పథకాలు ప్రారంభించినా ఫలితాలు అంతంత మాత్రమే. ఆరోగ్యశ్రీ, కెసిఆర్ కిట్స్ వంటివి కొంత ఉపశమనం కలిగించినా ఇవేమీ భారత ప్రజల ఆరోగ్యానికి శాశ్వత పరిష్కారం కాదని గ్రహించాలి. సుమారు ఒక బిలియన్ భారత జనాభా 5.9 లక్షల గ్రామాల్లో నివసిస్తున్నారు. దేశంలో 1.56 లక్షల సబ్-సెంటర్లు, 25,140 పి.హెచ్.సిలు, 5481 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుఉన్నాయి. పి.హెచ్‌సిలలో 64.2శాతం హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగాఉన్నాయి. 21.8శాతం డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మార్చి31, 2021 నాటికి మంజూరు అయిన సర్జన్ పోస్టుల్లో 72.3 శాతం, గైనకాలజిస్ట్ డాక్టర్ పోస్టులు 64.2 శాతం,ఫిజిషియన్ 69.2 శాతం,చంటి పిల్లల డాక్టర్ పోస్టులు 67.1 శాతం ఖాళీగాఉండుట ద్వారా మనదేశంలో వైద్యరంగం ఎలా ఉందో అర్థంఅవుతుంది. ఇకనైనా వైద్యరంగం అభివృద్ధికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. నేటికీ గిరిజన ప్రాంతాల్లో డోలీలు ద్వారా గర్భిణీ స్త్రీలను, అనారోగ్యవంతులను సమీపవైద్యశాలలకు తరలిస్తున్నారు.ఎంతోమంది సరైనవైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కోకొల్లలు. దేశం అభివృద్ధి చెందింది అని సంబరపడుతున్నాం.కనీస సౌకర్యాలు,వసతులులేక కోట్లమంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.నిజమైన అభివృద్ధిఅంటే ప్రజల జీవితాలు మెరుగైనస్థితిలోఉండాలి. కనీస అవసరాలైన ఆహారం, నీరు, దుస్తులు,గృహవసతి, విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలి. బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి. ●

## ఆధునిక సారస్వత వైతాళికుడు రామానుజరావు

నాయకోటి సుజాత

తెలంగాణలో తెలంగాణ భాష సాంస్కృతిక పరిరక్షణకై ఉద్యమాలు జరిగాయని చెప్పడానికి నిదర్శనమే ప్రస్తుతం గోల్కొండ కోటపై ఎగిరే త్రివర్ణ పతాకమే సాక్షిగా నిలుస్తుంది. దేవులపల్లి రామానుజరావు గారు కవిగా, వక్తగా, పత్రిక సంపాదకుడిగా బహుముఖ భాషావేత్తగా, విద్యావేత్తగా, చరిత్రకారుడిగా, నిరంతరం బహుకార్య నిమగ్నులై సఫలమైన జీవనం గడిపిన చైతన్యశీలి. దేవులపల్లి రామానుజరావు 1917 ఆగస్టు 25న ఒరుగల్లు జిల్లాలోని బొల్లికుంటలో జన్మించారు. తల్లిదండ్రులు ఆండాలమ్మ, వెంకట చలపతిరావు. నాలుగో ఫారం వరకు ఇంటివద్దనే విద్యాభ్యాసం సాగింది.స్థితిమంతులైన కుటుంబ నేపథ్యం కావడం చేత మొదట్లోపాఠశాలకు వెళ్లవలసిన అవసరం కలగలేదు.నాలుగో ఫారంలో హనుమకొండలోని కాలేజ్ ఏట్ హైస్కూల్లో చేరారు. మట్టెవాడ నుండి జట్కాబండి మీద బడికి వెళ్లి రావడం అపూర్వమైన దృశ్యంగా ఉండేది. తర్వాత హైదరాబాద్ నిజాం కళాశాలలో బి.ఏలో చేరారు. అప్పుడా కళాశాల మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధమై ఉండేది. ఆ కాలంలోనే రామానుజరావుకు ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావుతోనూ, సురవరం ప్రతాపరెడ్డితోనూ సన్నిహితమైన పరిచయం ఏర్పడింది. వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వచ్చినప్పుడల్లా వారిని కలుసుకుంటూ ఉండేవారు. చిన్నప్పుడు కాళోజీ నారాయణరావు పాఠశాలలో సహధ్యాయి. చిన్ననాడే భాషాసాహిత్యం పట్ల అపారమైన అభిరుచి ఏర్పడి కవితా వ్యాసంగం ప్రారంభించాడు. గోల్కొండ పత్రికలలో వ్యాసాలు రాసి ప్రచురించేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత న్యాయశాస్త్రాన్ని అభ్యసించాలా, వ్యవసాయం చూసుకోవాలా అని ఆలోచిస్తూ కొంత విరామం తీసుకున్నారు. ఆ సమయంలోనే కవిత్వంపైన వ్యాసరచనలపై అభివృద్ధికి పదును పెట్టుకునే అవకాశం లభించింది. మొట్టమొదటి వ్యాసం గోల్కొండ అర్ధవార పత్రికలో ప్రచురితమైంది. అది చూసిన మాడపాటి వారు 'మిత్ర వర్యా!' అని సంబోధిస్తూ మాడపాటి వారిని కలుసుకొమ్మని లేఖ రాయడంతో ఎంతో సంతోషించారు. వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చి కలుసుకోగా ఆయన చూపిన ఆదారపూర్వక వాత్సల్యం రామానుజరావును ముగ్ధున్ని చేసింది. సాహిత్య సాంస్కృతిక రంగాలకు జీవితాన్ని అంకితం చేయడానికి ఆ ఘటన ప్రేరణనిచ్చిందని రామానుజరావు చెప్పుకున్నారు. 1942లో తెలంగాణ పేరుతో వచ్చిన ఒక దినపత్రికకు సంపాదకత్వ వర్గంలో చేరమని కోరుతూ మాడపాటి వారు లేఖరాశారు. అయితే అప్పటికే నాగపూర్‌లోని న్యాయ కళాశాలలో చేరడంవల్ల ఆ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారు. నిజానికి నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పుడే రామానుజరావుకు సాహిత్యంపై గాఢమైన అభినివేశం ఏర్పడింది. భావకవుల రచనలంటే ఆ రోజుల్లో సాహిత్య విద్యార్థులకు ఎంతో మక్కువ. రామానుజరావు కూడా భావ కవిత్వాన్ని బాగా చదివారు. ముఖ్యంగా ముద్దుకృష్ణ 'వైతాళికులు' బాగా ఆకర్షించింది.



నేడు రామానుజరావుగారి జయంతి

రాయప్రోలు సభలకు హాజరవుతూ ఆయన కవిత్వాన్ని అభిమానించేవారు. రామానుజరావు కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రణయ కవిత్వం స్వాతంత్రోద్యమం రెండూ ఆయనను ప్రభావితం చేశాయి. 1942-44 మధ్య నాగపూర్ న్యాయ కళాశాలలో చదువుతున్న కాలంలో రాసిన కవిత్వం పచ్చతోరణం పేరుతో 1953లో ప్రచురితమైంది. నాగపూర్‌లో చదువుతున్నప్పుడు స్వాతంత్రోద్యమాన్ని దగ్గరనుండి చూసి స్ఫూర్తి పొందారు. గాంధీజీ దర్శనం వార్ధాలో లభించింది. తల్లావఝ్జల, పింగళి, మల్లపల్లి, వేటూరి మధువా పంతుల మొదలైన కవి పండితుల ప్రశంసలు లభించడంతో రామానుజరావుకు కవిగా ఎంతో పేరు వచ్చింది.అదేకాలంలో అనేక పత్రికలకు వ్యాసాలు రాశారు. నిజాం రాష్ట్రంలో తెలుగువారు, కన్నడీకులు మరాఠీలు కలిసి ఉన్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాల్లో తెలుగువారే అధికం. తెలుగు మాట్లాడే వారే 90శాతం మంది ఉండేవారు. పాఠశాలలుతక్కువ. అక్షరాస్యత మరీ తక్కువ. మొత్తం జనాభాలో ఉర్దూ భాషీయులు పది శాతం అయినను నిజాం రాజు ఉర్దూను అధికార భాషగా అమలుపరిచారు. తెలుగు చదివే అవకాశాలు లేవు. ప్రోత్సాహం అంతకంటే లేదు. పైగా తెలుగు చదవడం, మాట్లాడడం ఒకనేరం అన్నట్లుగా చూసేవారు. హిందువుల వేషధారణ, ఇండ్లలో మాట్లాడేది కూడా ఉర్దూలోనే అలాంటి పరిస్థితుల్లో తెలుగును నిలబెట్టేందుకు 1943 మే 23న ఆంధ్ర సారస్వత పరిషత్తు ఏర్పడింది. తొలిఅధ్యక్షులు లోకనంది శంకర నారాయణరావు. మలి అధ్యక్షులు సురవరం ప్రతాపరెడ్డి. నాగపూర్ నుండి వచ్చాక రామానుజరావు గారు పరిషత్తులో సభ్యునిగా చేరారు. పరిషత్ మొదటి వార్షిక సభలు తెలంగాణ తెలుగు ఆత్మ గౌరవ ప్రదర్శనలు జరిగాయి. 1946లో రామానుజరావు మిత్రుల ప్రోద్బలంతో వరంగల్ నుంచి 'శోభ' అనే సాహిత్య పత్రికను ప్రారంభించారు. దీనికి సురవరం, మాడపాటి, కాళోజి, పొట్లపల్లి రామారావు వంటివారు ఎంతగానో తోడ్పాటును అందించారు. ఆ పత్రికలలో సురవరం ప్రతాపరెడ్డి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'ప్రచురితమైంది. ఆ గ్రంథానికి సురవరం గారికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది. తెలుగువారికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందించిన తొలి పురస్కారం. శోభపత్రిక ఒక సంవత్సరం నడిచి ఆగిపోయింది. తిరిగి 1948లో పోలీసు చర్య తర్వాత పునరుద్ధరణ జరిగి కొంతకాలం నడిచింది. 1926లో అర్ధవార పత్రికగా గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక అభ్యుదయానికి గోల్కొండ పత్రిక ద్వారా ప్రతాపరెడ్డిగారు చేసిన కృషిమహోన్నతమైంది.తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాన్ని ఈ పత్రిక ద్వారా నడిపారు. ఈ పత్రికకు దేవులపల్లి రామానుజరావు చిరకాలం రచనలు అందించారు.గోల్కొండ పత్రికలో రామానుజరావుగారు అందించిన వ్యాసాలు ఒక చరిత్రకారుడిగా సంక్షిప్తమైనవి, నిస్పాక్షికమైనవి, ప్రామాణికమైనవి, చరిత్ర గమనానికి అవి వ్యాఖ్యానాలు. పరిశోధకులకు జ్ఞాన భాండాగారాలు. 20వ శతాబ్దంలో ఐదు దశాబ్దాలపాటు తెలంగాణను కేంద్రంగా చేసుకొని యావత్ తెలుగు నేలలు సమున్నత వ్యక్తిత్వంతో భాసించిన దేవులపల్లి రామానుజరావు సమస్త నిర్వహణలో సాహిత్యవికాస ఉద్యమంలో సవ్యసాచిగా వెలుగొందారు. ఆధునిక తెలుగు సాహిత్యానికి 20వ శతాబ్ది స్వర్ణయుగమైతే ఆ బంగారం పండడంలో నీరుపోసి పెంపు చేసిన రైతుపాత్ర రామానుజరావుది. తెలంగాణ వైతాళికుల్లో అగ్రాసనాన నిలవదగిన వారిలో రామానుజరావు ఒకరు. తెలంగాణ సాంస్కృతిక రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో అగ్రగణ్యులు. రామానురావు ఆయన పెంచి పెద్ద చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్తు నేటికీ పచ్చగా వర్ధిల్లుతూ ఆయన స్మృతిని పచ్చగా కాపాడుతున్నది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 28న ట్విన్‌టవర్స్ కూల్చివేత

## మధ్యాహ్నం 2.30 గంటలకు కూల్చివేత షురూ

## 3700 కిలోల పేలుడు పదార్థం వినియోగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించారని, యుపి అపార్టుమెంట్ల చట్టం పరిధిలో అన్నింటినీ అతిక్రమించారని అలహాబాద్ హైకోర్టు ఈ ట్విన్ టవర్లను కూల్చివేయాలన్న ఉత్తర్వులను సుప్రీంకోర్టు కూడా సమర్థించడంతో వచ్చే ఆదివారం ఈ రెండు భారీ భవంతులను కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ రెండింటిని కూల్చివేస్తామని అధికారులు తెలిపారు. నోయిడా ప్రాంతంలో ఢిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతంలో నిర్మించిన ఈ రెండు భవంతులు వంద మీటర్ల ఎత్తుతో ఉన్నాయి. కుతుబ్‌మీనార్‌కంటే ఎక్కువ ఎత్తులో ఉన్నాయి. మొత్తం 857 ఫ్లాట్లు ఉంటే వీటిలో 600 వరకూ విక్రయించారు. నిర్మాణసంస్థ సూపర్‌టెక్ సుప్రీం కోర్టును ఆశ్రయించినా వారికి న్యాయంజరగలేదని ఆరోపిస్తోంది. పదేపదే వాయిదాలుపడుతూ వచ్చిన ఈ కూల్చివేత చివరకు ఈనెల 28వ తేదీ పూర్తిచేయాలనినిర్ణయించింది. అలాగే కంపెనీ కూడా ఫ్లాట్లయ బయ్యర్లకు మూడునెలల్లోపు వసూలుచేసిన మొత్తం తిరిగి చెల్లించాలని ఆదేశించింది. కూల్చివేతకు 3700 కిలోల పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు. మూడు వారాలనుంచి ఈ టవర్ల కూల్చివేతకోసం పేలుడు సామగ్రిని ఏర్పాటుచేస్తున్నారు. ఎడిఫైస్ ఇంజనీరింగ్ సంస్థ ఈ కూల్చివేతకు ఒప్పందంచేసుకుంది. 26వ తేదీకల్లా ఛార్జింగ్ ప్రక్రియ పూర్తి అవుతుందని, ఆగస్టు 28వ తేదీ నిర్దేశిత గడువులోపే కూల్చివేసేందుకు నిర్ణయించినట్లు ఎడిఫైస్ అధికారి ఒకరు తెలిపారు. ఎమరాల్డ్‌కోర్టు, ఎటిఎస్ విలేజ్ సొసైటీ ప్రాంతాల్లోనివారికి ఈ పేలుడు తీవ్రత ప్రభావంచూపిస్తుంది. ఆదివారం వీరందరిని ఖాళీచేయాలని విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. 2500వరకూ ఉన్న వాహనాలను కూడా తొలగించారు. అత్యవసర సర్వీసులను 28వ తేదీ అందుబాటులో ఉంచుతున్నారు. ట్విన్ టవర్లకు 450 మీటర్ల చుట్టూ సరిహద్దును గీసామని, ఈ సరిహద్దును దాటి ఏ వ్యక్తి, వాహనం, లేదా జంతువులను కూడా లోనికి ప్రవేశించనీయబోమన్నారు. అలాగే డ్రోన్లు కూడా కూల్చివేతరోజున ఎగిరేందుకు అనుమతించబోని ఎడిఫైస్ సంస్థ వివరించింది. మధ్యాహ్నం 2.15నుంచి 2.45 గంటలవకూ ట్రాఫిక్‌ను కూడా నిలిపివేస్తున్నారు. కూల్చివేత ద్వారా ఈ ట్విన్ టవర్లనుంచి మొత్తం 35వేల క్యూబిక్ మీటర్ల శిథిలాలు వస్తాయి. ఎక్కువ భాగం భవనం బేస్‌మెంట్‌లోనే ఉంచుతామని, మిగిలిన మొత్తాన్ని శాస్త్రీయపద్ధతుల్లోనే ఒక నిర్మానుష్యప్రాంతానికి నోయిడా పరిధిలోని ప్రాంతానికే తరిస్తామని ఎడిఫైస్ సంస్థ నిర్వాహకులు తెలిపారు.



# ఆరోగ్యసంరక్షణతో ఆధ్యాత్మికత అనుసంధానం



## హర్యానా ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

**చండీఘడ్, ఆగస్టు 24:** వైవిధ్యభరితమైన విభిన్న జీవనశైలి ఉన్న భారతదేశంలో ఆరోగ్యం, ఆధ్యాత్మికత రెండు ఒకదానికి ఒకటి అనుసంధానం అయి ఉన్నాయని భారత్‌లో చికిత్స ఒక సేవ అని ఆరోగ్యం ఒక స్వచ్ఛంద సంస్థ అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో 2600 పడకల అత్యాదునిక అమృత ఆసుపత్రిని ప్రారంభించిన తర్వాత ప్రధానిమోడీ మాట్లాడుతూ నిజమైన అభివృద్ధిఅనేది ప్రతి ఒక్కరికీ చేరుతుందని అన్నారు. కోటి చదరపు అడుగుల విస్తీర్ణంలో రు.ఆరువేల కోట్ల భారీ వ్యయంతో ఈ ఆసుపత్రిని నిర్మించారు. ప్రారంభోత్సవ సభలో మోడీ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ఆదునికత, ఆధ్యాత్మికత, సాంకేతిక పరిజ్ఞానం సమ్మేళనంతో ఉద్భవించిందని, అవసరమైన రోగులకు అందుబాటులో, సరసమైన చికిత్స మాధ్యమంగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మప్రేమ, కరుణసేవ త్యాగానికి ప్రతిరూపమని, ఆమె భారత దేశ ఆధ్యాత్మిక సాంప్రదాయానికి చోదకశక్తి వంటివారని మోడీ పేర్కొన్నారు. భారత్‌లోని సేవ, వైద్యం యొక్క గొప్పదనాన్ని ప్రస్తావించిన ప్రధాని భారత్‌లో ఆరోగ్యం ఆధ్మాతికత రెండూ ఒకదానికొకటిముడిపడి ఉన్నాయన్నారు. భారత్‌లో వైద్యశాస్త్రం వేదంగా ఉందని, మన వైద్యశాస్త్రానికి ఆయుర్వేదం అన్నపేరుకూడా పెట్టుకున్నామని, శతాబ్దాలుగా బానిసత్వంలో ఉన్న కష్టకాలంలోకూడా భారత దేశం తన ఆధ్యాత్మిక సేవా వారసత్వాన్ని విస్మరించలేదని అన్నారు. మేడిన్ ఇండియా కొవిడ్ వ్యాక్సిన్‌లపై వచ్చిన విషప్రచారాన్ని మతపెద్దలే కొట్టిపారేసారని, సమాజంలోని మతపెద్దలు, ఆధ్యాత్మిక గురువులు కలిసి పుకార్లను పట్టించుకోవద్దని చేసిన ప్రచారం వల్లనే ఇతర ప్రపంచదేశాలకు ధీటుగా భారత్‌లో కొవిడ్‌ను నియంత్రించుకోగలిగామని అన్నారు. ఇతరదేశాల తరహాలో కరోనా టీకాపై ప్రజలకు సందేహాలు రాలేదని, వచ్చినా వాటిని పట్టించుకోలేదని అందరూ టీకాలు తీసుకున్నారని ఆయన అన్నారు. దేశంలో సాంప్రదాయ విజ్ఞానంపై విశ్వాసం పెరుగుతోందని, దేశంలోని ఆరోగ్యసంరక్షణ వ్యవస్థలోనే ఈ మార్పు కనిపిస్తున్నదన్నారు. యోగాకు నేడు ప్రపంచ ఆమోదం లభించిందని, వచ్చే ఏడాది మనం ప్రపంచ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం నిర్వహించుకుంటున్నామని మోడీ పేర్కొన్నారు. 130 ఎకరాల విస్తీర్ణం, కోటి చదరపు అడుగుల వైశాల్యంతో ఈభవనాలనునిర్మించారు. అంతేకాకుండా ఒక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా ప్రారంభించారు. దశలవారీగా వచ్చే ఐదేళ్లలో పూర్తిస్థాయికి అమృత ఆసుపత్రి ఆధునీకరించబడుతుందని, మొత్తం 81 స్పెషాలిటీ విభాగాలు ఈ అమృతా ఆసుపత్రిలో ఉంటాయని వివరించారు. 14 అంతస్తుల్లో భవనాలున్నాయి. ఆవరణలోనే వైద్యకళాశాల కూడా ఉంది. పరిశోధనలకు ఏడంతస్తుల బ్లాక్‌ను నిర్మించారు. గ్యాస్ట్రోసైన్సు, మూత్రపిండాల శాస్త్రవిజ్ఞానం, ఎముకల వ్యాధులు, ప్రమాద బాధితులకు వైద్యం, మార్పిడి శస్త్రచికిత్సల విభాగం, మాతా శిశుసంరక్షణ విభాగాలతో అత్యాధునిక రీతిలో నిర్మించిన మాతా అమృతానందమయిని ఈ సందర్భంగా ప్రధానిమోడీ ప్రశంసించారు. ఈకార్యక్రమంలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, మాతా అమృతానందమయి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. బానిసత్వ ఆలోచనలను సంకెళ్లను తెంచుకుని ముందుకురావాలని, అప్పుడే మార్పు శరవేగంగా సంభవిస్తుందని మోడీ అన్నారు.



## ట్రాఫిక్‌జరిమానా వేసారని పోలీస్ స్టేషన్‌కు పవర్‌కట్!

**లక్నో,ఆగస్టు 24:** ట్రాఫిక్‌పోలీసులు ఒక కాంట్రాక్టు లైన్‌మాన్‌కు జరిమానా విధించడంతో ఆగ్రహంతో ఆ పోలీసు స్టేషన్‌కు విద్యుత్‌ను కట్‌చేసిన వైనం వెలుగులోకి వచ్చింది. హెల్మెట్ ధరించలేదని జిల్లాట్రాఫిక్ అధికారులు ఆతనికి ఆరువేల రూపాయలు జరిమానా వేసారు. అధికారిక జరిమానా టూవీలర్ హెల్మెట్ లేకుంటే రెండువేలు మాత్రమే అయితే ఆరువేల రూపాయలు ఎందుకు విధించారో తెలియడంలేదని లైన్‌మాన్ వాపోయాడు. దీనిపై ఆలైన్‌మాన్ కూడా తక్కువేమీ తినలేదు. వెంటనే పోలీస్ స్టేషన్‌నుంచి విద్యుత్ బిల్లుల బకాయిలు పేరుకునిపోయాయయని అధికారుల ఆదేశాలమేరకు పవర్‌కట్‌చేస్తున్నట్లుప్రకటించి పోలీస్ స్టేషన్‌కు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి థానాభవన్‌పోలీస్ స్టేషన్‌కు పవర్‌కట్‌చేసాడు. ఈ పోలీస్‌స్టేషన్‌నుంచే వేలల్లో తమకు బకాయిలుపేరుకున్నాయని చెప్పాడు. లైన్‌మాన్ మెహతాబ్‌మ ఆట్లాడుతూ హెల్మెట్ వాడనందుకు ట్రాఫిక్‌పోలీసులు తనను నిలిపి ప్రశ్నించారని, మరోసారి ఇలా చేయనని పోలీసులను వేడుకున్నా వినకుండా తనకు భారీ జరిమానా వేసారని ఆరోపించాడు. పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్న తనపై ట్రాఫిక్‌పోలీసులు భారీ జరిమానా విధించి ప్రతాపం చూపించారని, అందుకే తాను పవర్‌కట్‌చేసినట్లు చెప్పాడు. అయితే పోలీసులు మాత్రం భారీ మొత్తాలు పంపిస్తూ విద్యుత్‌శాఖ ప్రజలను పోలీసులను కూడా లూటీచేస్తోందని ఆరోపించాడు. మెహతాబ్‌కు ఆరువేల రూపాయలు చలానా వేసామని, ఆతని నెలవారీజీతం ఐదువేలు అయితే ఆరువేలు జరిమానా ఎలా చెల్లిస్తానని మెహతాబ్ ప్రశ్నించాడు. తనకు జరిమానాలు విధించడం చూసిన అనేక మంది టూవీలరు వాహనదారులు అక్కడినుంచి పరారయ్యారని మెహతాబ్ చెప్పుకొచ్చాడు.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు కోట్లు ఎరవేస్తున్న బిజెపి




**నలుగురు ఆప్ ఎమ్మెల్యేలు, ఎంపి సంజయ్ సింగ్ ధ్వజం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** రాజధానిలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీని విచ్ఛిన్నంచేసి ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఎమ్మెల్యేలకు కేంద్రంలోని బిజెపి కోట్లు ఎరవేస్తోందని ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఉచితాలు ఆఫర్‌చేస్తూ లేదంటే మనీష్‌సిసోడియాలాగే కేసులు ఎదుర్కొనండి అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు ఆరోపించారు. ఆమ్ ఆద్మీపార్టీని వీడినపక్షంలో తనకు సిఎం పోస్టు ఇస్తామన్నారని, అలాగే అన్ని కేసులను విత్‌డ్రా చేస్తామన్న ఆఫర్‌కూడా ఇచ్చారని రెండురోజులక్రితమే డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా వెల్లడించారు. ఈ ఆరోపణలు ప్రత్యారోపణలు ముగియకముందే పార్టీ నేత అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ కొందరు ఎమ్మెల్యేలు తనవద్దకు వచ్చారని, వారిని బిజెపినేతలు, కేంద్రంలోని హైకమాండ్ ప్రతినిధులు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ఆప్ జాతీయ ప్రతినిధి రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్‌మాట్లాడుతూ అజయ్‌దత్, సంజీవ్‌ఝా, సోమనాథ్‌భర్తి, కుల్‌దీప్ లాంటి ఎమ్మెల్యేలను బిజెపి సంప్రదింపులు జరిపి తమతో కలిసి వస్తే 20 కోట్లు ఇస్తామని, ఇతర ఎమ్మెల్యేలను కూడా వెంటబెట్టుకుని వస్తే 25 కోట్లు ఆఫ్ ఇచ్చారని లేనిపక్షంలో సిసోడియాలాగే కేసులు ఎదుర్కొనాల్సి వస్తుందని బెదిరించారన్నారు. ఢిల్లీలో బుధవారం విద్యుత్ బస్సులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ ఆఫర్లపై ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసేంతవరకూ ఢిల్లీలోని ఆప్ ఎమ్మెల్యేలు, ఎంపిలు పార్టీ నాయకులు, మంత్రులపై సిబిఐ, ఇడి, ఐటి ఇతరత్రా ప్రభుత్వ దర్యాప్తుసంస్థల దాడులు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి కసరత్తులు ముమ్మరంచేసిందని, అలాగే పార్టీనిసైతం విచ్ఛిన్నంచేసేందుకు బిజెపి ఎత్తుగడలు వేస్తోందని సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆప్‌నేతల ఆరోపణలపై బిజెప ఇప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ కేజ్రీవాల్ పార్టీ నిరంతరం ట్రైలర్లు విడుదలచేస్తుందని, పూర్తిస్థాయి చిత్రం మాత్రం ఎప్పుడూ విడుదలకాదని, తమ పార్టీ వారిని విచ్ఛిన్నం చేసే కుట్రచేస్తోందని చెపుతున్నారని, అయితే ఆప్ నేతలే బిజెపి నేతలవద్ద మాట్లాడిన తీరుపై ఆడియోక్లిప్‌లున్నాయని, వాటిని బిజెపి ఎప్పుడూ విడుదలచేయలేదని అన్నారు. సరైన సమయంలోనేనే విడుదలచేస్తుందని అన్నారు. మీడియా సమావేశంలో పాల్గొన్న నలుగురు ఎమ్మెల్యేలు కూడా తమతో బిజెపి నేతలు ఎలా సంప్రదింపులు జరిపిందీకూడా వివరించారు. మనిష్‌సిసోడియాతోపాటు ఆప్ ఎమ్మెల్యేలపై ఇపుడు ఆపరేషన్ లోటస్ కొనసాగిస్తోందని ఆరోపించారు. అయితే ఈ ఆపరేషన్ బోగస్ ఆపరేషన్ అవుతుందని వారు ఎద్దేవాచేసారు. రాష్ట్రాల్లో ఇదే తీరులోప్రభుత్వాన్ని కూల్చివేసారని, కానీ ఇది ఢిల్లీ అని ఇక్కడి ప్రజలు కేజ్రీవాల్‌ను తమ ఛాయిస్‌గా ఎన్నుకున్నారని సంజయ్‌సింగ్ ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాలను హెచ్చరించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఈ అంశాన్ని చర్చించనున్నట్లు ఆప్ కన్వీనర్ తెలిపారు.

అవసరమైతే సామదాన బేద దండోపాలయాలతో తమ పార్టీ ఎమ్మెల్యేలను బిజెపి బెదిరింపులకు గురిచేస్తోందని డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా హెచ్చరించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 10,649, మృతులు 36

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,68,195

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 10,649కేసులు నమోదయ్యాయి. 36 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,68,195కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,44,301మంది కోలుకోగా 96,506మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,452కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,87,476కి చేరగా, 79,26,918మంది వరకు కోలుకున్నారు. 1,48,203మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,46,217కి చేరింది. అందులో 66,67,620మంది కోలుకున్నారు. 70,723మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,43,564కి చేరింది. అందులో 39,92,637మంది కోలుకున్నారు. 40,218 మంది మరణించారు.

## బైడెన్ కార్యవర్గంలో 130 మందికిపైగా భారతీయులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కార్యవర్గంలో 130 మందికిపైగా భారతీయులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ఆ దేశంలో సుమారు 1 శాతం ఉన్న ఇండో, అమెరికన్లకు ఈ స్థాయిలో అధ్యక్ష కార్యవర్గంలో ప్రాతినిథ్యం లభించడం విశేషం. ట్రంప్‌కంటే ఎక్కువ మంది భారతీయులకు తన కార్యవర్గంలో స్థానం కల్పిస్తానన్న బైడెన్ ఎన్నికల హామీ నెరవేరినట్లయింది. గతంలో ట్రంప్ కార్యవర్గంలో 80 మందికి స్థానం లభించింది. అంతకుముందు ఒబామా కార్యవర్గంలో ఎనిమిదేళ్ల కాలంలో 60 మంది ఇండో, అమెరికన్లు కొలువుదీరారు. ఈ విషయాన్ని 'ఇండియాస్‌పొర సంస్థ' నిర్ధారించింది. ఇండో, అమెరికన్లు సేవా తత్పరత నిండిన వ్యక్తులు. ప్రైవేటు రంగాల కంటే ప్రభుత్వ రంగాల్లో సేవలు అందించాలనే ఉత్సాహంతో ఉంటారు. అమెరికాలో మన భారతీయుల విజయాలకు గర్వించాలి అని సిలికాన్‌వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్ట్ ఎంఆర్ రంగస్వామి అన్నారు. ఆయన ఇండియాస్‌పొర సంస్థకు అధిపతిగా ఉన్నారు. ఈ సంస్థ అమెరికాలో భారత మూలాలు ఉన్న కీలక వ్యక్తుల వివరాలు సేకరిస్తుంది.



బైడెన్ ప్రసంగాల రచయిత వివేక్‌రెడ్డి, కొవిడ్ 19 విషయంలో సలహాదారు డాక్టర్ ఆశీష్ ఝా, క్లైమెట్ పాలసీ సలహాదారు సోనియా అగర్వాల్, క్రిమినల్ జస్టిస్‌పై ప్రత్యేక సలహాదారు చిరాగ్ బయాన్స్, పర్సనల్ మేనేజ్‌మెంట్ హెడ్ కిరణ్ అహూజ, సీనియర్ అడ్వైజర్ నీరా టండన్ వంటి వారు ఉన్నారు. గత వారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అమెరికాలోని భారత రాయబారి తరణ్ జీత్‌సింగ్ సంధు నిర్వహించిన కార్యక్రమానికి బైడెన్ కార్యవర్గంలో కీలక స్థానాల్లో ఉన్న భారతీయులు అందరూ హాజరయ్యారు. రొనాల్డ్ రీగన్ తొలిసారి భారతీయులను అధ్యక్ష కార్యవర్గంలోకి తీసుకోవడం మొదలుపెట్టారు. ఇక పలు రాష్ట్రాల్లో వివిధ చట్టసభల్లో దాదాపు 40 మంది ఇండో, అమెరికన్ భారతీయులు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరిలో అమెరికా ప్రతినిధుల సభ సభ్యులు కూడా ఉన్నారు. ఇక దాదాపు 20 మంది భారతీయులు అమెరికాలోని టాప్ కంపెనీల్లో కీలక పోస్టుల్లో ఉన్న విషయం తెలిసిందే.

## రాజకీయ పార్టీలన్నీ ఉచితాలవైపే



**సిజెఐ ఎన్వీరమణ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారతీయ జనతాపార్టీతో సహా రాజకీయ పార్టీలన్నీ ఉచిత హామీల పక్షంవైపే ఉన్నాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ అన్నారు. అందుకే ఏవి ఉచితాలో ఏవి సంక్షేమ పథకాలో తేల్చేందుకు న్యాయవ్యవస్థ జోక్యంచేసుకోవాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికలవేళ ఉచిత హామీలిచ్చే పార్టీల గుర్తింపును రద్దుచేయాలంటూ దాఖలయిన వ్యాజ్యంపై జస్టిస్ రమణ, జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ సిటి రవికుమార్‌ల ధర్మాసనం విచారణచేపట్టింది. ఉచితాలు అందరికీ కావాల్సిందే. పార్టీలు ఈ విషయమై ఒక్కొతాటిపై ఉన్నాయని, అందుకే ప్రజల్లో విస్తృతంగా చర్చజరగాలన్న ఉద్దేశ్యంతోనే న్యాయవ్యవస్థ జోక్యం అనివార్యం అయిందని రమణ అన్నారు. ఉచితాలపై డిఎంకె చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వాళ్లతీరు దురదృష్టకరమని తెలివితేటలు ఏ ఒక్క వ్యక్తికో, పార్టీకో పరిమితం కాదని గుర్తుంచుకోవాలని డిఎంకె తరపు న్యాయవాదికి చురకలు అంటించారు. ఉచితాలపై వస్తున్న విమర్శలను ఒక నిర్దిష్టమైన ప్రత్యేక వ్యవస్థద్వారా పరిష్కరించాలని సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్ అన్నారు. వీటి కట్టడికి కేంద్ర ఆర్థిక సంఘం పర్యవేక్షణలో చట్టబద్ధమైన అధికారాలతో ఓప్యానెల్‌ను ఏర్పాటుచేయాలి. ఉచితాలు బడ్జెట్‌లో మూడుశాతం మించకుండాచూడాలని ఒకవేళ మించితే తర్వాత ఏడాదిలో ఆ రాష్ట్రాలకు ఆర్థికసంఘం కేటాయింపులు తగ్గించాలని సూచించారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పేదలకు సైకిళ్లకూడా ఇస్తున్నట్లు తెలిపారు. సంక్షేమపథకాలను ఎవ్వరూ వద్దనరని టివిల వంటివాటిని ఉచి తంగా పంచడంపైనే అభ్యంతరాలున్నాయని కేంద్రం తరపున సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా అన్నారు. ఉచిత పథకాలకు నిధులెలా సమీకరిస్తారన్నది ఎన్నికల మేనిఫెస్టో లోనే పార్టీలు స్పష్టంగా చెప్పాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు డిమాండ్‌చేసారు.

## జార్ఖండ్ సిఎం సన్నిహితుడి ఇంట్లో ఇడి సోదాలు

## రెండు ఎకె47 తుపాకులు సీజ్



**రాంఛీ, ఆగస్టు 24:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు రాంఛీలో బుధవారం విస్తృత సోదాలు నిర్వహించారు. ప్రేమ్ ప్రకాశ్ అనే వ్యక్తి ఇంట్లో రెండు ఎకె47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈయన జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్‌కు సన్నిహితుడు కావడం చర్చనీయాంశమైంది. ప్రేమ్ ప్రకాశ్ ఈ ఆయుధాలు అక్రమంగా కలిగి ఉన్నారా? అనే విషయంపై మాత్రం ఇడి అధికారులు స్పష్టత ఇవ్వలేదు. వీటిని సీజ్ చేసి విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. రూ.100 కోట్ల మైనింగ్ కుంభకోణానికి సంబంధించి ఇడి అధికారులు బుధవారం జార్ఖండ్, బీహార్, తమిళనాడు, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 20 చోట్ల తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం కస్టడీలో ఉన్న సిఎం సన్నిహితుడు పంకజ్ మిశ్రా, బచ్చు యాదవ్‌లు ఇచ్చిన సమాచారం మేరకు అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. పంకజ్ మిశ్రా, అతని సన్నిహితుల నివాసాల్లో ఇడి అధికారులు జులై 8నే దాడులుచేశారు. మొత్తం 19 చోట్ల సోదాలు చేశారు. మార్చిలోనే వీరిపై మనీలాండరింగ్ కేసు నమోదుచేశారు. అక్రమంగా ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. మైనింగ్ స్కామ్‌కు సంబంధించి ఇడి అధికారులు ఇప్పటికే పలు ఆధారాలు సేకరించారు. సోదాల్లో కీలకమైన పత్రాలు, బ్యాంకు బ్యాలెన్స్‌కు సంబంధించిన వివరాలు లభించాయి. అయితే ప్రేమ్ ప్రకాశ్ ఇంట్లో లభించిన ఎకె 47 తుపాకుల విషయంపై ఆయన గానీ, సిఎం సోరెన్ గానీ స్పందించలేదు.



## నితీశ్ ప్రభుత్వం పైచేయి

## బెట్టువీడిన బిజెపి నేత

## స్పీకర్ పదవికి రాజీనామా

**పాట్నా, ఆగస్టు 24:** బీహార్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని జనతా దళ్ (యునైటెడ్-రాష్ట్రీయ జనతాదళ్ సంకీర్ణ ప్రభుత్వం బల పరీక్షను నిరూపించుకోవడానికి సమాయత్తమవుతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. స్పీకర్ విజయ్ కుమార్ సిన్హా తన పదవికి రాజీనామాచేశారు. బల పరీక్ష అరగంట ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది. నిజానికి తన పదవికి రాజీనామా చేయడానికి విజయ్ కుమార్ సిన్హా తొలుత అంగీకరించలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాను రాజీనామా చేయబోనంటూ మొండికేశారు. బిజెపికి చెందిన సీనియర్ శాసన సభ్యుడాయన. జెడియు-ఆర్జేడీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడానికి ముందు నుంచీ గట్టిగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఈ పొత్తు పట్ల గతంలో ఘాటు వ్యాఖ్యలు కూడా చేశారు.

బిజెపికి చెంది ఎమ్మెల్యే స్పీకర్ స్థానంలో ఉండడం వల్ల నిరూపణ సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.

## ప్రతి పదిలక్షల జనాభాలో 77 వేలమందికి కరోనా

## ప్రపంచంలో 60.27 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు

## 64.77 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 24:** ప్రపంచదేశాల్లో కరోనా రోజురోజుకూ వ్యాప్తిచెందుతోంది. గడచిన 24 గంటల్లో 4.84 లక్షలమందికి సోకిన మహమ్మారి వైరస్ ప్రతి పదిలక్షలమందిలో 77,322 మందికి సంక్రమిస్తోంది. అలాగే 831 మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 60.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.77 లక్షలమంది చనిపోయారు. మరో 43,826 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.87 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.03 కోట్లమందికి కరోనాసోకింది. వారిలో 18.96 లక్షలమంది చనిపోయారు. 9358 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.36 కోట్లకుపైబడితే మరో 47.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.18 లక్షలమంది చనిపోయారు. మరో 9635 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.09 కోట్లమందికి కరోనాసోకి 14.61 లక్షలమంది చనిపోయారు. మరో 13,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## యువత ఆకాంక్షలను విస్మరిస్తున్న కాంగ్రెస్



**రాజీనామాచేసిన యువనేత జైవీర్ షెర్గిల్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** కాంగ్రెస్ నాయకుడు జైవీర్ షెర్గిల్ పార్టీకి రాజీనామా చేస్తున్నటు ప్రకటించారు. పార్టీలో నిర్ణయాత్మక కీలకశక్తులకు నిస్తేజం ఆవహించిందని, యువత ఆకాంక్షలకు అనుగుణంగా లేవని ఆయన విమర్శించారు. గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురునేతలు కూడా ఏడాదికాలంగా తాను కలవాలని ప్రయత్నించినా తిరస్కరిస్తూ వచ్చారన్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలు కాంగ్రెస్ పార్టీ నిర్ణయాత్మక శక్తులకు తెలియడంలేదని, రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీలకు కొంత సమయం ఇస్తే తాను వచ్చి వివరిస్తానని ఏడాదికాలంగా కోరుతున్నానని, అయితే ఇప్పటికి కూడా వారు ఎలాంటి సానుకూలత వ్యక్తంచేయలేదని జైవీర్ షెర్గిల్ ఆరోపించారు. గడచిన ఎనిమిదేళ్లలో కాంగ్రెస్ పార్టీనుంచి తానేమీ తీసుకోలేదని, పార్టీకే పూర్తిసమయం వెచ్చించానన్నారు. ఇపుడు ప్రజలముందు తలవంచేపరిస్థితిని పార్టీనాయకత్వం తెచ్చిందని, ఇలాంటిపరిస్థితులను తాను భరించలేనని షెర్గిల్ స్పష్టంచేసాడు.

# ప్రతిపక్ష నేతల నివాసాలపై సిబిఐ మెరుపుదాడులు

**పాట్నా, ఆగస్టు 24:** మొన్నటికి మొన్న ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుల నివాసాలపై కేంద్రీయ దర్యాప్తు సంస్థ, సిబిఐ అధికారులు దాడులు కొనసాగించారు. ఏకంగా ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై కేసులు నమోదు చేశారు. కొందరు సీనియర్ ఐఎఎస్ అధికారులనూ వదల్లేదు. మద్యం పాలసీ కుంభకోణంలో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలను ఎదుర్కొంటోన్న ఎక్సైజ్ కమిషనర్ అరవ గోపీకృష్ణ సస్పెండ్ అయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఈ కేసులో జోక్యం చేసుకుంది. ఈ పరిణామాల మధ్య ఇప్పుడు తాజాగా సిబిఐ అధికారులు బీహార్, జార్ఖండ్‌పై దృష్టిపెట్టారు. రాష్ట్రీయ జనతదళ్ నాయకుల నివాసాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఒకవంక అధికార జనత దళ్-ఆర్జేడీ ప్రభుత్వం బల నిరూపణ కోసం సమాయత్తమవుతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో సిబిఐ అధికారులు దాడులకు పూనుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్జేడీ శాసన మండలి సభ్యులు సునీల్ సింగ్, సుబోధ్ సహాయ్‌ల నివాసంపై బుధవారం తెల్లవారు జాము నుంచీ ఈ దాడులు కొనసాగుతున్నాయి. వారిద్దరితో పాటు ఆర్జేడీ సీనియర్ నాయకులు అష్ఫక్ కరీం, ఫయాజ్ అహ్మద్ నివాసాలపైనా ఈ దాడులు జరిగాయి. భూములకు ప్రతిఫలంగా రైల్వేలో ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు. ఈ సందర్భంగా సిబిఐ అధికారులు కొన్ని కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. జార్ఖండ్‌లోనూ సిబిఐ అధికారులు దాడులు చేపట్టారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సన్నిహితుడు, జార్ఖండ్ ముక్తి మోర్చా శాసన సభ్యుడు పంకజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నారు. కాగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని జనతా దళ్‌తో మొన్నటి వరకు బిజెపి అధికారంలో కొనసాగిన విషయం విదితమే. భేదాభిప్రాయాలు తలెత్తడంతో ఈ రెండు పార్టీలు విడిపోయాయి. తేజస్వి యాదవ్ సారథ్యంలోని ఆర్జేడీ సహకారంతో నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నెలకొల్పారు. జెడియు-ఆర్జేడీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైన అతి కొద్దిరోజుల్లోనే సిబిఐ అధికారులు ఈ దాడులకు శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ దాడుల పట్ల ఆర్జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా స్పందించారు. ఈ దాడులు జరుగుతాయని తాము ముందే ఊహించామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల మీద బిజెపి ఇడి, ఐటి, సిబిఐ అధికారులను ప్రయోగించడం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఇప్పుడు ఈ దాడులను ఎదుర్కొంటోన్న నాయకులు బిజెపిలో చేరిన వెంటనే అవన్నీ మాయమవుతాయని ఎద్దేవా చేశారు.



## రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి బహిష్కరించాలి

### స్పీకర్‌కు ఎంఐఎం లేఖ

### అసెంబ్లీ కార్యదర్శికి లేఖను అందించిన పాషాఖాద్రీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24:** మొహమ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి బహిష్కరించాలని ఎంఐఎం శాసనసభా పక్షం అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి స్పీకర్‌కు లేఖ రాశారు. ఆ లేఖ ప్రతిని అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులకు బుధవారంనాడు అసెంబ్లీకి వచ్చి స్వయంగా అందజేశారు. అసెంబ్లీ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన దానికి వ్యతిరేకంగా రాజాసింగ్ మాట్లాడుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ఆయన మాటలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజాసింగ్‌ను అసెంబ్లీ నుంచి బహిష్కరించడమే గాకుండా అతనిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించాలని కోరారు. కాగా, సెక్షన్ 41 సిఆర్‌పిసి కింద నోటీస్ ఇవ్వలేదనే కారణంతో రాజాసింగ్‌కు బెయిల్ ఇచ్చారని ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసి అన్నారు. ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ చట్టం ప్రకారం మరోసారి రాజాసింగ్‌ను అరెస్ట్ చేయాలని కోరారు. హైదరాబాద్‌లో,రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశంతోనే రాజాసింగ్ ఆ వీడియో విడుదల చేశారని ఆయన మండిపడ్డారు. రాజాసింగ్‌ను అరెస్ట్ చేసి వీడియో తొలగించాలని కోరారు. రాజాసింగ్‌ను బిజెపి సస్పెండ్ చేయడం కంటి తుడుపు చర్య మాత్రమేనని ఆయన అన్నారు. నుపుర్‌శర్మను ఇప్పటివరకు పార్టీ నుంచి బహిష్కరించలేదని ఒవైసి చెప్పారు.

## క్రీడలు సమానత్వాన్ని బోధిస్తాయి

### భారత్ మాజీ హాకీ కెప్టెన్ విరేన్




విరేన్ రాస్కిృనహా

**పటాన్‌చెరు, ఆగస్టు 24, ప్రభాత వార్త:** క్రీడలతో సమానత్వాన్ని, బృంద నిర్మాణాన్ని, క్రమశిక్షణ, పట్టుదల, న్యాయంగా ఉండటం, గౌరవించడం లాంటి విలువలు అలవడు తాయని భారతీయ హాకీ మాజీ కెప్టెన్, ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ ఎంపి ఆండ్ సిఇఓ విరెన్ రాస్కిృనహ అన్నారు. ఛేంజిమేకర్స్ సీరిస్‌లో భాగంగా బుధవారం పటాన్‌చెరువు సమీపంలోని గీతం ప్రాంగణంలో విద్యార్థులతో విరెన్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విరెన్ తన బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ క్రీడా సంస్కృతిఉండేదని, క్రీడలను ప్రోత్సహించేవారికి పేర్కొన్నారు. ముంబయి హాకి జూనియర్ జట్టుకు కేప్టెన్‌గా, 24ఏండ్ల తరువాత తమ జట్టును ఫైనల్‌కు చేర్చానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రతి నిత్యం 15 నుంచి 30 నిమిషాల పాటు నడవాలని, శరీరాన్ని వంచి, మెలితిప్పే వ్యాయామాలు చేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన భారత్ కోసం క్రీడా సంస్కృతిని పెంపొం దించాలని సూచించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫోసర్ డిఎస్ రావు విరెన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విజిటింగ్ ఫ్యాకల్టీ స్మితాశర్మ, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడలకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పన టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆబ్కారీ, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రభుత్వం తీసకున్న చర్యల ఫలితంగా రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఇటీవల జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈనెల 18, 19 తేదీల్లో బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో జరిగిన పారా ఒలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు లోకేశ్వరి, బ్రాంజ్ మెడల్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, చైర్మన్ వాసుదేవరెడ్డితో కలసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇజీవల జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో రాష్ట్రానికి చెందిన క్రీడాకారలు అద్భుతమైన ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని రెండవ స్థానంలో నిలిపారన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పెరిగిన భూకబ్జాలు

### ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** అధికారంలో ప్రభుత్వ పదవుల్లో ఉన్న నాయకుల మీద ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వివరించాల్సి న అవసరం ఉందని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో భూముల కబ్జాలు ఏ విధంగా జరుగుతున్నాయో అందరికి తెలుసునన్నారు. హైదరాబాద్ శివారులో వేల కోట్ల రూపాయలు భూములు ప్రభుత్వ సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టారన్నారు. భారతజోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ అక్టోబరు నెలలో తెలంగాణలో పాదయాత్ర చేయనున్నారు. రాష్ట్రంలో 12 నియోజకవర్గాల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

భారత్ జోడో యాత్ర రాష్ట్రంలో 300-350 కిలోమీటర్ల మేర యాత్ర సాగుతుందన్నారు. రాయచూర్ మీదుగా నారాయణపేట నియోజకవర్గంలో కొడంగల్, పరిగి వికారాబాద్, జహీరాబాద్, నారాయణఖేడ్, జుక్కల నియోజకవర్గాల మీదుగా సాగుతుందన్నారు. ఒక వేళ ఏదైనా మార్పులు జరిగే జుక్కల్‌లో ప్రవేశించి తరువాత బాన్సు వాడ బోదన్ మీదుగా మహారాష్ట్రకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్సీ కవితపై వచ్చిన లిక్కర్ స్కాం ఆరోపణలు నిజం కాదని నిరూపించుకోవాలన్నారు. నిప్పులేనిదే పొగరాదని, ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేయడం కాదన్నారు. సిబిఐ విచారణకు ఒప్పుకుని వాస్తవాలను ప్రజలకు వివరించాల్సి న అవసరం ఉందన్నారు. నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే ఎమ్మెల్యే కవిత రాజీనామా చేయాలన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను సమాజం నుంచి బహిష్కరించాలి

- మత అలజడులను సృష్టించేందుకు బిజెపి కుట్ర
- దేశ సమైక్యత, సమగ్రతకు వారి తీరుతో పెనుప్రమాదం
- సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** నగరానికి చెందిన గోషామహల్ ఎమ్మెల్యే సమాజం నుంచి బహిష్కరించాలని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజహితానికి నష్టం వాటిల్లే విధంగా, మత కల్లోలాలకు దారి తీసేవిధంగా, మత ఘర్షణలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న రాజాసింగ్‌ను బహిష్కరించాలన్నారు. శాంతి యుత, ప్రశాంత వాతావరణం ఉన్న తెలంగాణలో మత అలజడులను సృష్టించేందుకు బిజెపి ఇనాయకత్వం తెలంగాణ మీదతల దండు దాడి చేసినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి నాయకుల తీరు దేశ సమైక్యత, సమగ్రత లౌకిక వాదానికి పెను ప్రమాదంగా మారుతున్నదన్నారు. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడిన మాటలు సభ్య సమాజం తల దించుకునే విధంగా, తెలంగాణలో ప్రశాంత వాతావరణాన్ని కల్లో చేసే విధంగా ఉన్నాయన్నారు. రాజా సింగ్ వ్యాఖ్యలు శాసనసభ్యులు మాట్లాడాల్సిన మాటల్లాగా లేవన్నారు. చాలా జుగుప్సాకరంగా, సమాజంలో మత కల్లోలాలు రెచ్చగొట్టే విధంగా అల్లర్లకు దారి తీసే విధంగా ఉన్నాయన్నారు. సమాజ హిత దృష్ట్యా రాజాసింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయాలన్నారు. ఎవరి మతాన్ని వారు గౌరవించుకుంటూ ఇతరుల మతాన్ని గౌరవించాలని, కానీ ఇందుకు భిన్నంగా రాజాసింగ్ వ్యాఖ్యలు ఉన్నందున భారత రాజ్యాంగం, చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో దళితుల అలవాట్లు వారు తినే ఆహార పదార్థాలపై అనుచిత వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలను కూడా దెబ్బతినడానికి రాజాసింగ్ కారణమైనదని గుర్తుచేశారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించకుండా కఠినంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తీసుకోకపోతే జరిగే నష్టాన్ని బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మత ఘర్షణలను రెచ్చగొట్టే విధంగా రాజాసింగ్ అయినా మరెవ్వరూ మాట్లాడిన కట్టడి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం కొంత మంది తమ పరిధిని దాటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రజలకు మార్గదర్శకులుగా, దిక్సూచిగా ఉండాల్సిన నాయకులు మాట్లాడే భాష ఆదర్శంగా ఉండాలన్నారు. కానీ కొంత మంది దీనికి భిన్నంగా భాషను వాడుతున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

## రాజాసింగ్ వ్యాఖ్యలు అభ్యంతరకరమే

**శాంతిభద్రతల విషయంలో రాజీలేదు : హోంమంత్రి మహమూద్‌అలీ**

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** శాంతిభద్రతల విషయంలో సర్కారు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. మహ మ్మద్ ప్రవక్తపై గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ముమ్మాటికీ అభ్యంతకరమైనవేనని, ఈ నేపథ్యంలో పాత బస్తీ సహా పలుచోట్ల నెలకొన్న పరిస్థితులపై ఆయన బుధ వారం నాడు పోలీసు ఉన్నతా ధికారులతో మాట్లా డారు. అనంతరం హోం మంత్రి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడినా సర్కారు సహించే సమస్యే లేదని వెల్లడించారు. ఈ విషయంలో చట్టప్రకారం వ్యవహరించి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఎంఎల్ఏ రాజాసింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దరిమిలా ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల కేసులు నమోదయ్యాయని, ఈ విషయంలో చట్టపరంగా చర్యలు వుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులకు సంబంధించి రాజాసింగ్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు వారి సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జీవించే హక్కు వుందని, వీటిని హరించే అధికారం ఎవరికీ లేదని హోం మంత్రి తెలి పారు. ప్రజల హక్కులను తమ సర్కారు ఎల్లవేళలా కాపాడుతుందని ఆయన పునరుద్ఘటించారు. ఇతర మతస్తుల మనోభావాలను ఎవరూ కించపరచరాదని ఆయన కో రారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తెలం గాణలో అన్ని వర్గాలవారు సుఖ సంతోషాలతో ప్రశాంతంగా వున్న తరుణంలో ఎవరు అలజడి సృష్టించేందుకు యత్నించినా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రజలు ఇటువంటి విషయంలో సంయ మనంతో ఉండాలని, చట్టాన్ని చేతులోకి తీసుకోవద్దని హోంమంత్రి కోరారు.

## రాజాసింగ్ శాసనసభ్యత్వం రద్దు చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధి అయి ఉండి బాధ్యతా రాహి త్యంగా మత విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. తక్షణమే ఎమ్మెల్యే పదవికి అనర్హుడుగా ప్రకటించాలని చాడ డిమాండన చేశారు. వివాదస్పద వ్యాఖ్యలు చేయడం రాజాసింగ్‌కి కొత్తమే కాదని.. కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గతంలో బీజేపీ అధికర ప్రతినిధి నుపూర్ శర్మ మహ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్ట దిజారిందని.. ఇప్పుడు రాజాసింగ్ అంతకంటే ఒకడుగు ముందుకేసి దారుణ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గ మన్నారు. గతంలో నూపుర్ శర్మను బీజేపీ నుంచి బహిష్కరించకుండా సస్పెషన్ చేశారని.. అరెస్టు కూడా చేయలేదని చాడ గుర్తు చేశారు. ఇప్పుడు రాజాసింగ్‌ను కూడా కేవలం సస్పెషన్ వరకే బీజేప పరిమితం చేసిందని.. దీన్ని బట్టి బీజేపీ తూ తూ మంత్రంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టమవు తుందన్నారు. వీరి వ్యాఖ్యలు దేశంలో లౌకిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా మత విద్వేశాలు పెంచడంతోపాటు మత కల్లోలాలకు ఆజ్యం పోసే విధంగా ఉన్నాయని చాడ మండిపడ్డారు. రాజాసింగ్‌ను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు ఇలాంటి మతోన్మాదుల మాటలను పట్టించు కోవద్దని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి హేయమైన చర్య**

తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ, బీజేవైఎం శ్రేణులు దాడులు చేయడాన్ని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మద్యం వ్యాపారంతో ఆమెకు సంబంధాలున్నాయని స్థానిక బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యల ఆధారంగా దాడులకు పాల్పడటం సరైన చర్య కాదన్నారు. నిజంగా ఆధారాలు ఉంటే బయటపెట్టి చర్యలు తీసుకోవాలి తప్ప.. ప్రత్యర్థులపై బురద చల్లడం మంది పద్ధతి కాదన్నారు.

తాము అధికారం చేపట్టాలని లేదా చేయిజార్చుకున్న రాష్ట్రాల్లో ప్రత్యర్థి పార్టీలపై కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీలను ఉద్దేశపూర్వకంగా ప్రయోగిస్తున్నదనేందుకు తెలంగాణ, బీహార్, ఢిల్లీల్లో జరుగుతున్న దాడులు, ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు ప్రయత్నం బీజేపీ అనైతిక కార్యక్రమాలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ప్రతి అంశాన్ని వివాదస్పదం చేస్తూ.. రెచ్చగొట్టే విధంగా రాష్ట్ర బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

## అంతర్రాష్ట్రీయ రహదారిపై కుటుంబసభ్యుల ధర్నా

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త:** జ్వరంతో ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి మృతి చెందిన సంఘటన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామానికి చెందిన ఆలం మల్లయ్య -బిచ్చుబాయి దంపతులకు నలు గురు కుమార్తెలు, ఒక కుమారుడు కాగా ఇప్పటికే కుమార్తెల్లో ఇద్దరు మృతిచెందారు. కుమారుడు రాజేష్ పెంచికల్‌పేట్ మండలం ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో ఈ యేడాది పదో తరగతి చదువుతున్నాడు. శనివారం సాయంత్రం విద్యార్థికి జ్వరం వస్తుందనే సమచారాన్ని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు అందించారు. దీంతో తల్లిదండ్రులు ఆదివారం విద్యార్థిని పాఠశాల నుండి స్వగ్రామం తీసుకెళ్లి అక్కడ స్థానిక వైద్యులకు చికిత్స నిమిత్తం చూపించారు. అప్పటికే జ్వరం తగ్గకపోవడంతో కాగజ్‌నగర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించే క్రమంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరే సరికి విద్యార్థి మృతిచెందాడు.



అంతర్రాష్ట్రీయ రహదారిపై ధర్నా చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, సంఘాల నాయకులు

ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం చేయాలంటు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని దీంతోనే విద్యార్థి మృతిచెందాడని తెలిపారు. హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీటిడిఓ మణెమ్మ, ఆర్డీవో దత్తు, డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డిలు కుటుంబ సభ్యులకు నచ్చజెప్ప డానికి ప్రయత్నిం చినప్పటికి వారు అంగీకరించలేదు. సమస్య పరిష్కారం కోసం మృత దేహంతో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ అంతర్రాష్ట్రీయ రహదారి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో ఇరువైపు ట్రాఫిక్ స్తంభించింది. ఈ క్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సీఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాన్ని ఆటోలో వేసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసుల పహారా మధ్య జిల్లా కేంద్రం నుండి వారి గ్రామానికి పంపించారు. ధర్నా చేస్తున్న విద్యార్థి, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వదిలిపెట్టారు. అధికారులు విద్యార్థి కుటుంబానికి ఎటువంటి భరోసా కల్పించకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఒకాకొక కొడుకు మృతి చెందడంతో తల్లి శోకసముద్రంలో మునిగింది.

## పైతరలో భార్యాభర్తలు దారుణ హత్య

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



లక్ష్మారెడ్డి, లక్ష్మమ్మ (ఫైల్)

**కొల్చారం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో మంగళవారం రాత్రి భార్యభర్తలు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి వచ్చిన దొంగలు విద్యుత్ వైర్లను కత్తిరించి దారుణంగా హత్య చేశారు. అనంతరం వారు బీరువా ధ్వంసం చేశారు. నిమన్నగారి లక్ష్మా రెడ్డి (55), అతని భార్య లక్ష్మమ్మ(51) లను వారు దారుణంగా హత్య చేశారు. భార్య లక్ష్మమ్మను ఇంట్లోనే హత్య చేశారు. భర్త లక్ష్మారెడ్డిని పశువుల కొట్టంలో దారుణంగా హత్య చేశారు. తమకు ఉన్న ప్రాథమిక సమాచారం ప్రకారం విచారణ చేసి నేరస్తులను తొందరగా పట్టుకుంటామని మెదక్ డిఎస్పీ సైదులు అన్నారు. కొల్చారం మండలం పైతర గ్రామంలో భార్య, భర్తలు మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారన్నారు. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినితోపాటు డిఎస్పీ సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్, ఏఎస్ఐ తారాసింగ్‌లు సందర్శించి పరిశీలించారు. పశువుల కొట్టంలో లక్ష్మారెడ్డి దారుణ హత్యకు గురికావడం పలువురిని ఆందోళనలకు గుర్తి చేస్తోంది. పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా తనిఖీలు చేసి ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైదులు మాట్లాడుతూ నేరస్తులను అతిత్వరలో పట్టుకుంటామని తెలిపారు. మృతుల కూతురు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమి మెదక్ రూరల్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

# నెల రోజులుగా వీఆర్‌ఏల సమ్మె

**స్పందించని ప్రభుత్వం.. ఆందోళనలో ఉద్యోగులు**

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** గత నెల రోజులుగా వీఆర్ఏలు సమ్మె బాట పట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంపై ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ గతంలో హామీ ఇచ్చిన మేరకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్స్, ప్రమోషన్లు, 55 సంవత్స రాలు పైబడ్డ వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్న డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా గత నెల 25 నుంచి 23 వేల మంది వీఆర్ఏలు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెకు దిగినప్పటి నుంచీ మండల తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన దీక్షలు నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం పట్ల ఉద్యోగులలో ఆందోళన వ్యక్తమవుతున్నది. వీఆర్ఏల సమ్మెతో రెవెన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరాయం కలుగు తోంది. తహసీల్దారు కార్యాలయాల నుంచి జారీ కావాల్సి న ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత విరాచణ ప్రక్రియలు నత్తనడకన సాగుతున్నాయి. రెవెన్యూ శాఖలో కింది స్థాయి ఉద్యోగులుగా ఉంటూ సమగ్ర కుటుంబ సర్వే, రైతు బంధు, దళిత బంధు, వంటి ప్రభుత్వ సర్వేలతో పాటు ప్రభుత్వం అమలు చేసే పలు సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం వంటి ప్రాథమిక విధులను వీఆర్ఏలు నిర్వర్తిస్తుంటారు. అలాగే, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, ఈడబ్ల్యుఎస్‌లకు సంబంధించిన విచారణలు వంటి బాధ్యతలను కూడా గ్రామ స్థాయిలో వీఆర్ఏలే నిర్వర్తిస్తుంటారు. అవసరమైన వ్యక్తులు దరఖాస్తుదారులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి మీ సేవ ద్వారా వారికి ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్లు మంజూరు చేస్తుంటారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, అర్హులైన వారికి ప్రమోషన్లు, వారసత్వ ఉద్యోగాలు కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చనందుకు నిరసనగా వీఆర్ఏలు గత నెల రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో వివిధ రకాల దరఖాస్తులు ఒక్కో మండలంలో దాదాపు 200కు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 594 మండలాలు ఉండగా, వీఆర్ఏల సమ్మె కారణంగా వారి విధులను ఆర్ఐలు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు, ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసి వారిని ఇతర శాఖలకు కేటాయించడం, వీఆర్ఏలు విధులకు దూరంగా ఉంటడంతో ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి న అవసరం ఉందని తహసీల్దార్లు, మండల సర్వేయర్లు జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'చర్లగూడెం' భూనిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ భూనిర్వాసితుల సంఘం డిమాండ్




**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మునుగోడు నియోజవకర్గంలో చర్లగూడెం (శిన్న గూడెం) కిష్టారాయిపల్లి భూనిర్వాసితులను ప్రభుత్వం ఆదు కోవాలని తెలంగాణ భూ నిర్వాసితుల సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆశప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేవానికి టిజెఎస్ అధ్యక్షులు కోదండరాంతోపాటు వివిధ సంఘాల నాయకులు, బాధితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ 2013 జీవో ప్రకారం భూ బాధితులకు న్యాయం జరగాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రజలు పెద్ద మనసుతో భూములు ఇస్తున్నా ప్రభుత్వం తగినంత నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ పేరుతో తక్కువ రేటుకు భూమిని లాక్కుందని ఎకరాకు నాలుగు లక్షల పదిహేనువేల రూపాయల చొప్పున కట్టించిందన్నారు. అరేఅండ్ఆర్ ప్యాకేజీ ప్రకారం 20 లక్షల రూపాయలు హైవే రోడ్డులో 250 గజాల స్థలంలో ఇండ్లు బాధితులకు ప్రభుత్వం నిర్మించాలని కానీ ప్రభుత్వం తమను దోచుకుటుంటుందన్నారు. అలాగే తమ డిమాండ్ల సాధనకు ధర్నాలు నిరసనలు తెలిపితే పోలీసులు భయాందోళనకు గురిచేస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసేటప్పుడు సిఎం కెసిఆర్ మార్కెట్ వాల్యూకంటే 5రెట్లు ఎక్కువగా నష్టపరిహారం కటిస్తామని చెప్పారని కానీ ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. ఆర్ అర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుంటే ప్రాజెక్ట్ నిలిపివేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పిడిఎస్‌యూ నేత సురేష్, అడ్వకేట్ నక్కా నారాయణ, భూనిర్వాసితులు శేఖర్‌గౌడ్, శ్రీనివాసులు, కేశవ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం మచిలీపట్నం-కర్నూలు సిటీ ట్రైవీక్లీ ట్రైన్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ప్రత్యేక రైలు వేళల సవరణ చేస్తూ దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల అవసరాలను తీర్చే విధంగా ముఖ్యంగా సెలవు రోజులలో డిమాండ్ మార్గాలలో ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతోంది. ఈ దిశగా రాయలసీమ ప్రాంతానికి చేరుకునేందుకు ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా మచిలీపట్నం సిటీ ట్రై - వీక్లీ ప్రత్యేక రైలు సమయాలను జోన్ సవరించింది. రాత్రి వేళల్లో అనుకూలంగా ఉండేలా రైళ్ల సమయాలు ఉండాలని మచిలీపట్నం, గుడివాడ, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన స్థానికులు కోరుతున్నారు. తదనుగుణంగా ఇప్పుడు సవరించిన సమయాల ప్రకారం కృష్ణా ఎంటిఆర్ , గుంటూరు, పల్నాడు, మరియు ప్రకాశం జిల్లాల ప్రయాణికులు రాత్రి వేళల్లో ఈ రైలు ఎక్కి కర్నూలు సిటీ, డోన్ తదితర రాయలసీమ ప్రాంతాలకు తెల్లవారు ఝామున చేరుకోవచ్చు. ఇక ట్రైన్ నెంబర్ 07067 మచిలీపట్నం - కర్నూలు ప్రత్యేక రైలు మచిలీపట్నం నుండి ప్రతి మంగళవారం, గురువారం మరియు శనివారం గతంలో 15.50 గంటలకు బయలుదేరేదని దమ రైల్వే వెల్లడించింది. ఇప్పుడు అవే రోజుల్లో 17.00 గంటలకు బయలు దేరి కర్నూలు సిటీకి ఉదయం 6.30 గంటలకు చేరుకుంటుందని, ఇది మచిలీపట్నం, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, మరియు మార్కాపురం వద్ద ఈ రైలు ఎక్కు ప్రయాణికులు రాత్రి వేళల్లో ప్రయాణించి రాయలసీమ ప్రాంతంలోని డోన్ మరియు కర్నూలు సిటీకి ఉదయం పూట చేరేలా ప్రయాణ సమయాలు అనుకూలంగా ఉండనున్నట్లు దమ రైల్వే ఆ ప్రకటనలో వెల్లడించింది. ముఖ్యంగా ఈ రైలు అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండేలా ఏసి టూ టైర్ కోచ్ , స్లీపర్ క్లాస్ కోచ్ లు మరియు సెకండ్ జనరల్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని వెల్లడించింది. ఈ రైలు తిరుగు ప్రయాణంలో కూడా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా కర్నూలు సిటీలో 20.00 గంటలకు బయలుదేరి మచిలీపట్నంకు ఉదయం 7.05 గంటలకు చేరుకోనుంది. సవరణ సమయాలు ఈ శనివారం నుండి అమలులోకి రానున్నాయి.

# శాలివాహన విద్యుత్ ప్లాంటు మూసివేత!

## డిసెంబర్‌తో ముగుస్తున్న పిపిఎ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలోని శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ) ఈ ఏడాది డిసెంబర్ నెలతో ముగియనుండడంతో మళ్లీ కొత్తగా అగ్రిమెంట్ చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడం లేదు. గ్రీన్ ఎనర్జీ, బయోమాస్ ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఈ పవర్ ప్లాంట్‌తో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 20 ఏళ్ల కాలానికి పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకోగా, అది ఈ ఏడాది డిసెంబర్‌తో ముగుస్తోంది. దీన్ని తిరిగి పునరిద్ధరింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపినా స్పందన రాకపోవడంతో పవర్ ప్లాంట్ యాజమాన్యం దీన్ని మూసివేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఊక కొరత ఉందని గత మూడు నెలలుగా ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం వద్ద నుండి 8 కోట్ల రూపాయలకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ప్లాంట్ యాజమాన్యం అందులో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని చెబుతున్నారు. అంతేకాకుండా డిసెంబర్ వరకూ సగం వేతనాలు ఇస్తామని, ఇక నుండి విధులకు రావాల్సిన అవసరం లేదని నోటీసులు జారీ చేయడంతో సిబ్బంది ఆందోళన చెందుతున్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే టిఆర్ఎస్ ధ్యేయం

- వైద్య, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (నిజాంపేట్), ఆగస్టు 24, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన ఎకరా స్థలంలో ఎరుకల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి బుధవారం మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి టీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అన్ని వర్గాల వారికి ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ప్రభుత్వం కోట్లు విలువ చేసే భూములు, నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 10.50కోట్ల గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం 0.02శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయించిందని, తెలంగాణ ప్రభుత్వం 9.50శాతం బడ్జెట్ సుమారు 13,413కోట్లు గిరిజనులకు కేటాయించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎరుకల ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎం.పి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కెపి వివేకానంద్, మాధవరం కృష్ణారావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి, మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నాగరాజుయాదవ్, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటిమట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 128.19 | 57,500 | 57,500 |
| నారాయణపూర్ | 37.64 | 36.54 | 55,000 | 53,614 |
| ఉజ్జయిని | 117.24 | 116.53 | 22,760 | 25,417 |
| జూరాల | 9.66 | 8.43 | 1,16,000 | 1,11,664 |
| తుంగభద్ర | 105.86 | 105.15 | 36,462 | 37,526 |
| శ్రీశైలం | 215.81 | 215.33 | 1,55,467 | 1,47,338 |
| నాగార్జునసాగర్ | 312.05 | 306.06 | 1,08,796 | 26,685 |
| మూసీ | 4.46 | 3.26 | 1,259 | 459 |
| పులిచింతల | 45.77 | 39.69 | 49,870 | 76,351 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 100.87 | 15,662 | 7,853 |
| సింగూరు | 29.91 | 28.50 | 600 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.72 | 2,000 | 2,000 |
| శ్రీరామసాగర్ | 90.31 | 84.29 | 2,150 | 14,127 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 6,000 | 6,282 |
| దిగువ మానేరు | 24.07 | 20.70 | 6,929 | 2,793 |
| కడెం | 7.60 | 6.14 | 1,373 | 822 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 17.24 | 14,094 | 9,418 |

# త్రిఫేజ్ విద్యుత్ కట్

## అనధికారిక కోతలు.. పనిచేయని పంప్‌సెట్లు
## ఎండుతున్న పంట పొలాలు.. ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో అధికారులు దాన్ని అమలు చేయడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. రోజులో గంటల తరబడి వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయకుండా కోత పెడుతుండడంతో మోటార్ బోర్ల కింద నీరందక పంటలు ఎండిపోతున్నాయనే ఆందోళన రైతాంగంలో వ్యక్తమవుతోంది. వ్యవసాయానికి అవసరమైన త్రీ ఫేజ్ కరెంట్ సరఫరాలో అధికారులు కోతలు పెడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ లేక మోటార్లు పనిచేయక పంటలకు సాగు నీరు అందడం లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంట భూములు ఎండిపోతున్నాయని పలువురు చెబుతున్నారు. ప్రధానంగా వరి నాట్లు వేసిన పొలాల్లో నేల నెర్రలు చాచడంతో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. వానాకాలం రావడంతో దుక్కి దున్ని నాట్లు వేసిన రైతులు ప్రస్తుతం విద్యుత్ అంతరాయం కారణంగా బోర్లు సరిగ్గా పనిచేయకపోవడంతో పంట పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని నిర్మల్, ఆదిలాబాద్, మెదక్, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్, సిరిసిల్ల, భువనగిరి తదితర జిల్లాల్లో ఇలాంటి పరిస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. నిర్మల్ మండలం బావపూర్ గ్రామంలో వర్షాలేక, మరోవైపు త్రీ ఫేజ్ కరెంట్ సరఫరా లేక పంట భూమిలు బీడుగా మారిపోయాయి. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో బోర్ల నుండి సాగు నీరు అందడం లేదని రైతులు అంటున్నారు. మారుమూల గ్రామాలన్నింటిలోనూ ఇదే పరిస్థితి ఉందని వాపోతున్నారు. వరి మడులు ఎండిపోయి పొలాలు బీడు భూముల్లా మారుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. అదేవిధంగా మెదక్ తదితర జిల్లాలో గత కొంత కాలంగా వ్యవసాయ బోర్లకు వినియోగించే విద్యుత్‌కు 11 గంటల పాటు కోత విధిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ, మరికొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే త్రీఫేజ్ కరెంటు సరఫరా చేస్తున్నారు. మొత్తానికి 10 నుండి 12 గంటల వరకూ ఇస్తున్నారు. మరికొన్ని జిల్లల్లో బ్రేక్ డౌన్స్, లైన్ ట్రిప్, మరమ్మతులు తదితర పేర్లతో దాదాపు 5 నుండి 8 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీంతో పంటలకు సరిపడా నీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల శివ్వంపేట్ మండలం చెన్నాపూర్‌లో కోతలు లేకుండా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయాలంటూ రైతులు సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేయడం విశేషం. ఈ విధంగానే రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవల కాలంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్థంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే జిల్లా వీర్నపల్లి మండలంలో బోర్ల కింద ప్రధానంగా వరి సాగు చేస్తున్న రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత యాసంగి నుండి రాత్రి 12 గంటల నుండి ఉదయం 4 గంల వరకూ, మరుసటి రోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ మొత్తం 15 గంటలు పాటు ఇచ్చేవారని పలువురు రైతులు చెబుతున్నారు. అయితే ఇప్పుడు అందులో మరింత కోత పెడుతున్నారని అంటున్నారు. ప్రస్తుతం ఉదయం నుండి సాయంత్రం వరకూ 3 నుండి 4 గంటల పాటే విద్యుత్ ఉంటోందని మండలంలోని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. అది కూడా పలు మార్లు కరెంట్ పోతోందని, మాటిమాటికి సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో నీరు ఒక మడి నుండి ఇంకో మడికి వెళ్లడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ఉదయం 6.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కొన్ని చోట్ల సబ్ స్టేషన్లలో ఓవర్ లోడ్ అవుతోందని దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, అంతే తప్ప ఎక్కడా కరెంట్ కోతలు లేవని స్పష్టం చేస్తున్నారు.

## బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థిది

# ప్రభుత్వ హత్యే

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

**ప్రభాతవార్త, ప్రతినిధి, మహబూ బాబాద్ :** బాసర ట్రిపుల్‌ఐటిలో చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థి రాథోడ్ సురేష్ ఆత్మహత్యకు ప్రధానకారణం ప్రభుత్వమేనని, ఇది ముమ్మాటికీ సర్కార్ హత్యనేని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఆరోపించారు. సిపిఐ జిల్లా రెండవ మహాసభ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లాకార్యర్శి బి విజయ్ సారధి అధ్యక్షతన ఒసి క్లబ్ అవరణలో జరిగిన బహిరంగ సభలో నారాయణ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ట్రిపుల్ ఐటిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు అందోళనలు చేసినా పట్టించుకోలేదన్నారు. మెస్సు కాంట్రాక్టులు అధికారపార్టీకి చెందిన మంత్రి ఎమ్మెల్యేల ఆధీనంలో ఉండి వీరికే ప్రత్యక్ష సంబంధాలు ఉండటంతో బారి అవినీతికి తెరలేపారని ముక్కుపచ్చులారని విద్యార్థి చావుకు మేనేజ్‌మెంటు అదేవిధంగా ఈ ప్రభుత్వమేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతీరుపై కూడా నారాయణ మండి పడ్డాడు. డ్రగ్స్‌కు అడ్డాగా గుజరాత్ యేనని అదానియే నడుపుతున్నాడని ప్రధానంగా సముద్రం ద్వారానే ఈ డ్రగ్స్ జోరుగా నడుస్తుందని తెలిపారు. మునుగోడులో టిఆర్ఎస్‌కు ఎందుకు మద్దతు ఇస్తున్నామో అనేవిషయం రాష్ట్రకమిటి స్పష్టం చేసిందని మోడికి కెసిఆర్‌కు దోస్తి ఉన్నప్పుడు ఏమో కెసిఆర్ మంచోడు ఇప్పుడు వ్యతిరేకించడంతో కెసిఆర్ చెడ్డోడు అయ్యిడాలని ప్రశ్నించాడు. సభలో ఇంకా కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు, రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు తక్కెళ్ల పల్లి శ్రీనివాసరావు, రాష్ట్రరైతుసంఘం అధ్యక్షులు తమ్మెర విశ్వేశ్వరరావు, అజయ్ సారది, పగడాలదేవయ్య, వల్లుసుదాకర్ సాంబలక్ష్మి,ఫాతిమా,తదితరులు ఉన్నారు. సభకు ముందు పట్టణంలో బారీప్రదర్శన చేపట్టారు.



సభలో మాట్లాడుతున్న నారాయణ

**శవాలపై కూడా జిఎస్‌టి**

బిజెపి ప్రభుత్వంకు మంచి చెడు అనేది లేదు దోచుకోవడమే తన ఎజెండా మార్చుకుని అన్నింటిపై జిఎస్‌టిని వేసి పేద మధ్యతరగతి ప్రజలపై ఈ పన్నులు వేస్తుందని చివరికి చనిపోయిన శవాలను కూడా వదలిపెట్టడంలేదని అరోపించాడు. శవాలమీదకూడా 18 శాతం జిఎస్‌టి వేస్తుందంటేనే ఈ ప్రభుత్వం ఎవరిపక్షాన ఉందో అర్థం చేసుకోవాల న్నారు.ప్రజలు బిజెపి అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విదానలపై ఉద్యమించాల్సి అవసరం ఉందన్నారు.

# ఉగ్రవాదిని సజీవంగా పట్టుకున్న ఆర్మీ

### పాక్ కల్నల్ రూ.30 వేలిచ్చాడని చెప్పిన మిలిటెంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** జమ్ముకాశ్మీర్‌లో ఒక ఉగ్రవాది సజీవంగా పట్టుబడ్డాడు. పాకిస్తాన్ కల్నల్ ఒకరు తనకు దాడిచేయాలని 30 వేల రూపాయలు ఇచ్చినట్లు కూడా ఇంటరాగేషన్‌లో అంగీకరించాడు. అయితే 2016 లో ఇదే ప్రాంతంలో గతంలో ఒకసారి అరెస్టుచేసారు. అయితే మానవతా దృక్పథంతో వెనక్కి పంపించినట్లు ఆర్మీ అదికారులు తెలిపారు. పాకిస్తాన్‌కు చెందినీ ఉగ్రవాది జమ్ము కాశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో గడచిన రెండు రోజులుగా సంచరిస్తుండటంతో అనుమానం వచ్చిన అధికారులు ముమ్మం గాలింపు చేపట్టారు. ఒక మందుపాతర పేలుడులో ఇద్దరు చనిపోగా మరొక ఉగ్రవాది సజీవంగా పట్టుబడ్డాడు. భారత్ పోస్టులపై దాడులు నిర్వహిం చేందుకు పాకిస్తాన్ ఆర్మీలోని కల్నల్ స్థాయి అధికారి తనకు 30 వేలు ఇచ్చినట్లు చెప్పాడు. ఈనెల 21వ తేదీ ఉదయాన్నే ఈతడిని పట్టుకున్నారు. నౌషేరా ప్రాంతం లోని ఝూనగర్ సెక్టార్‌లో సైనికు లను మొహరించిన సందర్భంలో ఇద్దరు ముగ్గరు ఉగ్రవాదులు పాకిస్తాన్ సరిహద్దువెంబడి తిరుగు తున్నట్లుకనిపించింది. వారిలో ఒకరు భారత్ పోస్టుకు దగ్గరగా వచ్చి కంచెను కట్‌చేస్తుండటం కూడా గుర్తించారు. పరారయ్యేందుకు పాల్పడితే సైనికులు కాల్పులుప్రారంభించడంతో గాయపడి ఆతడు పట్టుబడినట్లు తెలిపారు. పాక్ ఆక్రమిత ప్రాంతంవైపు పరుగులుతీసేందుకు మరో ఇద్దరు నప్రయత్నించారు. దట్టమైన అటవీప్రాంతం కావడంతో గాయపడిన టెర్రిస్టును మాత్రం సజీవంగా పట్టుకున్నారు. వెంటనే వైద్యచికిత్సలుజరిపి జీవాధార శస్త్రచికిత్సను కూడా పూర్తిచేసారు. ఈఉగ్రవాదిపేరు తబారక్ హుస్సేన్ అని కోట్లిజిల్లాలోని సబ్జ్‌కోట్‌ప్రాంతానికి చెందినవాడని చెప్పాడు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఈ ఉగ్రవాది నివసిస్తున్నాడు. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన యూనస్ చౌదరి తనకు దాడులునిర్వహించేందుకు 30 వేల పాకిస్తానీ రూపాయలు ఇచ్చినట్లు చెప్పాడు.



# పోలీసులకు చిక్కిన జేబుదొంగలు, పాత నేరగాళ్లు

- రూ.4.50 లక్షల విలువైన నగలు జప్తు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వారిని టార్గెట్ చేస్తూ వారి వద్ద వున్న బంగారు నగలను కాజేస్తున్న ముద్దురు జేబు దొంగలను, ముగ్గురు పాత నేరగాళ్లను ఉత్తర మండల పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగున్నర లక్షల రూపాయల విలువచేసే బంగారు నగలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి వెంకటేశ్వర్లు బుధవారం మీడియాకు వెల్లడించారు. కర్నాటకలోని బీదర్‌కు చెందిన సయ్యద్ ఇ స్మాయిల్ (21) నాంపల్లిలో వుంటూ ఆటో డ్రైవర్‌గా పనిచేసుకుంటూ ఇదే సమయంలో మల్లేపల్లిలో వుంటున్న కాంబ్లె లక్ష్మణ్ (40) (ఇతని స్వస్థలం మహారాష్ట్రలోని నాందెడ్) అనే పెయింటర్, మల్లేపల్లిలోనే నివసించే మరో ఆటో డ్రైవర్ మహమ్మద్ అక్రం (35) (ఇతని స్వస్థలం సంగారెడ్డి జిల్లా రాజంపేట్)లతో కలిసి ఒక ముఠాను ఏర్పరచి జంట నగరాలు, శివార్లలో ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణీకుల్లా వెళుతూ ప్రయాణీకుల వద్ద వున్న విలువైన బంగారు నగలను కాజేయసాగారు. వీరికి స ద్దాం అనే మరో నేరగాడు సహాయం అందించాడు. (ఇతను పరారీలో వున్నాడు) గోపాలపురం పరిధిలో ఇటీవల జరిగిన నాలుగు గొలుసు దొంగతనాలు ఆర్టీసీ బస్సు ల్లోనే జరగడంతో వీటిపై నిఘా వుంచగా ముగ్గురు దొంగలు బుధవారం ఉదయం దొరికిపోయారు. ముగ్గురు తాము చోరీ చేసిన నగలను విక్రయించేందుకు వెళుతుండగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 10.25 తులాల బంగారు నగలు (వీటి విలువ నాలుగు లక్షల 10 వేల రూపాయలు వుంటుంది) జప్తు చేశారు. వీరి సహచరుడు సద్దాం కోసం గాలిస్తున్నారు. నిందితుల్లో ఒకడైన ఇస్మాయిల్‌పై గతంలో పది చోరీ కేసులున్నాయి. ఇందులో ఒక కేసు కల్వకుర్తిలో వుండగా మిగతాది జంట నగరాలు, శివా ర్లలోని పోలీసు స్టేషన్లలో వున్నాయి. మరో నిందితుడు కాంబ్లె లక్ష్మణ్‌పై జంట నగరాలలో ఎనిమిది కేసులున్నాయి. లక్ష్మణ్‌పై 2021లో పిడి నమోదు చేయగా ఇటీవల విడుదలై మళ్లీ నేరాల బాట పట్టాడు.

కాగా మరో ఘటనలో నాచారంకు చెందిన శ్రీరామ సాయికుమార్ (21), వరంగల్‌కు చెందిన కుంచప్ సునీల్ (26) కరీంనగర్ గంగాధరకు చెందిన గంగాధర సునీల్ (19) అనే పాతనేరగాళ్లను గోపాలపురం పో లీసులు అరెస్టు చేసి వీరి వద్ద నుంచి 40 వేల రూపాయల విలువచేసే బంగారు గొలుసును జప్తు చేశారు. గోపాలపురం ప రిధిలో ఆర్టీసీ బస్సులో జరిగిన గొలుసు దొంగతనం కేసులో వీరు నిందితులు. వీరిలో సాయికుమార్ ఇంతకు ముందు గోపాలపురం, బేగంపేట్ పరిధుల్లో జరిగిన రె ండు చోరీ కేసుల్లో నిందితుడు. సునీల్ సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో గల ఖమ్మం, కాజీపేట్‌లలో జరిగిన రెండు చోరీ కేసుల్లో నిందితుడు. రెండు ఘ టనలకు సంబంధించి అరెస్టయిన ఆరుగురు నిందితులను రిమాండుకు తరలించారు. ఆర్టీసీ బస్సుల్లో నేరాలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకున్న పోలీసు బృందాన్ని అదనపు డిసిపి వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సమావేశంలో గోపాలపురం ఎసిపి సుధీర్, ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్ గౌడ్, డిఐ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



జేబు దొంగలు, పాత నేరగాళ్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఉత్తర మండల అదనపు డిసిపి వెంకటేశ్వర్లు

# బిజెపి చర్యలను ప్రతి పౌరుడు ఖండించాలి

### పంజాబ్ ఎన్నికల్లో ఆప్‌కు ఆర్థిక సహాయం చేశారనే ప్రచారం జరుగుతోంది

### ఈనెలాఖరులోగా మునుగోడు అభ్యర్థిని ప్రకటిస్తాం: పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని, బిజెపి చర్యలను ప్రతి పౌరుడు ఖండించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండి పడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడయిా సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి చిన్నారెడ్డి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, మాజీ విప్ ఈరవర్తి అనిల్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, దళిత కాంగ్రెస్ చైర్మన్ ప్రీతమ్, రోహిన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో లిక్కర్ స్కాం జరిగిందని, సిఎం కూతురు కవిత ఆ స్కాంలో ఉన్నారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. పంజాబ్ ఎన్నికల్లో ఆప్‌కు ఆర్థిక సహాయం చేశారనే ప్రచారం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆప్ ఇంచార్జ సోమనాథ్ భారతి మాట్లాడుతూ అవినీతి పరులైన కెసిఆర్‌ను కలవమన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలను కేజ్రీవాల్ కలువరన్నారు. కానీ ఏం జరిగిందేమో కానీ కెసిఆర్ వెళ్లి కేజ్రీవాల్‌ను కలిసి, పంజాబ్‌కు కలిసి వెళ్లారన్నారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో వివిధ పార్టీలకు వందలాది కోట్లు ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయన్నారు.

దీంతో నిజా నిజాలు తేల్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల మీద ఆరోపణలు వస్తే వారి ఇళ్లలో సోదాలు ఎందుకు జరగడం లేదన్నారు. విచారణ సంస్థలు కెసిఆర్ ఆయన కుటుంబ సభ్యుల పాత్రపై ఎందుకు స్పందించడం లేదన్నారు. 30 సంస్థల్లో సోదాలు జరిగాయన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల ఇళ్లపై ఎందుకు జరగడం లేదన్నారు. వారు ఆధారాలు మాయం చేసే ప్రమాదం లేదా అన్నారు. ఫినిక్స్, సుమధర, వాసవి కంపెనీలపై ఎందుకు దాడులను ధృవీకరించలేదన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో భయపెట్టి లొంగదీసుకోవడం బిజెపికి అలవాటు అన్నారు. గతంలో 140 కోట్ల నగదు దొరికిన హెటిరో కేసులను సిబిఐకి ఎందుకు ఇవ్వలేదన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థల్లో దాడుల్లో దొరికిన సమాచారం భయటపెట్టాలన్నారు.

సిబిఐ, ఈడి ఎన్నికలు నిర్వహించే బిజెపి అనుబంధ విభాగాలుగా పనిచేస్తున్నాయన్నారు. ఈడి, సిబితో భయపెట్టి బిజెపి నెగ్గాలని చూస్తుందని, ఈడి అంటే ఎలక్షన్ డిపార్‌మెంట్‌గా మారిపోయిందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ కలిసి కట్టుగా నాటకాన్ని రక్తి కట్టిస్తున్నాయన్నారు. భూకబ్జాలు చేశారన్న ఈటలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ఎమ్మెల్యే రాజ్యాం గాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు రాజకీయ ప్రయోజనాల కోసం టిఆర్ ఎస్, బిజెపి సమాజంలో చీలికలు తెలుస్తున్నన్నారు. ఏ స్కాంలో నా సొంత సోదరుడు ఉన్నా ఉరి తీయాలని, సంస్థలన్ని మీవే కదా అన్నారు. చుట్టాలు ఉంటే భాగస్వాములు అవుతామా అన్నారు. ఈనెలాఖరులో మునుగోడు అభ్యర్థిని ప్రకటిస్తాం, ప్రియాంక గాంధీ తెలంగాణ ప్రత్యేక శ్రద్ద పెట్టారని, తెలంగాణాకు పూర్తిస్థాయిలో సమయం ఇస్తామని చెప్పారన్నారు.

# ప్రారంభమైన ఇంజినీరింగ్ వెబ్‌ఆప్షన్లు

### అడ్మిషన్ల కన్వీనర్ నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాత వార్త:** ఎంసెట్-2022 ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటిరోజు 2314 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్ల కార్యక్రమం సెప్టెంబర్ 2 వరకు కొనసాగనుంది. ఎంసెట్-2022 కౌన్సెలింగ్ ఆదివారం నుంచి ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 58,807 మంది ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. వారిలో బుధవారం వరకు 18,636 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ నెల 30 వరకు కొనసాగనుందని ఎంసెట్-2022 అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు.

# వాగ్దానాలు నెరవేరిస్తే కలిసి నడుస్తాం లేదా కలహిస్తాం

- మునుగోడు మద్దతుపై కార్యకర్తలు అపోహపడవద్దు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాజకీయ ఎత్తుగడలు, ప్రజాసమస్యలపై పోరాటాల వ్యూహాలు దేనికవే వేర్వేరుగా ఉంటాయని మునుగోడులో టిఆర్ఎస్‌కు సిపిఐ మద్దతు ఇవ్వడం కేవలం బిజెపిని నిలువరించే రాజకీయ ఎత్తుగడల్లో భాగమేనని సిపిఐ రాష్ట్రకార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడులో టిఆర్ఎస్ మద్దతుపై బిజెపి ప్రేరేపిత మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని పట్టించుకోవద్దని ప్రజా సమస్యల విషయంలో మన పోరాటం కొనసాగించాల్సిందేనని కార్యకర్తలకు హిత బోధ చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా సిపిఐ రెండవ మహాసభలో సిపిఐ రాష్ట్రకార్యదర్శి చాడా వెంకట్ రెడ్డి ,సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా చాడా, పల్లాలు మాట్లాడుతూ మునుగోడు కాంగ్రెస్ కమ్యూనిస్టులదేనని బిజెపిది నాల్గవ స్థానం మాత్రమే నని ఆలాంటిది ఒకేసారి రెండవ స్థానానికి వచ్చి టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామేనంటూ భవిష్యత్‌లో ఎదిగేందుకు పన్నుతున్న వ్యూహానికి అడ్డుకట్ట వేసేందుకు, మతోన్మాద బిజెపితో రానున్న ప్రమాదాన్ని నిలువరించేందేకే తమ మద్దతు అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పట్టు సాదించిన బిజెపి దక్షిణ బారతంపై దృష్టి సారించిందని కర్నాటకలో బలం పెంచుకున్న ఆపార్టీ తదుపరి లక్ష్యంగా తెలంగాణాను ఎంచుకుందన్నారు. పూర్తి స్థాయిలో బలం లేని బిజెపి ఇతర పార్టీలలో గెలుపొందిన వారిని పార్టీలో చేర్చుకుంటూ కేంద్రంలో తమ బలం పెంచుకుందని ప్రభుత్వ సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకుని ఇతర రాష్ట్రాలపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నదని తద్వారా లొంగదీసుకుని తమ ఇష్టం వచ్చినట్లు బిల్లులు ప్రవేశ పెట్టి వాటిని ఆమోదించుకుంటున్నదన్నారు. సంఘ్ పరివార్ విజృంభిస్తున్నదని క్రమంగా కాషాఈకరణ వైపు అడుగులు వేస్తున్నదన్నారు.

మీటర్లు బిగించి రైతులకు ఉచిత కరంట్ లేకుండా కుట్ర చేస్తున్నదన్నారు. సబ్సిడీలు సంక్షేమ పథకాలు లేకుంటే పేదరికం ఎలా పోతుందని ప్రశ్నించారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండబోరని గతంలో కూడా సిపిఐ ఇతర పార్టీలతో కల్సి నడిచిందని ఐతే ప్రజా సమస్యలపై పోరాటం విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదన్నారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైన మతోన్మాద బిజెపిని ఒడించడమేలక్ష్యంగా లౌకిక శక్తులు కమ్యూనిస్టులు కల్సి రావాలని కూడా పిలుపు నిచ్చారు. టిఆర్ఎస్ చేసిన వాగ్దానాలు ఏవీ నెరవేర్చడం లేదని పైగా కొత్త కొత్త వాగ్దానాలతో కాలం నెట్టుకొస్తుందన్నారు. వాగ్దానాలు నెరవేరిస్తేనే రాజకీయ మైత్రి కొనసాగుతుందని లేకపోతే అప్పటి పరిస్థితులను బట్టి వ్యూహంలో మార్పు ఉంటుందన్నారు.




నాగర్‌కర్నూల్ సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్రకార్యదర్శి చాడా వెంకట్ రెడ్డి

**జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

నాగర్‌కర్నూల్ జిల్ల కేంద్రంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయానికి నూతన భవన నిర్మాణంకోసం బుధవారం రాష్ట్ర కార్యదర్శి సహాయ కార్యదర్శిలు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలో సిపిఐ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహ్మా, నాయకులు హెచ్ ఆనంద్‌జీ , వార్త వెంకటయ్య, కేశవులు గౌడ్, పలెలన నర్సింహ్మా, లక్ష్మనారాయణ, ఎండి ఫయాజ్, ఏసయ్య, విజయుడు, కొమ్ము భరత్, మారేడు శివశంకర్, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కొత్త చిత్రం ప్రారంభం

విలక్షణ పాత్రలతో తెలుగు, తమిళ భాషల్లో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌తోపాటు ప్యాన్ ఫాలో యింగ్ సంపాదించుకున్న వర్సటైల్ స్టార్ హీరో సూర్య.. మాస్ కమర్షియల్ సినిమాలతో అగ్ర దర్శకుడిగా ఎదిగిన శివ కాంబినేషన్‌లో నూతన చిత్రం ప్రారంభమైంది.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్, స్టూడియో గ్రాన్‌తో కలిసి ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. మొదటి నుంచి కమర్షియల్‌తో పాటు వినూత్నమైన కథలను ఎంచుకుంటూ మిర్చి, మహానుభావుడు, భలేభలే మగాడివోయ్,



భాగమతి వంటి ఎన్నో విజయాలతో అగ్ర నిర్మాణ సంస్థగా నిలిచింది యూవీ క్రియేషన్స్.. సాహో, రాధేశ్యామ్ సినిమాతో తన సత్తా ఏంటో నిరూపించిందీ సంస్థ.. ఈ క్రమంలోనే హీరో సూర్య, అగ్ర దర్శకుడు శివ కాంబినేషన్‌లో స్టూడియో గ్రీన్ ప్రొడక్షన్ నెం25గా యువి క్రియేషన్స్‌తో సంయుక్తంగా ఒక భారీ ప్రాజెక్టుకు ముహూర్తం పెట్టారు. ఈసినిమా షూటింగ్ మొదలైంది.. చిత్రం యూనిట్‌తో పాటు ప్రముఖుల సమక్షంలో ఓపెనింగ్ జరిగింది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తు న్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

---

డైనమిక్ హీరో నాగశౌర్య హీోగా అనీష్ ఆర్.కృష్ణ దర్శకత్వంలో ఐరా క్రియేషన్‌స పతాకంపై ప్రముఖ నిర్మాత ఉషామూల్పూరి నిర్మిస్తున్న చిత్రం 'కృష్ణ వ్రింద విహారి'.. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. సెప్టెంబర్ **23**న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలచేస్తున్నారు.. ఈసందర్భంగా నిర్మాత ఉషా మూల్పూరి మీడియాతో మాట్లాడారు.

# నాగశౌర్య కెరీర్‌లో బెస్ట్ మూవీ

**ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది? కథలో మీకు కనెక్ట్ అయిన అంశం?**

నాగశౌర్య మొదట కథ విన్నారు. కథ చాలా బాగుంది. పాండమిక్‌లోనే స్టార్ట్‌చేశాం. కృష్ణ వ్రింద విహారి కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫ్యామిలీ మూవీ.. ఈ కథకు ఒక తల్లిగా కనెక్ట్ అయ్యాను.. అలాగే పిల్లల ప్రేమ,మా పెద్దబ్బాయి సాఫ్ట్‌వేర్ , ఇలా అన్ని ఎలిమెంట్స్‌కు కనెక్ట్ అయ్యాం.

**'అంటే సుందరానికీ' మూవీతో ఏదైనా పోలిక ఉందా?**

లేదండీ.. దానికి, దీనికి ఎలాంటి సంబంధం లేదు.. దర్శకుడు అనీష్ ఆసినిమా చూశారు. దానికి దీనికి ఎక్కడా పోలిక లేదు.

**కృష్ణ వ్రింద విహారి..లో హీరోపాత్ర ఎలా ఉంటుంది?**

ఒక పల్లెటూరి కుర్రాడిగా, బ్రాహ్మిణ్ కుర్రాడిగా , సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా.. కొడుకుగా,, ప్రేమికుడిగా, భర్తగా, స్నేహితుడిగా ఇలా భిన్నమైన కోణాల్లో శౌర్యని చూస్తారు.. శౌర్య కెరీర్‌లో ఈచిత్రం ఒక బెస్ట్ మూవీ అవుతుందని భావిస్తున్నాను.. మొదట అనుకున్న విడుదల తేదీ పాండమిక్ కారణంగా అన్నీ సినిమాల్లాగే ముందు వెనుక అయ్యింది.. అయతే మంచి సినిమా, మంచి డేట్ చూసి రావాలని భావించా.. మంచి డేట్



కోసం ఎదురుచూశాం.. సెప్టెంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం.

**బ్రాహ్మిన్ పాత్ర అంటే ప్రిపరేషన్ అవసరం కదా.. ఈచిత్రం కోసం నాగశౌర్య ఎలా ప్రిపేర్ అయ్యారు?**

బ్రాహ్మిన్ పాత్ర కోసం రెండునెలలు ట్రైనింగ్ తీసుకున్నారు. ఇందుకోసం దర్శకుడు ఒక ట్రైనర్‌ను ఏర్పాటుచేశారు. డబ్బింగ్ విషయంలో కూడ చాలా శ్రద్ధ తీసుకున్నారు.

**200 మంది డ్యాన్సర్లతో చేసిన 'ఏముందిరా.. ' పాటకు చాలా మంచిస్పందన వచ్చింది? ఆ పాట గురించి చెప్పండి?**

దర్శకుడు ఆ సందర్భానికి అలాంటి గ్రాండ్ సాంగ్ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. మంచిమ్యూజిక్ వచ్చింది.. అలాగే లిరిక్స్ కూడ అద్భుతంగా కుదిరాయి.. విజయ్ మాస్టర్ చక్కని కొరియోగ్రఫీ అందించారు. డిఒపి సాయిశ్రీరామ్ కూడ చాలా అందంగా ఆ పాటను చిత్రీకరించారు.. ఇప్పటికే ఆపాటకు చాలా పాజిటివ్ స్పందన వచ్చింది. రిలీజ్ అయిన తర్వాత మరింత పాజిటివ్ స్పందన వస్తుంది.. 95శాతం సినిమా పూర్తయింది.. ఇప్పటి వరకు వచ్చిన అవుట్‌పుట్‌పై ఒక నిర్మాతగా చాలా ఆనందంగా ఉన్నాను..

**హీరో మీ అబ్బాయి కదా..అని ఖర్చుకు వెనుకాడలేదా?**

మీరు ఇంకో హీరోని, కథను ఇస్తే ఇంకంటే బాగా తీస్తాం (నవ్వుతూ).. మా అబ్బాయి ప్రమోషన్స్‌కు రాడు.. ఇంకో హీరో అయితే నాకు చాలా పాజిటివ్‌గా ఉండేదని అనుకుంటాను (నవ్వుతూ).. మా అబ్బాయితో తీస్తే ..చాలా సులువుగా వాళ్ల అబ్బాయి కదా అనేస్తారు. అదే వేరే హీరో అయితే భలే తీశారని అంటారు. నేను కూడా వేరే హీరోలతో సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను..

**హీరోయిన్ షిర్లీ సెటియా గురించి?**

టాలీవుడ్‌కు హీరోయిన్లు కొరత ఉంది.. షిర్లీ సెటియా ఆ కొరతను తీరుస్తుందనే నమ్మకం ఉంది.. చాలా మంచి నటి.. అద్భుతంగా పెర్ఫార్మ్‌చేసింది.. ఇందులో హీరోయిన్‌పేరు వ్రిందా.. హీరో పేరు కృష్ణ అందుకే ఈచిత్రానికి కృష్ణ వ్రింద విహారి అనే టైటిల్ పెట్టాం.

**ఈసినిమా చేస్తున్నపుడు నిర్మాతగా ఒత్తిడికి లోనయ్యారా?**

ఎలాంటి ఒత్తిడి లేదు.. అద్భుతమైన కథ,. ఈ కథకు తగ్గట్టు నటీనటులు,సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకున్నాం.. ఈసినిమాపై మాకు చాలా నమ్మకం ఉంది.. సినిమా చలా ఫ్రెష్‌గా ఉంటుంది.. శౌర్య అద్భుతంగా నటించాడు.. సినిమా అందరికీ నచ్చుతుందని.ఎవరినీ నిరాశపరచదు. మా బ్యానర్‌లో ఇది చాలా మంచి చిత్రమవుతుంది.

---

# రాబోతున్న 'ఓదెల రైల్వేస్టేషన్'

స్టార్ దర్శకుడు సంపత్ నంది అందించిన కథ, స్క్రీన్‌ప్లేతో హెబ్బాపటేల్, వశిష్ట సింహ, సాయి రోనక్, పూజిత పొన్నాడ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ఓదెల రైల్వేస్టేషన్.. అశోక్‌తేజ్ దర్శకత్వం వహిస్తున్నారు. కెకె రాధామోహన్ ఈచిత్రానిన నిర్మించారు. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.. ఈచిత్రం ఆగస్టు 26న 'ఆహా' వేదికగా విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది.. వశిష్ట సింహ మాట్లాడుతూ, చాలా మంచి కథతో



ఈచిత్రం ఉంటుందన్నారు. నాకు చాలా ఇష్టమైన సినిమా అన్నారు. ఇంత చక్కటిసినిమా తీసిన రాధామోహన్‌గారికి అభినందనలు అన్నారు. కథ విన్నపుడు చాలా థ్రిల్‌కు గురయ్యానని అన్నారు. ప్రతి సన్నివేశం ఉత్కంఠగా ఉంటుందన్నారు.. షూటింగ్‌ను చాలా ఎంజాయ్ చేయటం జరిగిం దన్నారు. ఆహాలో వస్తోందని, తప్పకుండా అందరూ చూడాలని కోరారు. కార్యక్రమంలో హెబ్బాపటేల్, నిర్మాత కెకె రాధామోహన్, దర్శకుడు అశోక్ తేజ్, సాయి రోనక్, ఆహా శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.


---



# ముంబై: పార్టీలో ఫుల్ ఎంజాయ్

ఆదివారం జాన్వీకపూర్, నైసా ముంబైలో పార్టీలో కన్పించారు. ఆ పార్టీకి సంబంధించిన ఫొటోలు ఇపుడు వైరల్ అయ్యాయి.. ఈపార్టీలోనైసా స్నేహితుడు ఓర్హాన్ అవత్రామణి ఉన్నారు. భామలంతా ఓర్హాన్‌తో చిల్లింగ్ గా కన్పిస్తున్నారు.. ఈ ఫొటోలు సంచలనం అయ్యాయి. ఓర్హాన్ తానే ఇన్ స్టాగ్రామ్‌లో పార్టీకి సంబందించిన ఫొటోలను షేర్ చేశారు. ఈ ఫొటోల్లో అందాల భామ జాన్వీకపూర్ బ్లాక్ అండ్ బ్లాక్‌లో మెరిసింది.. ఓర్హాన్ పంజాబీ సింగర్ తరహాలో బ్లాక్‌లో ఎంతో స్పైసీ లుక్‌లో కన్పించింది. పార్టీలో స్టార్ డాటర్స్‌ఎంతో రొమాంటిక్‌గా దర్శన మిచ్చారు..

---




---

# బర్త్‌డే స్పెషల్.. ఫస్ట్‌లుక్ పోస్టర్

గౌరీనాయుడు సమర్పణలో ఎస్వీఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. భాగస్వామ్యంతో ఏజీ ఫిల్మ్‌కంపెనీ పతాకంపై యువ కథానాయకుడు రక్షిత అట్లూరి హీరోగా, కోమలీ ప్రసాద్ హీరోయిన్‌గా,, రాంకీ, సంగీత దర్శకుడు, నటుడు కుంచె రఘు, కన్నడ నటుడు దీప్ ప్రిన్స్ నటీనటులుగా, సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహిస్తున్న చిత్రం శశివదనే.. అహితేజ బెల్లంకొడ నిర్మాణ సారథ్యంలో ఈచిత్రంరూపొందుతోంది.. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామగా తెరకెక్కిస్తున్నారు.. కాగా బుధవారం చిత్రం హీరోయిన్ కోమలీ ప్రసాద్ బర్త్‌డే సందర్భంగా శశివదనే నుంచి ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈ ఫస్ట్‌లుక్ ఆందరినీ ఆకట్టుకుంటోంది.. విడుదలైన గంటల వ్యవధిలోనే మంచి స్పందన వచ్చింది. చిత్ర నిర్మాత అహితేజ బెల్లంకొండ మాట్లాడారు.. మా హీరోయిన్ కోలమీ ప్రసాద్ బర్త్‌డే సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, హీరో



రక్షిత్ అట్లూరి చాలా చక్కని నటనను కనబర్చినట్టు తెలిపారు.. ఈచిత్రంలో పనిచేసిన నటీనటులు అందరూ పోటీపడి నటించారని అన్నారు. దర్శకుడుగోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారని అన్నారు.. హైస్టాండర్డ్స్‌తో ఈ మూవీ తెరకెక్కుతోందని తెలిపారు. మ్యూజిక్,విజువల్స్ హైలెట్‌గా ఉంటాయన్నారు.. ఇందులో 5 పాటలు అద్భుతంగా వచ్చాయని తెలిపారు. టీం మొత్తం చాలా హ్యాపీగా ఉందన్నారు. ఇండస్ట్రీలో ప్రస్తుతం షూటింగ్‌లను నిలిపివేయటంతో ఈచిత్రం షూటింగ్ కూడ నిలిచిందన్నారు. సెప్టెంబర్ 1నుంచి షూటింగ్స్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఈచిత్రానికి సంబంధించి మిగిలి ఉన్న 10 రోజుల షూటింగ్ పార్ట్‌ను కంప్లీట్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని నవంబర్‌లో ఈచిత్రాన్నిప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు.

---



**ఈవెంట్ పిక్:** ఇండియన్-2 ప్రారంభోత్సవంలో దర్శకుడు శంకర్ తదితరులు

# విక్రమ్.. 'కోబ్రా' టీజర్ రిలీజ్

చియాన్ విక్రమ్ హీరోగా వైవిధ్యమైన సినిమాలతో ఆకట్టుకునే దర్శకుడు ఆర్.అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ కోబ్రా... సెవెన్ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్ఎస్ లలిత్ కుమార్ ఈచిత్రాన్ని నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందిన ఈచిత్రం ఆగస్టు 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోందని తెలిపారు.. శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోది.. ఈచిత్రంలో విక్రమ్ గణితశాస్త్ర మేధావి పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడు



దల చేశారు.. రెండు నిముషాల నిడివిగల ఈ టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది.. ప్రతి సమస్య ను గణితంతో పరిష్కరించే మేధావి పాత్రలో బ్రిలియెంట్ ఎంట్రీ ఇచ్చిన విక్రమ్ తన పెర్ఫామెన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేశారు.. అసాధ్యమైన కేసులను తన గణిత మేధతో పరిష్కరించే విక్రమ్‌కు ఇర్ఫాన్ పఠాన్ పాత్ర రూపంలో సవాల్ ఎదురుకావటం, తర్వాత వచ్చిన హై ఆక్టేన్ యాక్షన్ ఎపిసోడ్స్ మనుపెన్నడూ చూడని థ్రిల్‌ను ఇచ్చాయి.. ఇక టీజర్ చివర్లో విక్రమ్‌ను తలకిందులగా వేలాడదీసి ' నువ్వేనా లెక్కల మాస్టర్‌వి' అవి తీవ్రంగా కొడుతుంటే విక్రమ్ తనదైన శైలిలో నవ్వ టం, కోబ్రా కథపై మరింత క్యూరియాసిటీని పెంచింది.. యాక్షన్ ఎపిసోడ్స్ అద్భుతంగా ఉన్నా యి.. ఏఆర్ రెహమాన్ టీజర్‌కు అందించిన నేపథ్య సంగీతం అవుట్‌స్టాండింగ్‌గా ఉంది.. ఈచిత్రం లో ఇండియన్ వెటరన్ క్రికెట్ బౌలర్ ఇర్ఫాన్ పఠాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమా ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ బిజినెస్‌లో కీలకంగా వ్యవహరిస్తున్న ఎన్వీప్రసాద్ ఎపి, తెలంగాణ రాష్ట్రాల కోబ్రా చిత్రం హక్కులను సొంతం చేసుకున్నారు..

---

# అనంతపురం బ్యాక్‌డ్రాప్‌లో

అనంతపురం బ్యాక్‌డ్రాప్‌లో ఎమోషన్ ప్యాక్డ్ మూవీగా తెరకెక్కుతున్న చిత్రం అంతేలే కథ అంతేలే.. రిధిమ క్రియేషన్స్ పతాకంపై తనీష్, వికాస్ వశిష్ట (సినిమా బండి) సహర్ కృష్ణన్ (హీరోయిన్), శ్రీనివాస్ నటీనటులుగా మహారాజశ్రీ లంక వంటి చిత్రాలతో ప్రేక్షకాదరణ పొందినటు వంటి దర్శకుడు ఎం.నివాస్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న కొత్తచిత్రం 'అంతేలే కథ



అంతేలే'.. సెప్టెంబర్‌లో షూటింగ్ ప్రారంభం కానున్న సందర్భంగా చిత్రయూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు ఎం. నివాస్ మాట్లాడుతూ, వికాస్ వశిష్ఠ , తనీష్ హీరోలుగా సెహర్ కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్‌లో షూటింగ్‌కు వెళుతున్న ఈ సినిమా రాయలసీమ ప్రాంతంలోని ఒక మార్మూల గ్రామంలో జరిగే కథ అన్నారు. అనేక భావోద్వేగాలు ఈ కథలో మిళితమై ఉంటాయన్నారు. ఈచిత్రాన్ని అనంతపురం, నల్గొండ, హైదరా బాద్‌లో మూడు షెడ్యూల్స్‌లోషూటింగ్ చేయటానికి ప్లాన్ చేసినట్టు తెలిపారు. కార్యక్రమం లో హీరోలు తనీష్, వికాస్ వశిష్ట, హీరోయిన్ సహర్ కృష్ణన్ , నటుడు శ్రీనివాస్ మాట్లాడారు.

---

# 'పీకే' మూవీ రిలీజ్ డేట్

ప్రకృతి ఆర్ట్స్ బ్యానర్‌పై హేమంత్, అషురెడ్డి, రచన, శ్వేతా, అప్పాజీ, మాధురి, యార్లి నటీ నటులుగా నటించిన చిత్రం పీకే .. ఈనెల 26న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.. కాగా బుధ వారం యూనిట్ రిలీజ్ చేసిన టీజర్‌కు విశేష స్పందన లభిస్తోంది.. ఈసందర్భంగా యూనిట్



మీడియాతో మాట్లాడింది.. మా సినిమా టీజర్‌ను ఇవాళ్ల విడుదలచేయటం జరిగిందన్నారు. హీరో, దర్శకుడు మాట్లాడుతూ, ఒక మనిషికి వచ్చిన కలను కథగా మార్చి ఈసినిమాగా తీస్తే ఎలా ఉంటుందో అదే మా పీకే సినిమా అన్నారు. ఈనెల 26న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నా మని తెలిపారు. చాలా నాచురల్‌గా ట్రై ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని పక్కా కమర్షియల్‌గా రూపొందిం చటం జరిగిందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# బుద్ధిమాంద్యం ఉన్న పిల్లల కోసం..



**వయసు పెరిగినా వాళ్లింకా పసివాళ్లే. ఆకలిదప్పికల గురించి నోరు తెరిచి చెప్పలేరు. పాపం, పుణ్యం తెలియని అలాంటి విధి వంచిత బాలికల్ని అక్కున చేర్చుకుని అమ్మానాన్నలకు మించిన ప్రేమాప్యాయతలు చూపిస్తున్నారు ఆల్ఫీ.**

విధి చేసిన మానసిక గాయాల్ని సైతం మాన్పుతోంది ఆమె ప్రేమ. మదర్ థెరిస్సా ఒకసారి ఒక అభాగ్యురాలికి కొంత బియ్యం ఇచ్చారు. అందులో కొంత పక్కింటి వాళ్లకు ఇచ్చిందా అభాగ్యురాలు. అయిదో తరగతిలో టీచర్ల నుంచి ఈ విషయాన్ని తెలుసుకున్నారు ఆల్ఫీ కిడంజన్. ఆదామెను ఎంత ప్రభావితం చేసిందంటే.. తన జీవితాన్ని సమాజానికి అంకితం చేయడం కోసం సన్యాసినిగా మారాలని నిర్ణయించుకునేంతగా. ఆల్ఫీ వాళ్లది కేరళలోని ఎర్నాకుళం. ఆ లక్ష్యం ఆమెతో పాటే పెరిగి పెద్దయ్యింది. డిగ్రీ, ఆపైన ఉపాధ్యాయ శిక్షణ అయ్యాక తాను వెళ్లానుకుంటున్న మార్గం గురించి ఇంట్లో చెప్పారు. మదర్ థెరిస్సాతో కలిసి పని చేయాలన్న కృత నిశ్చయంతో 1988లో కోల్‌కతా వెళ్లారు. 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ'లో సేవకురాలిగా చేరారు. దాదాపు పదేళ్లు మదర్‌కు సన్నిహితంగా పనిచేశారు. ఆమె మరణానంతరం 1990లో ఆంధ్రప్రదేశ్‌లో సేవలు అందించడానికి వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేయాలనుకున్న ఆల్ఫీ అందుకు ఖమ్మం జిల్లా బోనకల్లును ఎంచుకున్నారు. గ్రామాల్లో తిరుగుతూ 'సిస్టర్స్ ఆఫ్ కంపేషన్' సంస్థ తరపున క్షయ, హెచ్ఐవి బాధితుల్ని గుర్తించి మందులు ఇచ్చేవారు. ఆ క్రమంలో మానసికదివ్యాంగ బాలికల పరిస్థితి చూసి చలించిపోయారామె. వాళ్లని వదిలేసి అమ్మానాననలు కూలి, పొలం పనులకు వెళ్లేవారు. వారు తిరిగి వచ్చే వరకూ అన్నం, నీళ్లు ఇచ్చే దిక్కే లేదు. కొందరు అలాంటి పిల్లల్ని భారంగా భావించే వారు. ముఖ్యంగా అలాంటి బాలికలపై జరుగుతన్న అఘాయిత్యాలను చూశాక ఆగలేక పోయారు.

**వారి కోసం శాంతి నిలయం..**

మానసిక దివ్యాంగ బాలికల కోసం బోనకల్లులో ప్రత్యేక 'హోమ్' ఏర్పాటు చేయాలనుకున్నారు. స్థానికులతో ఆ విషయాన్ని పంచుకున్నారు ఆల్ఫీ. అప్పటికే ఆమె సేవల్ని చూసిన అధికారులూ సహకరిస్తామన్నారు. ఎమ్మార్వో ప్రోత్సాహంతో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా, 2004లో ఎకరం స్థలం కేటాయించారు. ఖమ్మం డయాసిస్ అక్కడ భవనం నిర్మించి ఇచ్చింది. దానికి 'శాంతి నిలయం' అని పేరు పెట్టారు. బోనకల్లుకే చెందిన అమర్లపూడి బిజిలీ తోడు రాగా తన సేవల్ని మొదలు పెట్టారు ఆల్ఫీ. మొదట్లో పిల్లల్ని చేర్చేందుకు తల్లిదండ్రులు సందేహించే వారు. 'ఒక్కరిని చూసుకోవడానికి ఇబ్బంది పడుతుంటే అంత మందిని చూడటం వారికైనా ఎలా సాధ్యం' అనే వారు. కానీ చేరిన కొద్దిమందినీ బాగా చూసుకోవడంతో క్రమంగా వారి అభిప్రాయం మారింది. పూర్తిగా బుద్ధిమాంద్యం ఉండి సొంత పనులు చేసుకోలేని బాలికలకే ఇక్కడ చోటు. ఇప్పటి వరకూ 350 మంది బాలికలు ఆశ్రయం పొందారు. ఆరోగ్యం మెరుగుపడి, తమ పనులు తాము చేసుకోగలిగేలా మారిన వాళ్లను ఇంటికి పంపుతారు. ఇప్పుడీ హోమ్‌లో 74 మంది ఉన్నారు.

> 'బోనకల్లు వచ్చి 23 ఏళ్లయింది. మొదట్నుంచీ స్థానికులు అండగా నిలిచారు. అన్ని మతాల వాళ్లూ తోడ్పాటునందిస్తున్నారు. బోనకల్లు, భద్రాచలం, అశ్వాపురాల్లో మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తూ ఆర్థిక స్వావలంబన సాధించేలా సాయపడుతున్నాం. ఇప్పటివరకూ 200 మంది శిక్షణ పూర్తి చేసుకోగా వాళ్లకి కుట్టుమిషన్లనీ అందించాం. త్వరలో వృద్ధుల కోసమూ ఏదైనా చేయాలనుకుంటున్నా'.

**మార్పు తెస్తారిలా...** ప్రారంభంలో ఇక్కడ చేరినవాళ్లంతా చిన్న పిల్లలు. కూర్చొన్నచోట మూత్ర, మల విసర్జన చేసే వారు. అయినా ఓపిగ్గా అవన్నీ శుభ్రం చేయడం, వాళ్లకి స్నానం చేయించి దుస్తులు మార్చడం, అన్నం తినిపించడం వంటి పనులన్నీ ఆల్ఫీనే చేసేవారు. పిల్లల సంఖ్య పెరగడంతో ఇప్పుడు 15మంది వాలంటీర్లూ తోడయ్యారు. పిల్లలకు ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ ఇస్తారు. ఆటలు, పాటలు, పద్యాలు, పిజిల్స్ పూరించడం వంటివీ చేయిస్తారు. బతకడమే కష్టమనుకున్న ఎందరో పిల్లలు సైతం ఇక్కడకు వచ్చాక మారారు. కొంతమంది హోమ్ పనుల్లో సాయపడతారు. మరి కొందరు విస్తరాకులు, పేపర్ ప్లేట్లు, శానిటరీ ప్యాడ్లు తయారుచేస్తారు. హోమ్ నడవడంలో దాతలు పాత్ర కీలకమంటారు. ఆల్ఫీ. ఖమ్మం డయాసిస్ ప్రధానంగా నిధులు అందిస్తుండగా, స్థానికులూ తోచిన సాయం చేస్తారు. వైద్యుడు గోపీ, ఖమ్మ శ్రీరక్ష ఆసుపత్రి వైద్యుడు జీవి. పిల్లల చికిత్సతోపాటు మందులూ అందిస్తున్నారు. ఎస్బీఐ వ్యాన్‌ని సమకూర్చింది. వీరందరికీ ప్రేరణ ఆల్ఫీ అమ్మ సేవనే. ❑



# చెప్పులు విప్పి నడవండి !



మహిళ లకు ఇంట్లో బాధ్యతలకు పిల్లల చదువులూ తోడయ్యాయి. ఉద్యోగినులకు ఆఫీసు పని ఆదనం. దీంతో వ్యాయామా నికి ప్రాధాన్యమివ్వడమే తగ్గించారు. పెరిగిన పనితో ఒత్తిడీ వగైరా.. వీళ్లని చెప్పుల్లేకుండా నడవమని సేచిస్తున్నారు నిపుణులు.ఎంతుకంటే.. వట్టి పాదాలతో నడిస్తే నొప్పి, ఒత్తిడి దూరమవ్వడమే కాకుండా రక్తప్రసరణ బాగా జరగుతుంది. నిద్ర బాగా పట్టడంతో పాటు ఉత్సాహంగానూ ఉంటారు. చుట్టు ఉన్న సహజ వాతావరణంతో కలవడానికీ ఇదే మంచి మార్గమట్ట. ఇలా చేస్తే శరీరం సౌకర్యవంతంగా కదులుతుంది. వయసు పైబడినప్పుడూ ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజంతా బూట్లు వేసుకుని ఉండటం శరీరంలోని సహజ బయోమెకానిక్స్‌కు వ్యతిరేకంగా పని చేస్తుంది. దేహం మొత్తంలో ఉండే ఎము కల్లో 25 శాతం పాదాలతో సంబంధాన్ని కలిగి ఉంటాయి. షూ వాటిని సహజంగా కదలకుండా నిరోధిస్తాయి. ఫలితమే మోకాళ్లు, నడుము నొప్పి వగైరా. చెప్పుల్లేకుండా నడక కీళ్ల నొప్పులను దూరం చేస్తుంది. అరికాళ్లలోని ఇంద్రియ నాడి చివర్లు భూమిని గుర్తించి, ఎలా, ఎంత జాగ్రత్తగా నడవాలన్నదానిపై శరీరానికి సూచనలూ ఇస్తాయట. అప్పటిదాకా ఉపయోగించని కండరాలను మేల్కొలిపి, పాదాలకు రక్త్ర పసరణ జరిగేలా చేస్తాయి. ఇది నిటారుగా నిలబడేలానూ సాయపడతాయి. కాబట్టి, అలా నాలుగు అడుగులు వేసేటప్పుడు చెప్పులను వదలండి. ఇసుక, గడ్డి, చిన్నరాళ్లు ఏం కనిపించినా వట్టి పాదాలతో నడవండి. ❑

# నెయ్యితో నిగారింపు



నెయ్యిని కొందరు ఇష్టంగా తింటారు కొందరు మాత్రం అసలు ఇష్టపడరు. అయితే నెయ్యితో కలిగే బ్యూటీ బెనిఫిట్స్ గురించి తెలిస్తే మీ అభిప్రాయయాన్ని మార్చుకుంటారు.

పొడి చర్మం చాలా మందికి ఇబ్బంది పెడుతుంది. సీజన్‌తో సంబంధం లేకుండా డ్రై స్కిన్‌తో సమస్యలు ఎదుర్కొంటూ ఉంటారు. అటువంటి వాళ్లు కొన్ని చుక్కల నెయ్యిని చర్మంపై రాసుకుని కాసేపు మాసాజ్ చేసి వదిలేయాలి. ఇలా రోజూ చేయడం వల్ల పొడి చర్మం సమస్య దూరమవుతుంది. చర్మం మృదువుగా తయారవుతుంది. నెయ్యిని ఆహారంతోపాటు తీసుకుంటే చర్మం యవ్వనంగా కనిపించడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్-ఇ వయసు పైబడిన లక్షణా లను దరిచేరకుండా చూస్తుంది. అంతేకాదు చర్మం మడతలు పడకుండా ఉండడంలోనూ నెయ్యి తోడ్పడుతుంది. బాత్ ఆయిల్‌గానూ నెయ్యి ఉపయోగించవచ్చు. 5 టేబుల్ స్పూన్ల నెయ్యి తీసుకుని అందులో పది చుక్కలు వీ మీ కిష్టమైన ఎసెన్షియల్ ఆయిల్ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమం కొన్ని చుక్కలు స్నానం చేసిన తరువాత ఒంటికి రసాకుంటే చర్మం మృదువుగా తయారవుతుంది. కళ్లు అలసటగా ఉంటే కొన్ని చుక్క లనెయ్యిని కళ్ల చుట్టూ రాసుకుని నెమ్మదిగా మసాజ్ చేస్తే ఉపశమనం లభిస్తుంది నెయ్యిని రాసుకుంటే మృదువుగా తయారవుతాయి. ❑

**చెలి చిట్కా**

ఇంగు వను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.



# వెలుగు.. ఆకులు, పూలు

గృహాలంకరణలో ప్రకృతికి ప్రాధాన్యమిస్తున్న రోజులివి. లైట్ల విషయంలోనూ వాటికి ప్రాధాన్యమిస్తే అన్న ప్రశ్నకు ఉదాహరణలే ఇవి. ఆకులు, పూల రూపంలో సహజత్వానికి దగ్గరగా ఆకట్టుకుంటున్నాయి కదూ! ఇంటిని ప్రకృతిమయం చేసే ఆలోచనలో ఉంటే వీటిపై ఓ లుక్కేయండి.


















# నిద్ర వేళల్ని క్రమబద్ధం చేసుకోవాలి..

నిద్రలో మాట్లాడే అలవాటు నా పాలిట శాపంగా మారింది. అయిన వారి అవహేళనకు గురవుతున్నాను. భర్త అత్త, మామ కూడ ఈసడించుకుంటున్నారు. నాకు దెయ్యం పట్టిందని, అమ్మవారు ఆవహించిందని అంటున్నారు. కొందరు నన్నొక పిచ్చిదానిలా చూస్తున్నారు. గుళ్లు గోపురాలు తిరిగినా, మంత్రాలు వేయించినా నా సమస్య తగ్గడం లేదు. నిద్రలో నేను ఏమి మాట్లాడుతానో నాకే తెలియదు. అయితే ఏదో అనవసరమైన మాటలు మాట్లాడుతానని, నిమ్మ రసం, చక్కెర, ఉప్పు కలిపిన నీళ్ళు లేదా మంచినీరు ఇస్తే తాగేసి పడుకుంటానని చూసినవారు చెప్పుతారు. ఆసమయంలో బి.పి. బాగా తగ్గిపోయి ఉంటుందని, కుటుంబ సభ్యులు చెప్పారు. నాకు మూడేళ్ల క్రితం పెళ్లయింది. ఇప్పటి వరకు పిల్లలు పుట్టలేదు. దీంతో నా అత్త, మామ భర్త నన్ను వదిలేస్తామని భయపెడుతున్నారు. నా సమస్యకు పరిష్కారం తెలియక సతమతమవుతున్నాను. నా వయస్సు 25 సంవత్సరాలు. ఎం.టెక్ పాసయ్యాను. చదువుతుండగానే పెళ్లి చేశారు. చదువు పూర్తి అవగానే ఒక కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మా వారు కూడా ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నారు. పెళ్లయిన నెలకంతా నా సమస్య నా భర్త, అత్త, మామలకు తెలిసి పోయింది. దీంతో వారు నాపై కోపం, ఆక్రోషం పెంచుకున్నారు. నా భర్త అయితే నా దగ్గరకు రావడానికి, ముట్టుకోవడానికి భయపడుతున్నారు. నాలో అమ్మవారు కనిసిస్తున్నదని, కాబట్టి ప్రేమగా ఉండలేక పోతున్నానని చెప్పారు. నాకు బాల్యం నుంచే ఈ సమస్య ఉందని మా అమ్మ చెప్పింది. రాత్రిపూట నిద్రపోతూనే లేచి కూర్చుని పైకి వినిపించేలా ఏదో మాట్లాడేదానినని చెప్పింది. అయితే నన్ను తిట్టి లేపి మంచినీళ్ల తాపిస్తే తిరిగి నిద్రలోకి జారుకుంటానని తెలిపింది. బాల్యంల ఏవో పీడకలలు, భయం వల్ల ఇలా చేసి ఉంటానని అమ్మ భావించింది. ఇలాంటి సమస్య చాల మంది పిల్లల్లో ఉంటుందని ఆమె సరి పెట్టుకున్నది. అయితే పెళ్లయిన తరువాత ఇది పెద్ద సమస్యగా మారింది. దాంపత్య జీవితానికి కూడ దూరం కావలసి వస్తోంది. ఈ మధ్య నా సమస్య ఎప్పుడెప్పుడు ఎక్కువ అవుతుందో పరిశీలించాను. సరిగా నిద్రపోనప్పుడు, రోజు వారీ వ్యవహారాలలో ఒత్తిడి ఎదురైనపుడు, ఎవరితోనైనా వాదనలు, ఘర్షణ జరిగిన తరువాత నా సమస్య ప్రకోపిస్తోంది. కొన్ని సమయాలలో విపరీతమైన తలనొప్పి వస్తుంది. ఆ సమయంలో వాంతులు అవుతాయి. కళ్లు తిరిగి క్రిందపడి పోతాను. తరువాత తమాయించుకుంటాను. ఆ దశలో నేనే నీళ్ళు కావాలని అడుగుతానని చెప్పారు. ఆ సమయంలో బి.పి. బాగా తగ్గిపోవడం గమనించి నిమ్మరసం, చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాపించడం అలవాటు చేసుకున్నారు. ఆరు నెలల క్రితం ఒక డాక్టరు వద్దకు వెళ్లి చూపించాము. ఆయన జీవనశైలిని మార్చుకోమని, యే యే పరిస్థితులలో ఇలా జరుగుతుందో గమనించి వాటికి దూరంగా ఉండమన్నారు అయితే అది వీలుపడటం లేదు. ఒక స్వామి వారిని కలిస్తే ఒక తాయత్తు కట్టారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ దశలో నా సమస్య పూర్తి తగ్గేమార్గం చెప్పండి.. **- శ్రీలక్ష్మి, విజయనగరం**




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మ చెప్పినట్టు చాలామంది పిల్లలు నిద్రలో కలవరించడం పైకి మాట్లాడటం చేస్తుంటారు. కొంతమంది ఆడుకుంటున్న సమయంలో జరిగిన వాదులాటలను తిరిగి మాట్లాడుతుంటారు. కొంతమంది పీడకలలు వచ్చినపుడు భయపడి అరవడం, కేకలు పెట్టడం లాంటివి చేస్తుంటారు. పెద్ద వారైన తరువాత కూడా ఐదు శాతం మందిలో ఈ సమస్య ఉంటుందని సర్వేలలో తేలింది. అయితే ఈ సమస్యను పెద్ద రుగ్మతగా భావించవలసిన అవసరం లేదు. శాస్త్రీయంగా చెప్పాలంటే నిద్రలో మాట్లాడటాన్ని సోమ్నిలోక్వి అంటారు. సహజంగా నిద్రలో మాట్లాడటానికి పలుకారణాలు ఉంటాయి. తీవ్రమైన శారీరక సమస్యలు, తీవ్రస్థాయి జ్వరం, మానసిక ఒత్తిడి, డిప్రెషన్, నిద్ర సమస్యలు, పీడకలలు, త్రాగుడు లాంటివి ముఖ్యమైనవి. నెలకు ఒకసారి నిద్రలో మాట్లాడటాన్ని తేలికపాటి (మైల్డ్) సమస్యగా భావించాలి. అదే వారానికి ఒకసారి మాట్లాడుతుంటే ఒక మోస్తరు (మెడరేట్)గాను, రోజు ఉంటే తీవ్రమైన (సీరియస్) సమస్యగాను భావించాలి. సమస్యను బట్టి డాక్టరు లేదా సైకియాట్రిస్టులు సలహాలు, సూచనలు, చికిత్స అందిస్తారు. సాధారణంగా జీవశైలిని మార్చుకోవడం, ఒత్తిళ్ళను నియంత్రించుకోవడం, నిద్ర సమస్యలను తగ్గించుకోవడం, నిద్రవేళల్ని క్రమబద్ధం చేసుకోవడం ద్వారా సమస్యను తగ్గించుకోవచ్చు. యోగ, ధ్యానం, వ్యాయామాలు సానుకూల సంబంధాలు కూడా ఉపయుక్తంగా ఉంటాయి. సమస్యకు మూలాలను పరిశీలించి వాటికి చికిత్స చేసినా నిద్రలో మాట్లాడటం తగ్గిపోతుంది. ఇక మీ విషయం పరిశీలిస్తే మీలో బి.పి సమస్య, తీవ్రమైన తలనొప్పి ఉన్నాయని చెప్పారు. అలాగే వాంతులు అవుతాయన్నారు. ఒక్కోసారి కళ్ళు తిరిగి పడిపోతానని చెప్పారు. కాబట్టి ఒకసారి డాక్టరును కలిసి ఈ సమస్యలు తగ్గించుకోవడానికి అవసరమైన సూచనలు, చికిత్స తీసుకోండి. అలాగే సైకాజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. అంతే తప్ప నిద్రలో మాట్లాడటాన్ని దెయ్యపట్టింది. ఆవాం అనడం తప్పు. మీ భర్త, అత్త, మామలను కూడ డాక్టరు, సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లి అవగాహన కల్పించండి. ❑

**వ్యధ**

# అమృతపు జల్లు - ఆ చిరునవ్వు





**సాయిబాబా అందగాడా?** బుక్కా ఫకీరు, చిరిగిన అంగీ, పెరిగిన గడ్డం, తలకు గుడ్డ, చేతిలో చిప్ప, ఏ లోకాలనో చూస్తున్న చూపు, ఇదీ సాయినాథుని రూపం. అయితే సాయిబాబా అందగాడా? కాదా? తన తల్లి ఎంత వికారి అయినా పాపకు మోహనంగానే కనిపిస్తుంది. సాయి కూడా అంతే. సాయి అందాన్ని చూచి కళ్లు తిప్పుకోలేని వారున్నారు. 'పుంసాం మోహన రూపాయా' అని శ్రీరాముని గూర్చి చెప్పినట్లే ఉంటుంది సాయి గురించి చెపుతుంటే. నిశ్చలంగా, గంభీరంగా ఉండే సాయి చూపు, మధుర మందహాసం మనలో ఏదో అందుకోలేని దానిని అందించేటట్టు ఉంటుంది. ఇంకా మాయలోనే ఉన్నావా? మాయను చీల్చుకుని పో అంటుంది. కన్నులు కారుణ్యాన్ని వర్షిస్తుంటాయి. పాదాలు పట్టుకోవాలి తీరానికి చేరుస్తాను అంటాయి. మదహాసం ఏమిటీ ఒక్క అడుగు వేయలేవా? నేను పది అడుగులు వేయాలా? అని అంటాయి. సాయిబాబా మోహన రూపాన్ని దర్శించిన వారెందరో ఉన్నారు. కాని ఆ రూపాన్ని అనుభవాన్ని అందించిన వారిని వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు. కపర్దేకు 'సాయిబాబా తను మోమును మృదు మధుర దరహాసా లొలికిస్తూ చూపారు. అలాంటి మందహాసం ఒక్కసారైనా సరే చూడడం కోసం ఇక్కడ ఎన్ని సంవత్సరాలైనా పడి ఉండవచ్చు. నేను పారవశ్యంతో పిచ్చివాడిలా అలా చూస్తూ ఉండి పోయాను' అని తన డైరీలో వ్రాసుకున్నాడు జనవరి 17, 1912లో. కాకాజీ వైద్యని సాయిని దర్శించమని సప్తశృంగి దేవత చెబితే, సాయి దర్శనం చేసుకున్నాడు. ఆయనచిత్తంలో చిన్మయ జ్యోతులు వెలిగాయి. మనో చాంచల్యం వినాశనమయింది దర్శనంతోనే. సాయి, కాకాజీవైద్య ఒక్క మాట కూడా మాట్లాడుకో లేదు. ఇదే సాయి రూప. దర్శనం ఫలం అని ఆయనకు తెలిసింది. సాయిబాబాయే స్వయంగా ఇలా తెలిపాడు అత్యంత ఆనందకరమైన నా స్వరూపాన్ని తెలుసుకోవాలి. దానినే నిత్యము ధ్యానించాలి లేదా నా సగుణ సాకార రూపాన్ని గుర్తు తెచ్చుకుని సఖశిఖ పర్యంతం నన్ను రాత్రిం బవళ్ళు మనసు లో పెట్టుకోవాలి. సాయినాథుని మృదుమధుర మందహాస వదనాన్ని చూస్తుంటే బ్రహ్మానందంతో తనువెల్లా పరవశిస్తుంది. అట్టి మధురానుభూతి అందరకూ సాయి ప్రసాదించుగాక.

**- యం.పి.సాయినాథ్**

**ఆధ్యాత్మికం**

ఆట

## ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల నుంచి కిడాంబి శ్రీకాంత్ ఔట్

**ముంబై:** ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లోభారత్‌కి బుధవారం షాక్ తగిలింది. స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్‌చైనా షట్లర్ జావోఎజున్‌పెంగ్‌చేతిలో పేవలంగా ఓడిపోయి ఇంటిబాట పట్టాడు. జపాన్‌లోని టోక్యోవేదికగా జరుగుతున్న బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ



ఛాంపియన్‌షిప్స్‌లో కిడాంబి పతకం గెలుస్తాడని అందరూ ఆశించారు. కానీ చైనాషట్లర్‌ఇ ఈరోజు కనీసపోటీని కూడా శ్రీకాంత్ ఇవ్వలేకపోయాడు. పురుషుల సింగిల్స్‌లో బాంగంగా ఈరోజుజరిగిన సెకండ్‌రౌండ్‌మ్యాచ్‌లో కిడాంబి శ్రీకాంత్ 9:21, 7:21 తేడాతోవరుస సెట్లతో పరాజయాన్ని చవిచూసాడు. కేవలం 34 నిమిషాల్లోనే ముగిసిన ఈమ్యాచ్‌లో కిడాంబి శ్రీకాంత్ వరుస తప్పిదాలతో భారత అభిమానుల్ని నిరాశపరిచాడు. శ్రీకాంత్ తప్పుల కారణంగా కేవలం 13నిమిషాల్లోనే మొదటిసెట్ కోల్పోయాడు. జావోజున్‌పెంగ్‌చేతిలో కిడాంబి శ్రీకాంత్ వరుసగా ఓడిపోతున్నాడు. 2017లో ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్‌లో ఒకసారి ఓటమి పాలయిన శ్రీకాంత్ చివరిగా ఆతనితో ఆడిన మూడు మ్యాచ్‌లకిగాను రెండింటిలో పరాజయం చవిచూసాడు. అయితే లక్ష్యసేన్ ఈరోజు ప్రీక్వార్టర్‌ఫైనల్‌కి అర్హత సాధించడం భారత్‌కి కాస్త ఊరటనిచ్చే అంశం.



## ఆసియా కప్‌లో ఎనిమిదిసార్లు విజేతగా భారత్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకి కౌంట్‌డౌన్ ప్రారంభం అయింది. మరో మూడురోజుల్లో ఈప్రతిష్టాత్మక టోర్నీ ఆరంభం అవుతోంది. మరుసటిరోజే అంటే ఆగస్టు 28న క్రికెట్‌ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న భారత్‌పాక్ మ్యాచ్‌జరుగుతుంది. టి20 ప్రపంచకప్‌లో భారత్‌కు పాక్‌చేతిలో పరాభవం ఎదురయిన సంగతి తెలిసిందే. అయితే 1984నుంచి జరుగుతున్న ఆసియాకప్‌లో మొదటి విజేత టీమిండియానే. యుఎఇ వేదికగా రౌండ్‌రాబిన్‌పద్ధతిలో వన్డే ఫార్మాట్ ఈవెంట్‌జరిగింది. భారత్, శ్రీలంక, పాక్‌లు పోటీపడ్డాయి. భారత్ లంక ఫైనల్‌కు చేరాయి. మొత్తంగా రెండు విజయాలతో టీమిండియా విజేతగా నిలిచింది. ఆసియా కప్ టోర్నీలో భారత్ పాకిస్థాన్‌లు మొత్తం 14 మ్యాచ్‌ల్లో హోరాహోరీ తలపడ్డాయి. వీటిలో టీమిండియా ఎనిమిదిసార్లు గెలిచింది. పాకిస్థాన్ ఐదుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒకమ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఆసియాకప్‌టోర్నీని 2016లో టి20 ఫార్మాట్‌లో నిర్వహించారు. అప్పటినుంచి ఒదఫా వన్డే మరో దఫా పొట్టి ఫార్మాట్ ఇలా రొటేషన్‌పద్ధతిలో నిర్వహిస్తున్నారు. భారత్ పాకిస్థాన్ జట్లమధ్య వన్డే ఫార్మాట్‌లో 13 మ్యాచ్‌లు జరిగితే భారత్ ఏడు గెలిచింది. 1997 నాటి వన్డేమ్యాచ్‌లోఫలితం తేలలేదు. 2016లో జరిగిన ఏకైక టి20లోనూ విజయం భారత్‌నే వరించింది. ఐదు వికెట్ల తేడాతో ధోనీసేన ఆఫ్రిది బృందాన్ని మట్టికరిపించింది. ఈ టోర్నీలో భారత్ ఇప్పటివరకూ అత్యధికంగా ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిస్తే శ్రీలంక ఐదుసార్లు టైటిల్ సాధించింది.పాకిస్థాన్ కేవలం రెండుసార్లు ట్రోఫీ అందుకుంది.



## మళ్లీ బ్యాట్ చేతబట్టిన సురేష్‌రైనా

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్‌రైనా కొంతకాలంగా క్రికెట్‌కు దూరం అయ్యాడు. 2020 లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు .ఐపిఎల్‌తో సహా అన్ని రకాల క్రికెట్‌కు ఇంకా గుడ్ బై చెప్పలేదు. ఐపిఎల్ మెగా వేలంలో అన్‌సోల్డ్ హీరోగా మిగిలిపోయిన మిస్టర్ ఐపిఎల్ ఇక అన్ని రకాల క్రికెట్‌కు గుడ్‌బై చెపుతాడనుకున్న టైమ్‌లో మళ్లీ బ్యాట్ చేతబట్టాడు. ఇప్పటివరకూ వ్యాఖ్యాతగా వ్యవహరించిన రైనా గ్రౌండ్‌లోప్రాక్టీస్‌కోసం బరిలోకి దిగాడు.తన సోషల్‌మీడియా వేదికగా కొంతమంది ప్లేయర్లతోకలిసి మైదానంలో బ్యాటింగ్‌ప్రాక్టీసు చేస్తున్న విడియోను ఆతడు పోస్ట్‌చేసాడు. ఇకరైనా పోస్టుచేసిన విడియోవైరల్ అయింది. రైనాకు మంచి ఫాన్స్ ఉన్నారు. ఐపిఎల్‌లో కనిపించకపోయేసరికి చెన్నైకి శాస్తి జరిగింది అంటూ కామెంట్లుకూడా చేసారు.

## ఆసియా కప్‌కోసం బ్యాట్ మార్చిన కోహ్లీ

**దుబాయి:** స్టార్ ఇండియన్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఇటీవలే ఫామ్‌కోల్పోయి బ్యాటింగ్‌లో ఇబ్బందులుపడుతున్న తరుణంలో ఆసియాకప్ టోర్నీకి అప్‌డేటెడ్ అధునాతన బ్యాట్‌తో క్రీజులోకి వస్తున్నాడు. ఆసియాకప్‌కు ముందు కోహ్లీ తన బ్యాట్ మార్చబోతున్నాడు. ఓ ప్రత్యేక తరహా బ్యాట్ ఆసియాకప్ టోర్నీలో వాడుతున్నాడు. ఆగస్టు27నుంచి సెప్టెంబరు 11వరకూ జరిగే ఈ మెగా టోర్నీకోసం కోహ్లీప్రముఖ బ్యాట్ల తయారీ సంస్థ ఎంఆర్‌ఎఫ్‌ప్రత్యేక గోల్డ్‌విజర్డ్ క్వాలిటీ బ్యాట్‌ని స్పాన్సర్‌చేసింది. ఈ బ్యాట్ అత్యంత ఖరీదైనదిగా తెలుస్తోంది. ఇంగ్లీష్ విల్లో కలపతో చేసారు. ఈ బ్యాట్‌ధర 22 వేలరూపాయలని తేలింది. సాధారణ క్రికెట్‌బ్యాట్ పరిమాణంతోనే ఉన్నప్పటికీ గట్టిగ్రిప్‌తో సాలిడ్‌లుక్‌తో ఉంది. ప్రత్యేక గ్రిప్‌ప్యాడ్‌కూడా ఏర్పాటుచేసారు. ఏ బ్యాట్‌ధర అయినా బ్యాట్‌లో ఉపయోగించే గ్రెయిన్ల సంఖ్య లేదా బ్యాట్ విల్లో సర్ఫేస్‌పై ఉన్న లైన్స్‌ను బట్టి ఉంటుంది. లైన్స్, గ్రెయిన్‌లు బ్యాట్‌స్ట్రోక్‌ను సూచిస్తాయి. క్రికెటర్లు సహజంగానే 6:12 గ్రెయిన్లు కలిగి ఉన్న బ్యాట్‌లు ఉపయోగిస్తారు. కోహ్లీ 8:12 గ్రెయిన్లమధ్య ఉండే విల్లో బ్యాట్లనే ఎక్కువ వాడతాడు. ఎంఆర్‌ఎఫ్ బ్యాట్‌కంపెనీ కోహ్లీకి స్పాన్సర్‌గా ఉండటం తోపాటు కోహ్లీకి పెద్దమొత్తంలో బ్రాండ్ వాల్యూమేరకు మనీ చెల్లిస్తోంది ఎనిమిదేళ్ల కాలానికిగానురూ.100 కోట్లమేర కోహ్లీతో డీల్ కుదుర్చుకుంది. సంవత్సరానికి కోహ్లీకి రూ.12.5కోట్లు కంపెనీ చెల్లిస్తుంది. మరో బ్యాటర్ రోహిత్‌శర్మకు ఇపుడు సియట్ కంపెనీ స్పాన్సర్‌గా ఉంది. రెండుకంపెనీలు స్వతహాగా టైర్లకంపెనీలు అయినా బ్యాట్ల తయారీవిభాగాలతో మంచి రాబడి వనరుగా ఉన్నాయి. ఎస్ఎస్, రీబక్, కుకబుర, ఆడిడాస్, నైక్, ఎన్బీ, బాస్, జిఎం తదితర బ్యాట్ల కంపెనీలుప్రస్తుతం భారత్‌లో మంచి అమ్మకాలతో ఉన్నాయి.





## కెప్టెన్ తొలగింపు ప్రచారంపై స్పందించిన కింగ్స్

**ముంబయి:** ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన పంజాబ్‌కింగ్స్ తన జట్టుకెప్టెన్ మయాంక్ అగర్వాల్‌ను తొలగిస్తున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జట్టు యాజమాన్యం స్పందించింది. ఈ వార్తలన్నీ నిరాధారమని తేల్చిచెప్పింది. పంజాబ్‌కింగ్స్ జట్టు కెప్టెన్సీకి సంబంధించి మయాంక్ అగర్వాల్‌ను తొలగిస్తున్నట్లు నిర్ణయం ఏదీ లేదని, ఇవన్నీ నిరాధారమైన వార్తలని జట్టు ఫ్రాంచైజీ ట్విట్టర్ హ్యాండిల్‌పై పోస్టుచేసింది. పంజాబ్‌జట్టుకు బలమైన స్క్వాడ్ ఉందని, కానీ జట్టు ఆశించినంతమేర రాణించలేదని, అయినా జట్టుకెప్టెన్‌ను తొలగించాలన్న నిర్ణయం ఏదీలేదని స్పష్టంచేసింది. అయితేమయాంక్ ఆగర్వాల్ మాత్రం ఈసీజన్‌లో పేలవఫామ్‌తో ఉన్నాడు. పూర్తిస్థాయిలో విఫలం అయ్యాడు. తన పేలవఫామ్‌నుంచి బయటపడే ఛాన్స్‌కూడా ఆతడికి రాలేదు. ఐపిఎల్‌సీజన్‌లో 196 పరుగులేచేసాడు. తన సాధారణప్రదర్శనకంటే తక్కువగానే చూపించాడు. టీమ్‌మేనేజ్‌మెంట్ ఆతని బ్యాటింగ్ ఆర్డర్‌కూడా తగ్గించింది. అయినా ఆతని ఆటలోమాత్రం మార్పులురాలేదు. అప్పటివరకూ టీమ్‌కెప్టెన్‌గా ఉన్న రాహుల్ లక్నోసూపర్‌జెయింట్స్ కెప్టెన్‌గా వెళ్లడంతో కెప్టెన్సీ మయాంక్ అగర్వాల్‌కు దక్కింది. పంజాబ్ జట్టుకోచ్‌పరంగా కూడా మార్పులకోసం చూస్తోందని వార్తలు వచ్చాయి. ట్రెవర్ బేలిస్, ఇయాన్‌మోర్గాన్లతో ఫ్రాంచైజీ సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది.

## టీమిండియాతో చేరిన హెడ్‌కోచ్ వివిఎస్ లక్ష్మణ్



**దుబాయి:** ఆసియా కప్ టోర్నీకోసం తాత్కాలిక హెడ్‌కోచ్‌గా ఉన్న వివిఎస్ లక్ష్మణ్ దుబాయిలో టీమిండియాతో చేరాడు. శనివారంనుంచి ఆసియాకప్ ప్రారంభం కానుండగా భారత్‌జట్టు తన మొదటిమ్యాచ్‌లోనే పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఇప్పటికే టీమిండియా దుబాయ్‌కి చేరుకోగా కరోనా పాజిటివ్ రావడంతో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ భారత్‌లోనే ఉండిపోయాడు. ఈనేపథ్యంలో ఆతడి స్థానంలో కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్ భారత్ జట్టులోచేరినట్లు తెలుస్తోంది. బిసిసిఐ అధికారికంగా ప్రకటించకపోయినా ఐర్లాండ్, జింబాబ్వే టూర్‌లలో హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన లక్ష్మణ్‌ను హరారేనుంచి దుబాయ్‌కి వెళ్లమని బిసిసిఐ పెద్దలు ఆదేశించారు. దీనితో ద్రావిడ్ వచ్చేంతవరకూ ఆసియాకప్‌టోర్నీలో భారత్ జట్టుకు హెడ్‌కోచ్‌గా లక్ష్మణ్ కొనసాగుతాడు. ఎన్‌సిఎకి హెడ్‌గా వివిఎస్ లక్ష్మణ్ ప్రస్తుతం బాధ్యతలు కొనసాగిస్తున్నాడు. కానీ ఆసియా కప్ ముంగిట భారత కీలక ఆటగాళ్లతోపాటు హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కి రెస్ట్ ఇచ్చారు. దాంతో సోమవారం జింబాబ్వే గడ్డపై ముగిసిన భారత పర్యటనకు హెడ్‌కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్ వెళ్లాడు. ద్రావిడ్‌కు కరోనా నెగిటివ్ వచ్చి టీమ్‌లో చేరిన తర్వాత లక్ష్మణ్ భారత్‌కు తిరిగి వచ్చేస్తాడు. వచ్చేనెల 11వరకూ ఆసియా కప్ జరుగుతుంది.

# వాణిజ్యం

## ఫార్మా వృద్ధి అంతంత మాత్రమే: క్రిసిల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** నియంత్రిత దేశాల్లో ఎగుమతులకు ఎదురవుతున్న సవాళ్లు, దేశీయంగా ఫార్ములేషన్స్ వ్యాపారంలో అధిక బేస్ ఎఫెక్ట్ కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఫార్మా పరిశ్రమ ఆదాయాలు ఒక మోస్తరుగా వృద్ధి చెందే అవకాశం ఉంది. 7-9శాతం స్థాయిలోనే వృద్ధి నమోదు చేయొచ్చని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ ఒక నివేదికలో పేర్కొంది. అమెరికా జనరిక్స్ మార్కెట్లో ధరలపరమైన ఒత్తిళ్లు, ముడి సరుకులు, రవాణా ఛార్జీల పెరుగుదల వంటి అంశాలు ప్రతికూలంగా ఉండగలవని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ నిర్వహణ లాభాలు 130 బేసిస్ పాయింట్ల(బిపిఎస్) క్షీణించగా, ఈ సారి మరో 200-250 బిపిఎస్ మేర తగ్గొచ్చని క్రిసిల్ వివరించింది. ఆదాయ పరంగా ఫార్మా పరిశ్రమలో 55 శాతం వరకూ వాటా ఉండే 184 ఔషధ తయారీ సంస్థలపై అధ్యయనం మేరకు క్రిసిల్ ఈ నివేదికను రూపొందించింది. రిపోర్టు ప్రకారం దేశీయంగా ఫార్ములేషన్స్ మార్కెట్ ఆదాయ వృద్ధి గత ఆర్థిక సంవత్సరంలో 15శాతంగా నమోదైంది. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) నిర్దిష్ట ఔషధాల రేట్లను సగటున 6-8 శాతం పెంచుకునేందుకు అనుమతించడం, కొత్త ఔషధాలను ప్రవేశపెట్టడం తదితర అంశాలు ఇందుకు దోహద పడ్డాయి. ప్రస్తుతం కొవిడ్-19 పరమైన ఔషధాలు, విటమిన్లకు డిమాండ్ తగ్గుతున్నప్పటికీ, జీవనశైలి ఆధారిత తీవ్ర రుగ్మతలకు సంబంధించిన ఔషధాలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవే డిమాండ్‌కు చోదకంగా నిలవగలవని క్రిసిల్ రీసెర్చ్ డైరెక్టర్ అనికేత్ దానీ తెలిపారు.



## ఉక్కు ఉత్పత్తిలో నంబర్ వన్ కావాలి


**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** రానున్న రోజుల్లో భారత్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్న ఆశాభావాన్ని కేంద్ర పౌర విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వ్యక్తం చేశారు. దేశీయంగా ఉత్పత్తి చేయబడిన ఉక్కు లేదా 'మేడ్ ఇన్ ఇండియా' ఉక్కును ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుతం చైనా తర్వాత ముడి స్టీల్ తయారీలో భారత్ రెండో స్థానంలో ఉంది. ఎన్ఎండిసి, ఫిక్కీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి మాట్లాడారు. భారత్ స్టీల్ విషయంలో నికర దిగుమతిదారు నుంచి నికర ఎగుమతిదారుగా అవతరించినట్లు చెప్పారు. తలసరి స్టీల్ వినియోగం 2013-14



లో 57.8 కిలోలు ఉంటే, అది ఇప్పుడు 78 కిలోలకు పెరిగిందన్నారు. ఉక్కు రంగంలో అధిక కర్బన ఉద్గారాల విడుదలపై ఆందోళన వ్యక్తం చేసిన సింధియా, 2030 నాటికి ఈ స్థాయిలను 30శాతం నుంచి 40 శాతానికి తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే 2030 నాటికి 300 మిలియన్ టన్నుల స్టీల్ తయారీని సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఆద్యంతం ఒడుదుడుల్లోనే కొనసాగినప్పటికీ, చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం ఊగిసలాటతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలకు కనిష్టాల వద్ద కొనుగోళ్లు, గరిష్టాల వద్ద అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. దీంతో సూచీలు ఆద్యంతం బుధవారం పరిమిత శ్రేణిలో కదలాడాయి. ఆటో, ఐటి, ఫార్మా రంగాల్లో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలు కిందకు లాగాయి. సెన్సెక్స్ చివరికి 54.13 పాయింట్ల లాభంతో 59,085.43 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 27.45 పాయింట్ల స్వల్పలాభంతో17,604.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.81 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కొటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, టిసిఎస్, సన్‌ఫార్మా, ఐటిసి, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్ట పోయాయి. సఫారీ ఇండస్ట్రీస్ షేర్లు బుధవారం ఇంట్రాడేలో 9శాతం మేర లాభపడి రూ.1545.55 వద్ద గరిష్టానికి చేరాయి. ఇటీవలి త్రైమాసిక ఫలితాల్లో బలమైన వృద్ధి, భవిష్యత్తుపై బలమైన అంచనాల నేపథ్యంలోనే ఈ స్టాక్ లాభపడుతోంది. గత మూడు నెలల్లో ఈ కంపెనీ షేరు ధర 75శాతం పెరిగింది. అదానీ గ్రూప్ కంపెనీ మెజారిటీ వాటాలు కొనుగోలు చేయనుందన్న వార్తల నేపథ్యంలో ఎన్‌డిటివి షేర్లు బుధవారం 5శాతం మేర పుంజుకున్నాయి.



## నేషనల్ పెన్షన్ స్కీమ్: నేరుగా జమ చేస్తే కమీషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** జాతీయ పింఛన్ పథకం పరిధిలోని సభ్యులు తమ స్వచ్ఛంద పింఛన్ జమలకు నేరుగా జమ మార్గాన్ని ఎంపిక చేసుకుంటే, పిఒపిలకు వచ్చే నెల నుంచి రూ.15వేల నుంచి 10వేల వరకు కమీషన్ లభిస్తుందని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంటన అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఎ) ప్రకటించింది. పిఎఫ్ఆర్‌డిఎ కొత్త నిబంధన కింద ఎన్‌పిఎస్ చందా దారులు నేరుగా జమ మార్గాన్ని ఎంపిక చేసుకోవడంవల్ల ఫీజుల రూపంలో నష్టపోయే పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్ (పిఒపిలు) సంస్థలకు పరిహారాన్ని ఇవ్వడమే దీని లక్ష్యమని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్పొరేట్‌రంగం, అటల్‌పెన్షన్ యోజన పౌరులు ఎన్‌పిఎస్ చందాదారులుగా ఉంటారు. అయితే ఎన్‌పిఎస్‌కు, చందాదారులకు మధ్య అనుసంధాన కర్తలను పిఒపిలుగా పేర్కొంటారు. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఫిన్‌టెక్ కంపెనీలు పిఒపిల కిందకు వస్తాయి. ఎన్‌పిఎస్ ఖాతాలను తీసుకొచ్చేందుకు ఎంతగానో కృషి చేస్తున్న పిఒపిలకు తమ నిర్ణయం మద్దతుగా నిలుస్తుందని పిఎఫ్ఆర్‌డిఎ పేర్కొంది.



## ఐడిబిఐలో 51% వాటా అమ్మకానికి సర్కార్ కసరత్తు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రభుత్వ రంగ ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రభుత్వం కనీసం 51శాతం వాటాను విక్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. బ్యాంకులో ప్రభుత్వం, బీమా దిగ్గజం ఎల్ఐసి సంయుక్తంగా 94శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఇరు వర్గాలు తమ వాటాలో ఎంత విక్రయించాలనే దానిపై చర్చలు జరుపుతున్నాయి. విక్రయం తర్వాత కూడా ప్రభుత్వం, ఎల్ఐసి రెండు వర్గాలు కొంత వాటాను కొనసాగిస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. ఈ వ్యవహారంపై మంత్రుల బృందం తుది తీసుకుంటుందని, ప్రభుత్వం, ఎల్ఐసి కలిసి సెప్టెంబర్ చివరి నాటికి కొనుగోలుదారుల ఆసక్తిని అంచనా వేయనున్నాయి. అయితే ఈ అంశానికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ గానీ, ఐడిబిఐ బ్యాంకు ప్రతినిధులు గానీ అధికారికంగా స్పందించలేదు. కాగా ప్రభుత్వం ఐడిబిఐ బ్యాంకు వాటా విక్రయం నేపథ్యంలో గత యేడాది కాలంలో బ్యాంకు షేరు ధర 6.3శాతం పెరిగింది. ప్రస్తుతం ఐడిబిఐ బ్యాంకు మార్కెట్ విలువ దాదాపు రూ.43 వేల కోట్లుగా ఉంది.




## ఇక నంబర్ ప్లేట్ ఆధారంగా టోల్ వసూళ్లు

**ముంబై, ఆగస్టు 24:** ఫాస్టాగ్‌లు వచ్చిన తర్వాత టోల్ ప్లాజాల వద్ద రద్దీ తగ్గడాన్ని చూస్తున్నాం. అసలు టోల్ ప్లాజాలే లేకపోతే ఎంతో సమయం ఆదా అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యం కూడా ఇదే. టోల్ ప్లాజాలను పూర్తిగా తొలగించే ప్రణాళిక దిశగా అడుగులు వేస్తోంది. ఈ వివరాలను కేంద్ర రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. టోల్ ప్లాజాలు లేకపోతే టోల్ చార్జీ ఎలా వసూలు చేస్తారనే సందేహం వచ్చే ఉంటుంది. నంబర్ ప్లేట్‌ను రీడ్ చేసే కెమెరాలు ఉంటాయి. వాటి ఆధారంగా వాహనదారుల బ్యాంకు ఖాతా నుంచి ఛార్జీని వసూలుచేస్తారు. ప్రయగాత్మకంగా దీన్ని పరీక్షించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభించినట్లు చెప్పారు. ఫాస్టాగ్ విధానంలో కార్లపై ఆర్ఎఫ్‌డి ట్యాగ్ స్టిక్కర్ వేస్తుండడం విదితమే. నంబర్ ప్లేట్లను రీడ్ చేసే విధానంలో వీటి అవసరం ఉండదు.



'కంపెనీ ఫిట్‌చేసిన నంబర్ ప్లేట్లతోనే కార్లు రోడ్లపైకి రావాలని 2019లో నిబంధనలు తెచ్చాం. గత నాలుగేళ్లలో రోడ్లపైకి వచ్చిన కార్ల నంబర్ ప్లేట్లు భిన్నంగా ఉంటున్నాయి. కార్లకు ఈ తరహా నంబర్ ప్లేట్లు లేకపోతే నిర్ణీత సమయంలోగా వాటిని అమర్చుకునే విధంగా నిబంధనలు తేవాలి' అని మంత్రి వివరించారు. ప్రస్తుతం టోల్ ఛార్జీల్లో 97 శాతం అంటే సుమారు రూ.40వేల కోట్లు ఫాస్టాగ్‌ల ద్వారా వసూలు అవుతున్నట్లు మంత్రి గడ్కరీ తెలిపారు. ఫాస్టాగ్ లు వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ తగ్గుముఖం పట్టినట్లు ప్రభుత్వ గణాంకా లు చెబుతున్నాయి. ఇప్పుడు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రీడ్ కెమెరాల విధానంతో వాహనాలకు ఆటంకాలు మరింత తగ్గి, సాఫీ ప్రయాణానికి వీలు కలుగనుంది.

## భారత్ వృద్ధికి ద్రవ్యోల్బణమే సమస్య

### ఆర్‌బిఐ ఎంపిసి సభ్యుడు జయంత్ వర్మ

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలే భారతదేశ ఆర్థిక వృద్ధికి పొంచి ఉన్న ప్రధాన ముప్పని ఆర్‌బిఐ ద్రవ్యపరపతి విధాన కమిటీ సభ్యుడు జయంత్ ఆర్ వర్మ తెలిపారు. ముఖ్యంగా ఉద్రిక్తతలు ఆసియాకు విస్తరిస్తే పరిస్థితులు ఆందోళనకరంగా మారతాయని పేర్కొన్నారు. ధరలు క్రమంగా కిందకు దిగొస్తున్నాయని, భారత్‌లో అధిక ద్రవ్యోల్బణం ప్రామాణికం అయ్యే అవకాశం లేదని ధీమా వ్యక్తం చేశారు. వృద్ధి విషయంలో రాజీపడకుండా, ద్రవ్యోల్బణాన్ని లక్షిత పరిధి అయిన 4శాతం లోపునకు తీసుకురావాలని ఆర్‌బిఐ కృతనిశ్చయంతో ఉందని వెల్లడించారు. మరికొన్ని త్రైమాసికాల పాటు ద్రవ్యోల్బణం అధికంగానే ఉంటుందని తెలిపారు. అయితే ధరల విషయంలో మాత్రం ఇప్పటికే దుర్భర పరిస్థితులు ముగిశాయనడానికి సరైన కారణాలున్నాయని పేర్కొన్నారు. మరోవైపు దేశంలో ఉత్పత్తి, సేవా సంస్థల తయారీ సామర్థ్యం క్రమంగా పెరుగుతోందని వర్మ తెలిపారు. ఈ నేపథ్యంలో కంపెనీలు తమ మూలధన వ్యయాన్ని పెంచి విస్తరణకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారత ఎగుమతులు గతంలో ఉన్న స్థాయికి చేరే అవకాశం లేదని వర్మ తెలిపారు. ఎగుమతులు నెమ్మదించడం ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. కరోనా నుంచి కోలుకుంటున్న భారత వృద్ధి రేటుకు ద్రవ్యోల్బణం రూపంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. అయితే ఈ రెండింటినీ సమర్థంగా ఎదుర్కో వడంలో ఆర్‌బిఐ పరపతి విధానం మెరుగైన ఫలితాలనిచ్చిందని పేర్కొన్నారు.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.